ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

గురువారం 21, నవంబర్ 2024 16 పేజీలు



# ఆహార భద్రత చట్టంపై విస్తృత ప్రచారం కల్పించాలి

తెలంగాణ ఫుడ్ కమిషన్ సభ్యులు ఓరుగంటి ఆనంద్, భూక్యా జ్యోతి

ఆహార భద్రత చట్టం ఉల్లంఘనలపై డిఆర్డీవో కు ఫిర్యాదులు అందించాలి

ఏన్కూర్, వైరా, కొణిజర్ల మండలాల్లో విస్తృతంగా పర్యటించిన ఫుడ్ కమిషన్ సభ్యులు

2వ పేజీలో...

# జోరుగా మత్తుపదార్థాల వ్యాపారం

ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్రలో తయారీ ఫ్యాక్టరీ

మత్తుకు బానిసవుతున్నయువత

కోట్లలో వ్యాపారం... ప్రజల ప్రాణాలతో చెలగాటం



2 లో..

ఖమ్మం బ్యూరో (ప్రభాతవార్త) : యువతే లక్ష్యంగా మత్తు పదార్థాల వ్యాపారంను కొందరు మాఫియాలు కొనసాగిస్తూ కోట్లాది రూపాయలు దండుకుంటున్నారు. ప్రధానంగా జిల్లా కేంద్రమైన ఖమ్మంలో ఎం ఎన్ ఆర్,ఇకేఆర్, గేల్లా అడ్డూ అదుపు లేకుండా మత్తు పదార్థాల వ్యాపారాన్ని సాగిస్తున్నారు. ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, ఓడిస్సా రాష్ట్రాల్లో ఖైనీ,అంబర్, డిఎన్ఎస్ బ్రాండ్ల ముసుగులో మత్తు పదార్థాలను సరిహద్దు రాష్ట్రాల నుంచి రవాణా కొనసాగిస్తున్నారు. యువతకు శత్రువులు అయిన మత్తు పదార్థాల్లో మారి జువాన,చరస్, ఎన్ పీఎస్,గంజాయి తదితర నిషేధిత మత్తు పదార్థాలను ఎక్కువగా విక్రయిస్తున్నారు.

వార్త ఎఫెక్ట్



# నిధులు భద్రం లెక్కలు.. రహస్యం

బ్యాంకు పేరు చెబుతారు ... ఖాతా నెంబర్ చెప్పరు

-వరద బాధితుల కోసం విరాళాలు ... వాడేది వ్యక్తి గత ఆర్భాటాలు

-రెండేళ్ళు ఎవరి ఖాతాలో నిధులు జమ అయ్యాయి ?

-ఎట్టకేలకు మౌనం వీడిన సేవ్ భద్రాద్రి కమిటీ

భద్రాచలం, ప్రభాతవార్త : సేవ్ భద్రాద్రి కమిటీ ఆధ్వర్యంలో గోదావరి వరద బాధితుల సహాయార్థం సేకరించిన విరాళాల గోప్యంపై వార్త పత్రిక వరుస కథనాలకు ఎట్టకేలకు బుధవారం సేవ్ భద్రాద్రి కమిటీ సభ్యులు పత్రికాముఖంగా మౌన వ్రతం వీడి నిధుల భద్రతపై ఒక ప్రకటన విడుదల చేశారు.

2వ పేజీలో...

16వ పేజీలో

# రెవెన్యూ పహణీలు.. హక్కుని నిర్ధారించవు

అశ్వారావుపేట-ప్రభాతవార్త

రెవెన్యూ రికార్డులు ప్రైవేటు ఆస్తుల హక్కుల్ని (టైటిల్) నిర్ధారింపజాలవని, ఆ ఎంట్రీలు కేవలం ప్రతికూల స్వాధీన స్థితిగతులను మాత్రమే సూచిస్తాయని భారత అత్యున్నత న్యాయస్థానం మంగళవారం నాడు సంచలన తీర్పుచెప్పింది.

ఏదేని కారణాల చేత సంబంధిత రెవెన్యూ అధికారులు ఏడ్వర్స్ పొజిషన్లపై పహణీలు జారీచేసినప్పటికీ, ఈ తప్పుడు ఎంట్రీలకు అసలైన హక్కుదారులు బైండింగ్ కాదని స్పష్టం చేసింది. ఎస్ఎల్‌పి (సి) నెంబర్: 25213/2024 లో గౌరవ జస్టిస్ విక్రంనాథ్, ప్రసన్నబివర్లె ల ద్విసభ్య ధర్మాసనం ఈ తాజా తీర్పు వెలువరించింది.



2వ పేజీలో...

అవి కేవలం పొజిషన్ ఇండికేషన్స్ మాత్రమే

ఇండియన్ ఎవిడెన్స్ ఏక్ట్‌ని ప్రభావితం చేయలేవు

సుప్రీంకోర్టు సంచలన తీర్పు

# జోరుగా అక్రమ కట్టడాలు



ప్రభుత్వ స్థలంలో బహుళ అంతస్తులు..?

పనులు ఆపాలని చెప్పినా పట్టించుకోని ఓ వైద్యుడు

నిర్మాణాలకు అనధికారిక అనుమతులు ఇస్తున్న అధికారులు..?

పాల్వంచ టౌన్, ప్రభాతవార్త:

జిల్లా కేంద్రంగా కొత్తగూడెం ఏర్పాటు కావడంతో పాటు పాల్వంచ పట్టణానికి అతి చేరువలో కలెక్టరేట్ నిర్మాణం కావడంతో రియల్ ఎస్టేట్ రంగం మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లుతోంది. అక్కడి భూములకు డిమాండ్ బాగానే పెరిగిపోయింది. దీనికి తోడు నిర్మాణ రంగం

# ఆహార భద్రత చట్టంపై విస్తృత ప్రచారం కల్పించాలి

**తెలంగాణ ఫుడ్ కమిషన్ సభ్యులు ఓరుగంటి ఆనంద్, భూక్యా జ్యోతి**

**ఆహార భద్రత చట్టం ఉల్లంఘనలపై డిఆర్డీవో కు ఫిర్యాదులు అందించాలి**

**ఏన్కూర్, వైరా, కొణిజర్ల మండలాల్లో విస్తృతంగా పర్యటించిన ఫుడ్ కమిషన్ సభ్యులు**



ఖమ్మం బ్యూరో నవంబర్ 20, ప్రభాత వార్త

ఆహార భద్రత చట్టంపై విస్తృత ప్రచారం కల్పించాలని తెలంగాణ ఫుడ్ కమిషన్ సభ్యులు ఓరుగంటి ఆనంద్ అన్నారు.బుధవారం తెలంగాణ ఫుడ్ కమీషన్ సభ్యులు ఓరుగంటి ఆనంద్, భూక్యా జ్యోతి లు ఏన్కూర్, కొణిజర్ల, వైరా మండలాల్లో పర్యటించి ఏన్కూరులో అంగన్వాడి కేంద్రం, కస్తూరిబా బాలికల ఉన్నత పాఠశాల, జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల, హిమామ్ నగర్ గ్రామంలో చౌకధరల దుకాణం, కొనిజర్ల మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, ప్రభుత్వ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల, తనికెళ్ళ గ్రామంలోని కస్తూరిబా బాలుర రెసిడెన్షియల్ ఉన్నత పాఠశాలలను పరిశీలించారు.ఏన్కూరు అంగన్వాడి కేంద్రం తనిఖీ చేసి అంగన్వాడి కేంద్రంలో ఉన్న కోడిగుడ్ల సైజ్ , నాణ్యతను పరిశీలించారు. గర్భిణీ స్త్రీలు, పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారం, పోషకాల లోపం పిల్లల గుర్తింపు, అనీమియా గర్భిణీ మహిళల గుర్తింపు, వారికి ఐరన్ మాత్రలు సరఫరా, మొదలగు వివరాలు తెలుసుకున్నారు. ఏన్కూరు కస్తుర్భా గాంధీ విద్యాలయాన్ని సందర్శించి బాలికల రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయి ఎంత మందికి 12 శాతం ఉందో తెలుసుకున్నారు. కేజిబీవి వంటశాలలో గుడ్ల సైజ్, ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. ఏన్కూరులో రేషన్ షాప్ ను తనిఖీ చేసి రేషన్ షాపు పరిధిలో ఆహార భద్రత కార్డులు, అంత్యోదయ కార్డులు ఎన్ని ఉన్నాయి, బియ్యం, ఆయిల్ నాణ్యత గా సరఫరా చేస్తున్నారా లేదా అని పరిశీలించి, రేషన్ కార్డుదారులతో బియ్యం సరిగ్గా సరఫరా అవుతుందా, ఓటిపి సమస్యలు ఏమైనా ఉన్నాయా వంటి వివరాలను ఆరా తీశారు.ఏన్కూరు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల హాజరు, మధ్యాహ్నం భోజనం నాణ్యత, పిల్లలకు అందే చదువు, పౌష్టికాహారం వివరాలు తెలుసుకున్నారు. వైరా ఎం.ఎల్.ఎస్. పాయింట్ పరిశీలించి, బియ్యం, చక్కెర స్టాక్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. అక్రమ రవాణాలో పట్టుకున్న బియ్యం, చక్కెర ఎన్ని రోజుల వ్యవధిలో డిస్పోజ్ చేస్తున్నారు, తదితర వివరాలను తెలుసుకున్నారు.కొణిజర్ల పి.హెచ్.సి. పరిశీలించిన ఫుడ్ కమీషన్ సభ్యులు రోగులకు ఎటువంటి వైద్య చికిత్సలు అందిస్తున్నారు, గర్భిణీ మహిళలకు అందించే సేవలు అడిగి తెలుసుకున్నారు. ప్రతినెలా పి.హెచ్.సి. పరిధిలోని సబ్ సెంటర్ల వారీగా 102 వాహనాల ద్వారా గర్భిణీ స్త్రీలను తీసుకుని వచ్చి అవసరమైన చికిత్స అందిస్తామని ఈ సందర్భంగా అధికారులు తెలిపారు. గర్భిణీ మహిళలకు అనీమియా ఉంటే చేపట్టే చర్యలను అడిగి తెలుసుకున్నారు. గైనిక్ సేవలు అవసరమైతే జిల్లా ఆసుపత్రికి 102 ద్వారా పంపుతామని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య తక్కువగా నమోదు కావడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కొణిజర్ల ప్రభుత్వ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించి కిచెన్, స్టోర్ రూం పరిశీలించారు. స్టోర్ రూం లోపాల ఉన్న మెనూ బోర్డును పిల్లలకు కనబడే విధంగా బయట ఏర్పాటు చేసి మెనూ ప్రకారం భోజనం అందించాలని,కూర గాయలు రోజు వారీగా తెచ్చుకుంటున్నార, ఒకే రోజు అన్ని రోజులకు సరిపడ తెచ్చుకుంటున్నార అని అడిగి తెలుసు కున్నారు. ఎప్పటికప్పుడు సరుకులను, నాణ్యతగా తెచ్చి సుచికరంగా వడ్డించి అందించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా బాలికలతో మాట్లాడుతూ, రోజువారీ మూడు పూటలా అందిస్తున్న ఆహారం, కోడిగుడ్లు, తదితర వివరాలను ఆరా తీశారు. తనికెళ్ళ లోని కస్తూరిబా బాలుర రెసిడెన్షియల్ ఉన్నత పాఠశాల సందర్శించి, కిచెన్, స్టోర్ రూమ్, టాయిలెట్లు, తరగతి గదులు పరిశీలించారు. మెనూ గురించి అడిగి తెలుసుకున్నారు. మెనూ పట్టిక పిల్లలకు అందుబాటులో ఉండే విధంగా ప్రదర్శించాలన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఫుడ్ కమీషన్ సభ్యులు మాట్లాడుతూ, ఆహార భద్రత చట్టం అమలు క్షేత్రస్థాయిలో జిల్లా అధికారులతో కలిసి పరిశీలించామని, ఇందులో గుర్తించిన అంశాలను జిల్లా కలెక్టర్ అధ్యక్షతన గురువారం సమావేశం నిర్వహిస్తామని అన్నారు. ప్రతి పౌరుడికి పౌష్టిక ఆహారం హక్కుగా రాజ్యాంగబద్ధంగా అందిస్తూ ఆహార భద్రత చట్టం కల్పించిందని అన్నారు. గర్భిణీ స్త్రీలకు అంగన్వాడి కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందిస్తున్నామని చెప్పారు. మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రాల నిర్వహణ, పిల్లల బరువు, ఎత్తు, పిల్లలకు బాలామృతం సరఫరా, ఎగ్, భోజనం మెనూ అన్ని పరిశీలించామని తెలిపారు. పిల్లల ఎదుగుదలకు పౌష్టిక ఆహారం అవసరమని రెసిడెన్షియల్ పాఠశాలల్లో పౌష్టికాహారం సరఫరాను పరిశీలించడం జరిగిందని అన్నారు. ఆహార భద్రత చట్టంకు భంగం కలిగితే లబ్దిదారులు ఫిర్యాదు చేస్తే 25 శాతం ఫైన్ తో చెల్లించాల్సి ఉంటుందని, హక్కుల భగ్నం కలిగితే జిల్లా స్థాయిలో పి.డి. డి.ఆర్.డి.ఓ. లకు ఫిర్యాదు చేయాలని అన్నారు. ఆహర భద్రత చట్టంపై విస్తృత ప్రచారం చేయాలని అన్నారు. ధాన్యం నిల్వలను ఎలా భద్రపరుస్తున్నారు గోదాంలను పరిశీలిస్తున్నామని అన్నారు. వైద్య శాఖ పరిధిలో తీసుకుంటున్న చర్యలను, ఆస్పత్రులు పరిశీలిస్తామని, రేపటి రివ్యూలో అన్ని అంశాలు చర్చిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి చందన్ కుమార్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, జిల్లా విద్యా శాఖ అధికారి సోమశేఖర శర్మ, జిల్లా సంక్షేమ అధికారి రాంగోపాల్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లాలో జోరుగా నిషేధిత మత్తు పదార్థాల వ్యాపారం

(మొదటి పేజీ తరువాయి..)

పొగాకు ఉత్పత్తుల పేరుతో ఈమత్తు మందులు కలిపి కొరియర్లు,పోస్టాఫీసులు కేంద్రాలుగా రవాణా చేస్తూ,యువతకు అందిస్తున్నారు. యువత ఎక్కువగా ఉండే ఖమ్మం తో పాటు కొత్తగూడెం,ఇల్లందు,మణుగూరు,భద్రాచలం, సత్తుపల్లి తదితర ప్రాంతాల్లో కాలేజ్ విద్యార్థులకు విక్రయిస్తున్నట్లు సమాచారం. గుట్కా,అంబర్,ఖైనీల ముసుగులో ఉమ్మడి జిల్లాలోని ఆయా ప్రాంతాల్లో ఏజంట్ల ను నియమించుకుని,వారి ద్వారా నిషేధిత మత్తు పదార్థాలను రవాణా చేస్తూ విక్రయిస్తున్నారు. పొగాకు ఉత్పత్తుల వల్ల జరిగే శారీరక నష్టం కన్నా,ఈ మత్తు పదార్థాల వాడకం వల్ల శరీర భాగాలు ఐనా మెదడు,మూత్ర పిండాలు,నాడీ వ్యవస్థ, గుండె,లివర్,జీర్ణ వ్యవస్థ వంటి సున్నిత అవయవ భాగాలు దెబ్బతిని ....వీటి బారిన పడిన వారు బానిసలుగా మారుతున్నారు. గుట్కా,ఖైనీ,అంబర్ లకు వ్యాపార అనుమతి ఉందనే సాకుతో ఈ మత్తుపదార్థాల విక్రయాన్ని జోరుగా సాగిస్తున్నారు. చత్తీస్ ఘడ్,ఒడిస్సా, మహారాష్ట్రాలలో ఫ్యాక్టరీలను ఏర్పాటు చేసుకుని యథేచ్ఛగా ఉమ్మడి జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా వ్యాపారాన్ని కొ నసాగిస్తున్నారు. ఈ మత్తు పదార్థాల వ్యాపారాన్ని నిరోధించాల్సిన ఎక్సైజ్ శాఖ మామూళ్ల మత్తులో జోగుతూ ఉండటంతో ఈ వ్యాపారం మూడు పువ్వులు,ఆరు కాయలుగా విరాజిల్లుతోంది. యువత ముందుగా సరదాగా హుషారు కోసం అలవాటు పడి తర్వాత బానిసలయ్యి ఆరోగ్యాన్ని గుల్ల చేసుకుంటున్నారు.ప్రధానంగా డిగ్రీ,పీజీ కళాశాలలతో పాటు ఇంజనీరింగ్ కాలేజ్ లు ఉన్న చోట విద్యార్థులను మత్తు పదార్థాలకు బానిసలు చేసి,యువత ప్రాణాలను పెట్టుబడిగా పెట్టి కోట్లు దండుకుంటున్నారు.పట్టణాల్లోనే కాకుండా చిన్న పల్లెల్లో సైతం చిల్లర దుకాణాల్లో కూడా గుట్కా ప్యాకెట్లు లభ్యమవుతున్నాయి.కొన్ని ప్రాంతాల్లో పోలీసులు ఉదాసీనంగా వ్యవహరించడంతో వారి వ్యాపారం జిల్లాలో రాచమార్గాన సాగుతోంది.ఖమ్మం కు చెందిన బడా వ్యాపారులు ఎంఎన్ఆర్, గేల్లా,ఇఆకేర్ లు తమకు ఉన్న రాజకీయ పలుకుబడిని సైతం వ్యాపారానికి వాడుకుని మత్తు పదార్థాల దందా కొనసాగిస్తున్నారు.ప్రధానంగా పార్శిల్ రవాణా ద్వారా ఉత్పత్తి కేంద్రాల నుంచి దిగుమతి చేసుకుని ఉమ్మడి జిల్లాలోని ఆయా ప్రాంతాల్లో ఏజంట్లు,సబ్ ఏజంట్లను నియమించుకుని చీకటి వ్యాపారం సాగిస్తున్నారు. ఇంత పెద్ద ఎత్తున జిల్లాలో మత్తు పదార్థాల వ్యాపారం కొనసాగిస్తున్న మాఫియాకు రాజకీయ అండదండలు ఉన్నట్లుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటీవల కాలంలో యువతలో పార్టీల కల్చర్ కూడా బాగా పెరిగి పోవడంతో,ఈ మాఫియా అడ్డు అదుపు లేకుండా అమ్మకాలు సాగిస్తున్నారు. సంబంధిత శాఖల అధికారులు నిషేధిత మత్తు పదార్థాల వ్యాపారులపై ఉక్కుపాదం మోపి చర్యలు తీసుకోవాలని పలువురు విద్యార్థి, యువజన సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

## రెవెన్యూ పహణీలు హక్కుని నిర్ధారించవు

(మొదటి పేజీ తరువాయి..)

కేసు పూర్వాపరాలను క్లుప్తంగా తెలుసుకుందాం. హర్యానా రాష్ట్రంలోని ఖాస్రానెంబర్లు 2348-2458 ల్లో నేషనల్హైవే నెంబర్:10 నిర్మాణ అవసరాలకోసం, అమిన్లాల్, అశోక్ అనే వ్యక్తుల ప్రైవేటు ఆస్తులను (18 బిశ్వాస్పుక్త) హర్యానా సర్కార్ స్వాధీనపరచుకున్నది. ఇది అక్రమమంటూ ఆ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పట్టాదారులు బహదూర్ఘర్ ప్రథమశ్రేణి కోర్టులో సూట్ఫర్ పొజిషన్ దావా వేయగా, 08.10.1987 తేదీన ఈ సూట్ డిస్మిస్ అయింది. మొదటి అప్పీలూ పోయింది. దీంతో ఆ ప్రైవేటు ఆస్తుల యజమానులు పంజాబ్హర్యానా హైకోర్టులో రెండవ అప్పీల్ వేస్తే, వీళ్ళకి అక్కడ రిలీఫ్ దొరికింది. ప్రభుత్వ వాదనను తోసిపుచ్చి, ట్రయల్-మొదటి అప్పీల్ కోర్టుల తీర్పులను కొట్టేసింది. ఈ పర్యవసానంతో పంజాబ్ హర్యానా సర్కార్ వదిలిపెట్టకుండా సుప్రీంలో అప్పీల్ దాఖలు చేయగా హైకోర్టు వాదనతో అత్యున్నత న్యాయస్థానం ఏకీభవించింది. ప్రైవేటు వ్యక్తుల ఆస్తులను నిబంధనలకు విరుద్ధంగా తీసుకోవడమే కాకుండా, రెవెన్యూ ఎంట్రీల్లో పొజిషన్లో ఉన్నట్లుగా చూపిస్తూ ప్రభుత్వం తప్పుచేసిందని న్యాయమూర్తులు అభిప్రాయ పడ్డారు. విద్యాదేవి వర్సెస్ స్టేటాఫ్ హిమాచల్ప్రదేశ్ (2020) సైటేషన్ని ఈ సందర్భంగా తీర్పులో ప్రస్తావిస్తూ, తహశీల్దార్లు ఏడ్వర్స్ పొజిషన్ సాకుతో రికార్డుల్లో ఎంట్రీలు నమోదు చేసినంత మాత్రాన, అవి వారికి హక్కుగా (టైటిల్) పరిగణించరాదని, ఈ నమోదులు కేవలం పొజిషన్ని మాత్రమే సూచిస్తాయని, అంతమాత్రాన ఒరిజినల్ యజమానుల హక్కులకు ఎట్టిపరిస్థితుల్లో భంగం కలుగదని, అండర్సెక్షన్ 35 ఇండియన్ ఎవిడెన్స్ ఏక్ట్ ని కూడా ప్రభావితం చేసే పరిస్థితి ఉండదని తీర్పు చెప్పారు. రెవెన్యూ అధికారుల్ని నయానో భయానో మచ్చిక చేసుకుని, తప్పుడు మార్గాల్లో అసలైన భూయజమానులను తప్పించి, దొంగ ఎంట్రీలు వేసుకోవాలనుకునే వారందరికీ ఈ తీర్పు నిజంగా చెంపపెట్టు.

## జోరుగా అక్రమ కట్టడాలు..

(మొదటి పేజీ తరువాయి..)

కూడా అంతే వేగంగా ఉరకలు వేస్తోంది. ఒకటి కాదు రెండు ఏకంగా బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపడుతున్నారు. అయితే గ్రౌండ్ ఫ్లోర్తో పాటు ఫస్ట్ ఫ్లోర్ నిర్మాణానికి అనుమతులు తీసుకొని ఏకంగా ఐదారు అంతస్తుల వరకు భవన నిర్మాణాలు చేపడుతుంటే ఇది చూసిన వారంతా అధికారులు ఏం చేస్తున్నారంటే ప్రశ్నిస్తున్నారు. దీనికి తోడు ఈ భవన నిర్మాణం జరిగేది ప్రభుత్వ స్థలంలో అంటూ అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. పాల్వంచ పట్టణం నడిబొడ్డున ఈ నిర్మాణం జరుగుతున్నా కానీ అధికారులు ఎందుకు అడ్డుకోవడం లేదంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

**- జోరుగా అక్రమ కట్టడాలు..**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మున్సిపాలిటీలో జోరుగా అక్రమ కట్టడాలు జరుగుతున్నాయి. అయితే కొత్తగూడెంకు చెందిన ఓ డాక్టర్ ఈ అక్రమ కట్టడాలకు తెర లేపుతున్నన్నట్లు తెలుస్తోంది. తాను అక్రమ కట్టడాల మత్తులో ఎన్ని నోటీసులైన తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నారని తెలుస్తుంది... గత సంవత్సర కాలం నుండి కొన్ని దినపత్రికలలో ఈ సమాచారం గురించి ప్రచురించడం జరిగింది. కానీ ఇది కొనసాగడానికి ఎవరో కొందరు బడా బాబులు వారికి కొమ్ము కాస్తుంటారని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. గత సంవత్సర కాలం నుండి పలు నోటీసులు తీసుకుంటూ నిర్మాణ పనులుమాత్రం యదేచ్ఛగా కొనసాగిస్తున్నారు.. అదే ఈ పరిస్థితిలో పేదవాడి కట్టడాలైతే ఇప్పటివరకు భూస్థాపితం అవుతాయని ప్రజలు చర్చించుకుంటున్నారు . మరి కొంతమంది అది ప్రభుత్వ భూమి సర్వేనెంబర్ 817 అని అనుకుంటున్నారు.

**- ప్రభుత్వ స్థలంలో బహుళ అంతస్తులు..?**

పాల్వంచలోని శివనగర్లో ఉన్న హౌస్ నంబర్ 22-3-142/3/ఏ/1 నంబర్ గల స్థలంలో బహుళ అంతస్తుల నిర్మాణం జరుగుతోంది. అయితే ఈ నిర్మాణం జరిగే స్థలం ప్రభుత్వం అంటూ పలువురు ఆరోపిస్తున్నారు. అయితే గత ఏడాది కాలంగా ఈ నిర్మాణ పనులు ఆపివేయాలని అధికారులు ఆదేశాలు జారీ చేసినా, నోటీసులు ఇచ్చినా కానీ తనకేమీ పట్టనట్లు సదరు వ్యక్తి నిర్మాణ పనులు మాత్రం ఆపకుండా చేయిస్తున్నాడు. అయితే అన్ని ఆధారాలు సమర్పించి అధికారులు ఆమోదించిన తర్వాతనే నిర్మాణాలు చేయాలని చెప్పినా కానీ సదరు వ్యక్తి మాత్రం తన పలుకుబడిని ఉపయోగించుకొని పనులు ఆపకుండా కొనసాగిస్తున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు.

**- నిర్మాణాలకు అనధికారిక అనుమతులు ఇస్తున్న అధికారులు..?**

అయితే ఈ నిర్మాణ పనులకు అనుమతులు లేవని, వెంటనే పనులు ఆపివేయాలని అధికారులు నోటీసులు ఇస్తున్నా కానీ తనకేమీ పట్టనట్లుగా నిర్మాణ పనులు చేసుకుంటూనే ఉన్నారు. అయితే అధికారులు అందరి ముందు నోటీసులు ఇచ్చి.. ఎవరికీ తెలియకుండా పక్కనుండి మరి పనులు చేయిస్తున్నారంటూ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటి వరకు నోటీసులు ఇచ్చినా కానీ నిర్మాణ పనులు మాత్రం ఆపకుండా చేయడంపై పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. నోటీసులు ఇచ్చి తమ పనైపోయిందిలే అనుకుంటున్నారు తప్ప నోటీసులు ఇచ్చిన వారు దగ్గరుండి మరీ ఎందుకు పనులను నిలుపుదల చేయడం లేదంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అందరి ముందు గద్దించి ఎవరూ లేనప్పుడు బుజ్జగిస్తున్నట్లు తెలుస్తోంది..దీనిపై మున్సిపల్ కమిషనర్ ను వివరణ కోరగా అక్రమ కట్టడాలు నిర్మిస్తున్న వారికి ఆరు నోటీసులు అందించామని తెలియజేశారు. అయితే ఈ అక్రమ కట్టడాలపై కమిషనర్ మరియు రెవిన్యూ శాఖ ఎలా స్పందిస్తారు అని ప్రజలు వేచి చూస్తున్నారు.

# మత్తు పదార్థాల నివారణకై పటిష్టమైన చర్యలు

## పాఠశాలలు,కళాశాలలో మత్తు పదార్థాల నివారణపై పోలీసుల ఆధ్వర్యంలో అవగాహనా కార్యమాలు





*కొత్తగూడెం క్రైం, - ప్రభాతవార్త:*

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లో పరిధిలోని పాఠశాలలు, కళాశాలలలో విద్యార్థిని, విద్యార్థులకు మత్తు పదార్థాల వినియోగం వలన వాటిల్లే నష్టాల గురించి అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగింది. చాలామంది యువత మత్తుకు బానిసలై తమ అమూల్యమైన జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని, మత్తు వలన విచక్షణ కోల్పోయి ప్రమాధాలకు గురవ్వడం,చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడడం చేస్తున్నారని, అలాంటివారిలో మార్పు తీసుకురావడానికి పోలీస్ శాఖ తరపున అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఈరోజు ఒక ప్రకటనలో వెల్లడించారు. గంజాయి వంటి మత్తు పదార్థాలను వినియోగించడం ద్వారా యువత భవిష్యత్తు నాశనం కాకూడదనే సదుద్దేశంతో పోలీస్ శాఖ తరపున ఇలాంటి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని తెలిపారు.అదే విధంగా పాఠశాలలు మరియు కళాశాలలో ర్యాగింగ్ వంటి చర్యలకు ఎవరైనా పాల్పడితే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని,జిల్లాలోని అన్ని స్కూళ్లు,కళాశాలలో యాంటీ ర్యాగింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు.ప్రభుత్వ నిషేధిత గంజాయి అక్రమ రవాణా చేసినా, విక్రయించినా,వినియోగించడం లాంటి కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులను గుర్తించి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.ఆ దిశగా పటిష్టమైన ప్రణాళికతో జిల్లాలోని పోలీసు అధికారులు పనిచేస్తున్నారని తెలిపారు.మత్తు పదార్థాల అక్రమ రవాణా గురించి ఎలాంటి సమాచారం తెలిసినా వెంటనే పోలీస్ వారికి సమాచారం అందించాలని జిల్లా ప్రజలను కోరారు.

# ప్రభుత్వానికి ప్రజలకు వారధిలా పంచాయతీ కార్యదర్శి ఉండాలి

*కూసుమంచి, (ప్రభాతవార్త)*

: కూసుమంచి మండలం పాలేరు గ్రామంలో నిర్వహించిన సాధారణ గ్రామసభ రసాభాసగా మారింది. బుధవారం పాలేరు గ్రామం పంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించిన గ్రామసభలో గ్రామస్తులు పలు సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయని వాపోయారు. ఈ గ్రామసభకు పంచాయతీ ప్రత్యేకాధికారి ఎంపీవో రాంచంద్రరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు పంచాయతీ కార్యదర్శి పనితీరుపై అభ్యంతరం వ్యక్తం చేశారు. తాము గ్రామంలో సమస్యలు విన్నవించేందుకు ఫోన్



చేసినా స్పందించడంలేదని, ఎన్నిసార్లు చెప్పినా సమస్యలు పరిష్కరించకుండా పెడచెవిన పెడుతున్నాడని ఆరోపించగా ఎంపీవో కలుగజేసుకుని తాను పూర్తి బాధ్యత తీసుకుని గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తానని గ్రామస్తులకు హామీ ఇవ్వడంతో వారు సానుకూలంగా స్పందించారు. పంచాయతీ కార్యదర్శి ప్రభుత్వానికి, ప్రజలకు వారధిలా ఉండాలని సూచించారు. గ్రామంలో ప్రధానంగా చేతిపంపుల సమస్య ఉందని, మిషన్ భగీరథ పైపులైన్ లీకులతో ఇబ్బందులు పడుతున్నామని ప్రత్యేక అధికారి దృష్టికి తీసుకుని వచ్చారు. వెంటనే స్పందించిన ఆయన సమస్యను వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. గ్రామంలో సీసీ కెమెరాల పనితీరుపై తీర్మాణం చేసి మరమ్మతులు చేపట్టి అందుబాటులోకి తీసుకుని వస్తామని తెలిపారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శిని గ్రామస్తులతో సమన్వయం చేసుకుని ముందుకు సాగాలని సూచించారు.

## సర్వేను పరిశీలించిన డీఎల్‌పీవో

రుద్రంపూర్, నవంబర్ 20 – ప్రభాతవార్త:

చుంచుపల్లి మండలం రుద్రంపూర్ మరియు ధన్బాద్ గ్రామపంచాయతీలో జరుగుతున్నటువంటి సమగ్ర సర్వే ను కొత్తగూడెం డివిజనల్ పంచాయతీ అధికారి రమణారావు ఈరోజు సందర్శించి సర్వే ను పరిశీలించి తగు సూచనలు జరిచేయడమైనది.

## ఏరియా జీఎంను కలిసిన ఎండీ రజాక్

*రుద్రంపూర్, నవంబర్ 20 - ప్రభాతవార్త:*

కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్, జి.ఎం ఆఫీస్ నందు కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ను కలిసి కు సీ.ఎం.పి.ఎఫ్,చిట్టిలలో సీ.ఎం.పీ.ఎఫ్, లో జమైన ఖాతాకు సంబంధించి తేడాను కార్మికులకు తెలియజేయాల్సిందిగా మెమొరాండం ఇవ్వడం జరిగింది ది.20/11/2024 బుధవారం రోజున కొత్తగూడెం ఏరియాలోని జి.ఎం ఆఫీస్ నందు జనరల్ మేనేజర్ శ్రీ శాలెం రాజు ను కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, నాయకులతో కలిసి సీ.ఎం.పి.ఎఫ్, చిట్టిలలో జమైన ఖాతాకు సంబంధించి తేడాను కార్మికులకు తెలియజేయాల్సిందిగా వారికి మెమొరాండం ఇవ్వడం జరిగింది. సీ.ఎం.పి.ఎఫ్ ఖాతాలో 20212022 మార్చి లో జమ చేసిన ఎండింగ్ ఖాతాకు 20222023 స్టార్టింగ్ ఖాతకు (7) ఏడు వేల నుండి (10) పదివేల వరకు తేడా కనబడడంతో కార్మికులు ఆందోళనకు గురవుతున్నారు, కావున సీ.ఎం.పి.ఎఫ్ ఖాతాలో జరిగిన ఈ తేడాలను సరి చేయగలరని ఐఎన్టియుసి యూనియన్ ద్వారా మెమోరాండం ఇవ్వడం జరిగింది. దానికి జిఎం స్వానుకూలంగా స్పందిస్తూనే వెంటనే పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బందికి తెలియజేస్తూ ,త్వరగా దీనిపై వివరణ ఇస్తామని చెప్పడం జరిగింది.

## ఎన్నికను అడ్డుకోవడం అప్రజాస్వామికం

*కొత్తగూడెం టౌన్, నవంబర్ 20 - ప్రభాతవార్త:*



కొత్తగూడెం నియోజకవర్గంలో సింగరేణి సంస్థలోని సింగరేణి టిప్పర్స్ అండ్ లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ లో ప్రజాస్వామ్య బద్ధంగా జరగాల్సిన ఎన్నికను నిర్వహించకుండా అప్రజాస్వామ్యంగా అడ్డుకుంటున్నారని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ఆరోపించారు.ఈసంఘం నాయకులను రెండు వర్గాలుగా విడగొట్టి 8నెలలుగా వారి వద్దకు తిప్పుకున్న కమ్యూనిస్టు నాయకులు ఎన్నికలు నిర్వహించకుండా వారి మీద అధికారం పెత్తనం చెలాయిస్తూ తీవ్ర అన్యాయం చేస్తున్నారన్నారు. ఎన్నికలు నిర్వహించడం ఏవిధంగా చట్టవ్యతిరేక కార్యక్రమం అవుతుందో తెలపాలని ప్రశ్నించారు?.పారదర్శకంగా జరగాల్సిన ఎన్నికను అడ్డుకోవడం నియంత వైఖరికి నిదర్శనమన్నారు. ఇటువంటివి ఒక లాయర్ గా ఈ విషయాన్ని న్యాయస్థానంలోనే తేల్చుకుంటానని స్పష్టం చేశారు. అరెస్ట్ అయిన వారిలో బరిలో ఉన్న ఇద్దరు సహా అసోసియేషన్ సభ్యులు బూర్గుల అనీల్ కుమార్,తానంగి రవికుమార్,మైల చైతన్య పెండ్యాల శ్రీనివాస్ దువ్వ సంపత్ కుమార్ కాంటాత్మక ముఖేష్ సారా మహేందర్ కోలా నాగవర్మ లు వున్నారు.

## బాల వైజ్ఞానిక ప్రదర్శనలో త్రివేణి విద్యార్థుల ప్రతిభ

*లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 20 - ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యా శాఖ ఆధ్వర్యం లో ఈ నెల 18, 19 మరియు 20 తేదీలలో అన్నపురెడ్డిపల్లె లో నిర్వహించబడిన 52వ రాజ్య స్తరియా బాల్ వైజ్ఞానిక్ ప్రదర్శన 2024 లో భాగంగా నిర్వహించిన "మనక్ 2023", ఇన్స్పైర్ అవార్డ్స్ లో త్రివేణి పాఠశాల, లక్ష్మీదేవిపల్లి విద్యార్థి, ఉజ్వల్ రాణా, 10వ తరగతి, జిల్లా మొదటి స్థానం దక్కించుకుని రాష్ట్ర స్థాయికి ఎంపిక అయ్యాడు. సైన్స్ ఫెయిర్ లో లక్ష్మి



రిషిత, 8 వ తరగతి కంసోలేషన్ సాధించింది. ఈ సందర్భంగా త్రివేణి పాఠశాలల డైరెక్టర్ డా. గొల్లపూడి వీరేంద్ర చౌదరి విద్యార్థిని అభినందించారు. ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ గొల్లపూడి జగదీశ్, సి ఆర్ ఓ మురళీ కృష్ణ, ప్రిన్సిపల్స్ వై వి సురేష్, శ్రీనివాస్ సింగ్ మరియు వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య లు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

*ముదిగొండ: ప్రభాతవార్త*

మండలంలోని బాణాపురం గ్రామంలో ఇటీవల అనారోగ్య కారణంగా ప్రవేట్ హాస్పిటల్ లో చికిత్స పొంది సీఎం సహాయనిధికి అర్జీ పెట్టుకున్న వారికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చొరవతో ముక్క వెంకన్న 60000. వత్సవాయి వేణు 14,500 .రూపాయల చెక్కులు రవడం జరిగింది .ఈ చెక్కులను కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు మరికంటి వెంకటేశ్వర్లు మరియు గ్రామ కాంగ్రెస్ పెద్దలు చేతుల మీదగా లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది.

## కళాజాతకు స్వాగతం పలికిన నూకల రంగారావు



*పాల్వంచ టౌన్, నవంబర్ 20 - ప్రభాతవార్త:*

తెలంగాణ లో ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా తెలంగాణ సాంస్కృతిక సారధి ఆధ్వర్యంలో పాల్వంచ మున్సిపల్ కార్యాలయం మరియు పూర్ణ టీ స్టాల్ వద్ద జరిగిన కళా జాత కు స్వాగతం పలికిన పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల రంగారావు. ఈ సందర్భంగా నూకల రంగారావు మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి నాయకత్వం లోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకుని ఆరు గ్యారంటీల అమలుకు కట్టుబడి ఉందని, రానున్న రోజుల్లో గృహజ్యోతి పథకం అమలు చేసి అందరికి ఇందిరమ్మ ఇళ్ళు నిర్మించి ఇస్తామని, ప్రజా ప్రభుత్వంలో ప్రజలందరూ సుభిక్షంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమం లో పట్టణ కాంగ్రెస్ నాయకులుహెచ్చు మధు,మాలోత్ కోటినాయక్ , ధర్మ సోత్ ఉపేందర్,లక్ష్మణ్, ఓలపల్లి రాంబాబు, పాబోలు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అనుబోస్‌లో టాంకాం వారి ప్రాంగణ నియామకాలు

*పాల్వంచ టౌన్, నవంబర్ 20 - ప్రభాతవార్త:*

పాల్వంచలోని అనుబోస్ ఇంజనీరింగ్ కాలేజీ ఆవరణలో ప్రముఖ తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ (టాంకాం) ఆధ్వర్యంలో ఐటీఐ, డిప్లమా, డిగ్రీ, ఇంజనీరింగ్ చివరి సంవత్సరం పూర్తి అయినటువంటి నిరుద్యోగ యువతకు ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్ ఫర్ ఓవర్సీస్ జాబ్ అవకాశాలపై అవగాహన కల్పించారు. జర్మనీలో ఉన్న ఆటోమోటీవ్ టెక్నీషన్స్, ఎలక్ట్రిషియన్స్, హెవీ మోటార్ వెహికిల్ డ్రైవర్స్ లాంటి వివిధ ఖాళీలను భర్తీ చేసేందుకు విచ్చేశారు. ఈ డ్రైవ్‌లో కళాశాలకు చెందిన చివరి సంవిత్సరం చదువుతున్న విఇద్యార్థులతో పాటు టాంకాం సంస్థ నుంచి హెచ్‌ఆర్ మేనేజర్ శ్రావణి తలశిల, జర్మన్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్స్ అజయ్ చండపాక, వివేక్ బోనపల్లిలు పాల్గొని ఎంపికలు చేశారు.

## మూడు వారాలపాటు ఎంపీడీవోగా ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట



*కూసుమంచి, నవంబర్ 20 (ప్రభాతవార్త) :*



కూసుమంచి మండల ఎంపీడీవోగా ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట బాధ్యతలు స్వీకరించారు. బుధవారం ఆయన ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి నుంచి బాధ్యతలు స్వీకరించారు. ఐఏఎస్ శిక్షణలో భాగంగా ఆయన మూడు వారాలపాటు ఎంపీడీవోగా విధులు నిర్వర్తించనున్నారు. ఐఏఎస్‌కు స్వాగతం పలికిన వారిలో ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డి, ఎంపీవో రాంచద్రరావు, ఏపీవో అప్పారావు, ఏపీఎం సత్యవర్ధన్‌రాజు, పాలేరు పంచాయతీ సెక్రటరీ హరీష్ తదితరులు పాల్గొన్నారు.




# రోటరీ క్లబ్ ఆఫ్ రివర్ సైడ్ సేవలు అభినందనీయం

## -పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

రోటరీ క్లబ్ రివర్ సైడ్ భద్రాచలం క్లబ్ అధ్యక్షుడు డా. మడిపెద్ది రమేష్ అధ్యక్షతన నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామంలోని ఎనిమిదవ తరగతి చదువుతున్న బాలికలకు పది సైకిళ్లను లకు, రోడ్లపై చిరు వ్యాపారం చేసుకునే నిరుపేదలకు తోపుడుబండ్లను, దివ్యాంగులకు ఐదు వీల్ చైర్లను బుధవారం

నాగినేనిప్రోలు రెడ్డిపాలెం జిల్లా పరిషత్ పాఠశాలలో లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పాల్వంచ డి.ఎస్.పి ఆర్.సతీష్ కుమార్ మాట్లాడుతూ రోటరీ క్లబ్ ఆప్ రివర్ సైడ్ భద్రాచలం సేవలు ప్రశంసనీయమని, ఇటువంటి సేవా కార్యక్రమాలను దాతలు అందరూ ముందుకు వచ్చి చేయాలని ముఖ్యంగా విద్యార్థులకు సైకిల్ బహుకరణ వారి



భవిష్యత్తుకు పునాది బాటలు వేస్తుందని ప్రశంసించారు. అనంతరం తోపుడు బండ్లను పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. క్లబ్ అధ్యక్షులు డాక్టర్ మడిపెద్ద రమేష్, ప్రోగ్రాం చైర్మన్ బాచిన రామకృష్ణ, క్లబ్ కార్యదర్శి గంజి సంపత్, కోశాధికారి ధనకొండ రాఘవయ్యలు మాట్లాడుతూ ..రోటరీ నాయకులు బూసిరెడ్డి శంకర్ రెడ్డి సహకారంతో పాల్వంచ డి యస్ పీ .శ్రీ.సతీష్ కుమార్ చేతులమీదుగా అందజేయడం సంతోషంగా ఉందని, రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ నార్త్ వారి సహకారంతో 8వ తరగతి చదువుతున్న బాలికలకు ఉచితంగా 10 సైకిళ్ళు, రోటరీ క్లబ్ ఆఫ్ లేక్ డిస్ట్రిక్ట్ మొయినాబాద్ వారి సహకారంతో ఐదుగురు పేదలకు 5 తోపుడు బండ్లు, రోటరీ క్లబ్ ఆఫ్ ఒంగోలు సెంట్రల్ వారి సహకారంతో ఐదుగురు దివ్యాంగులకు వీల్ చైర్స్ ఉచితంగా పంపిణీ చేయడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ సర్కిల్ ఇన్స్పెక్టర్ వినయ్ కుమార్, బూర్గంపాడు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ రాజేష్, మండల విద్యాశాఖ అధికారి యం.యధుసింహరాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# పర్ణశాలలో స్వామి వారి పునర్వసు కళ్యాణం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ము గూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో వెలసి ఉన్న శ్రీసీతారామ చంద్రస్వామి వారి పునర్వసు మాస కళ్యాణం బుధవారం అంగరంగ వైభవంగా జరిగింది. ప్రతి నెల స్వామి వారి జన్మనక్షత్రమైన పునర్వసు నక్షత్రం రోజున పర్ణశాల దేవాల యంలో శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. బుధవారం ఉదయం 5 గంటలకు సుప్రభాత సేవ, 7 గంటలకు బాలభోగం నివేదన, ఉత్సవ తిరుమంజనం, నూతన పట్టువస్త్రాలంకరణ, 10 గంటలకు స్వామి వారి కళ్యాణ క్రతువును ప్రారంభించారు. విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, స్వామి వారి, అమ్మవారి ప్రవరలు, మహాసంకల్పం, మంగళాష్టకాలు, మధుపరకాల సమర్పణ, జిలకర్ర బెల్లం సమర్పణ, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, ఆశీర్వచనం, మంగళహారతి, తదితర కార్యక్రమాలను వేదపండితులు శాస్త్రయుక్తంగా నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు, పర్ణశాలకు వచ్చిన యాత్రికులు స్వామి వారి మాసకళ్యాణాన్ని తిలకించారు. స్వామి వారి తిరువారాధన, రాజభోగ నివేదన, భక్తులకు విశేష ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇంచార్జ్ అనిల్‌కుమార్, ఆలయ వేదపండితులు, ఆలయ సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# విశాలక్ష్మి భౌతికఖాయానికి శ్రద్ధాంజలి ఘటించిన ఎమ్మెల్యే తెల్లం

భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త

భద్రాచలం పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయులు రేపాక రామారావు, టిఆర్ఎస్ పట్టణ కో.కన్వీనర్ రేపాక పూర్ణల మాతృమూర్తి విశాలక్ష్మి మంగళవారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు బుధవారం ఉదయం భౌతికఖాయానికి పూలమాలలు వేసి, నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో



భద్రాచలం మండల కాంగ్రెస్ నాయకులు భోగాల శ్రీనివాస్ రెడ్డి, తాండ్ర వెంకటరమణారావు, బంధువులు, ఆత్మీయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచం చూపు ఎర్రజెండా వైపు

## -ఐటిడిఏ లను బలోపేతం చేయాలి
## -ఆరు గ్యారంటీల అమలు కోసం మరో ఉద్యమానికి సిద్ధం కావాలి
## -ఒకే పంచాయతీగా భద్రాచలానికి ఎన్నికలు జరపాలి
## -సిపి(ఐ)ఎం 8వ పట్టణ మహా పట్టణంలో ర్యాలీ

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

మణిపూర్‌లో సంవత్సర కాలంగా మారణహోమం జరుగుతుంటే స్పందించని మోదీ రష్యా ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపుతామని ప్రగల్భాలు పలుకుతున్నారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు ఎద్దేవా చేశారు. బుధవారం సిపిఐఎం పట్టణ 8వ మహాసభకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దొందు దొందే అన్న విధంగా ప్రజా వ్యతిరేక విధానాలతో పరిపాలన కొనసాగిస్తున్నారని విమర్శించారు. పదేళ్ల టిఆర్ఎస్ ప్రభుత్వం అవలంబించిన విధానాల బాటలోనే రేవంత్ సర్కారు పయనిస్తుందని ఇదే పద్ధతి కొనసాగితే కాంగ్రెస్ పార్టీపై పోరుబాట తప్పదని హెచ్చరించారు. దేశవ్యాప్తంగా సిపి(ఐ)ఎం పార్టీ మహాసభలు స్ఫూర్తిదాయకంగా కొనసాగుతున్నాయని ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాలపై మహాసభలలో పోరాటాలను రూపొందించుకుంటున్నామని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.అనంతరం మాజీ ఎంపీ మిడియం




బాబురావు మాట్లాడుతూ .. గత ప్రభుత్వం కనీస ఐటిడిఏ పాలకమండలి సమావేశాలకు కూడా సకాలంలో నిర్వహించకుండా ఐటిడిఏ లను నిర్వీర్యం చేశారని కాంగ్రెస్ సంవత్సరకాల పాలనలో కూడా అదే విధానాలను కొనసాగిస్తుందని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాలలో ఆదివాసీలు అనేక రకాల సమస్యలతో కొట్టుమిట్టలాడుతున్నారని విద్యా వైద్యం నేటికీ అందని ద్రాక్ష లాగనే మిగులుతున్నాయని బాబురావు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఏర్పడి సంవత్సరం పూర్తయిందని ఉత్సవాలు నిర్వహించుకోవడం మానేసి సంవత్సర కాలంలో ఏం సాధించావో సమీక్షించుకోవాలని హితవు పలికారు. అదేవిధంగా జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య మాట్లాడుతూ ..ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తయిన 6 గ్యారంటీలు కాదు కదా ఒక గ్యారెంటీ కూడా పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని ఆరోపించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల కోసం దశల వారి పోరాటానికి ప్రజలు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఉద్యమాల గడ్డైన భద్రాచలంలో అమరవీల స్ఫూర్తితో పోరాట పందాలు మహాసభలో రూపొందించుకోబోతున్నామని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అనంతరం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ .. సర్వే పేరుతో పథకాల కోత విధిస్తే గద్దె దిగడం ఖాయమని, కుల గణ సర్వే పేరుతో ఆస్తులు వివరాలను సేకరిస్తూ సంక్షేమ పథకాలను ఎత్తివేయాలని చూస్తే ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు సిపిఎం పార్టీ సిద్ధంగా ఉందని హెచ్చరించారు. మహాలక్ష్మీ పథకాన్ని ప్రారంభించి ప్రతి మహిళకు రూ.2500 ఇవ్వాలని ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని వెంటనే ప్రారంభించాలని కోరారు. భద్రాచల అభివృద్ధికి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. కరకట్ట పున ఃనిర్మాణం కోసం దశల వారి పోరాటాలకు కార్యకర్తల సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. పార్టీ రాష్ట్ర సభ్యులు ఏజే రమేష్ మాట్లాడుతూ .. గడిచిన పదేళ్లుగా అభివృద్ధికి దూరమవుతున్న భద్రాచలం పట్టణంపై ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేయాలని డిమాండ్ చేశారు. భద్రాచలం పట్టణాన్ని ఒకే పంచాయతీగా ఏర్పాటు చేసి వెంటనే ఎన్నికలు జరపాలని ఆయన కోరారు. ఐదు పంచాయతీలను భద్రాచలంలో కలిపేందుకు మహాసభలలో దశల వారి పోరాటాలను రూపొందించుకుంటున్నామని ఆయన స్పష్టం చేశారు. పట్టణ ఎనిమిదో మహాసభ సందర్భంగా పట్టణాన్ని మొత్తం తోరణాలతో అలంకరించిన ఆ పార్టీ శ్రేణులు అమరవీరుల స్తూపం వద్ద పార్టీ శ్రేణులు నివాళులర్పించి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మహాసభ ప్రాంగణం వద్ద అమరవీరులకు పూలమాలలు వేసి నివాళులర్పించి మహాసభను ప్రారంభించారు. అట్టహాసంగా ప్రారంభమైన ఈ మహాసభకి అధ్యక్ష వర్గంగా బండారు శరత్ బాబు, సున్నం గంగ వ్యవహరించగా పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బి.నర్సారెడ్డి, సీనియర్ నాయకులు ఎలమంచి రవికుమార్, కారం పుల్లయ్య, కొలగని బ్రహ్మాచారి మాట్లాడారు. అనంతరం మూడు సంవత్సరాల కార్యకలాపాల నివేదికను పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి ప్రవేశపెట్టగా అమరవీరులకు సంతాప తీర్మానాన్ని పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రం శెట్టి వెంకట రామారావు ప్రవేశపెట్టారు. మహాసభలో పలు తీర్మానాలను మరో కార్యదర్శి వర్గ సభ్యులు పారిల్లి సంతోష్ కుమార్, నాదెల లీలావతి ప్రవేశపెట్టగా సభ్యులు ఆమోదం పలికారు. 300ల మంది ప్రతినిధులు పాల్గొన్నారు. కార్యక్రమంలో సీతాలక్ష్మి, చుక్క మాధవరావు, బెల్లంకొండ కుసుమ, కొరడా శ్రీనివాస్, లక్ష్మీకాంత్, కుంజా శ్రీను, నకిరేకల్ నాగరాజు, భూపేంద్ర, సతీష్ బాబు, ఝాన్సీ, కనక శ్రీ, పుణ్యవతి తదితరులు పాల్గొన్నారు.



# ఒలంపిక్ అసోసియేషన్ నూతన కమిటీ ఏర్పాటు

## జిల్లా యువజన క్రీడల అధికారి పరంధామరెడ్డి

*కొత్తగూడెం టౌన్, - ప్రభాతవార్త:*

భద్రాద్రి కొత్తగూడెం డిస్టిక్ ఒలంపిక్ అసోసియేషన్ జనరల్ బాడీ మీటింగ్ లో నూతన కమిటీని ఏర్పాటు చేసుకోవడం






జరిగినది. ముఖ్య అతిథులు జిల్లా యువజన క్రీడల అదికారి పరంధామ రెడ్డి, పరిశీలకులుగా కొత్తగూడెం బార్ కౌన్సిల్ సభ్యులు అనుదీప్, రాష్ట్ర క్రీడ విభాగ సభ్యురాలిగా సింధు తపస్వి పాల్గొన్నారు. జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ మాజీ సెక్రటరీ కే మహేందర్ హాజరయ్యారు. వీరి ఆధ్వర్యంలో జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులుగా డాక్టర్ గంగిరెడ్డి యుగంధర్ రెడ్డి, జనరల్ సెక్రెటరీగా ఆర్. రాజేంద్రప్రసాద్, కోశాధికారిగా పి. కాశీ హుస్సేన్ మరియు కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ ఆఫీసర్ పరంధామ రెడ్డి మాట్లాడుతూ... నూతనంగా ఏర్పడిన జిల్లా ఒలంపి క్ అసోసియేషన్ కమిటీ కి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా మన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ జిల్లా లోని క్రీడారంగం వేగంగా అభివృద్ధి చెందాలని యువత చెడు వ్యసనాలకు గురికాకుండా ఉండాలని ఇప్పటివరకు పలు విభాగాలలో 20 లక్షలకు పైగా క్రీడా సామాగ్రి అందించారు. మనం గమనించినట్లయితే పాల్వంచ శ్రీనివాస్ కాలనీ మినీ స్టేడియం కు నూతనంగా టేబుల్ టెన్నిస్ లు మరియు లాంగ్ జంపింగ్ బెడ్స్, లక్ష్మీదేవి పల్లి లో ఏర్పాటు చేసిన రైఫిల్ షూటింగ్ లను ఇవ్వడం జరిగింది. స్కూల్ మరియు కాలేజ్ స్థాయి విద్యార్థులకు పలు రంగాలకు సంబంధించి క్రీడా సామాగ్రిని అందించి విద్యార్థుల్లో ఎంతో క్రీడ ఉత్సాహం పెంపొందిస్తున్నారు. కలెక్టర్ ఆసక్తిని ఇక్కడ ఉన్న ప్రతి ఒక్క అసోసియేషన్ అధ్యక్షులు మరియు సభ్యులు వారి కలెక్టర్ కోరికను నెరవేర్చే విధంగా ఒలంపిక్ క్రీడలలో జిల్లా స్థాయి నుండి అన్ని విభాగాల క్రీడలలో పాల్గొని పథకాలు సాధించే విధంగా ఈ నూతన కమిటీ సహకరించాలని కోరారు. రానున్న రోజుల్లో జరగబోయే సీఎం కప్ ను విజయవంతం చేయవలసిందిగా ప్రతి ఒక్కరికి జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ తరఫున కోరుతున్నాను. ఈ కార్యక్రమంలో భాగంగా బి. ఎం ప్రేమ్ కుమార్, వై వెంకటేశ్వర్లు, బి మొగిలి, నాగేందర్, రమేష్, భూపేష్, రాజకుమార్, బి. హెచ్ రావు, సుధీర్, సాగర్, భాస్కర్ , కబీర్దాస్, వాసు, రామిరెడ్డి, సతీష్, డానియల్ రాంబాబు, ఆదినారాయణ ,జాన్సన్, సుందర్, మల్లేష్, ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి ప్రేమికుడిని అభినందించిన డీఎస్పీ రెహమాన్

*కొత్తగూడెం టౌన్, నవంబర్ 20 - ప్రభాతవార్త:*

భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీచే 114వ మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రశంసలు అభినందలు అందుకున్న భద్రాద్రి కొత్తగూడెం కి చెందిన ప్రకృతి ప్రేమికుడు రాజశేఖర్‌ను కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహ్మాన్ తన కార్యాలయానికి పిలిపించి రాజశేఖర్ ను ఘనంగా సన్మానించి అభినందించారు. ప్రతిరోజు క్రమం తప్పకుండా మొక్కలు నాటుతూ నేటికీ 1604వ రోజు, సన్మాన అవార్డు గ్రహీతలకు, ప్రముఖులకు బొకేల బదులు మొక్కలు ఇచ్చి



శుభాకాంక్షలు తెలిపే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టి ఈ యొక్క కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకుపోవడానికి ఎంతో కృషి చేస్తూ , చిన్నపిల్లల నుండి పెద్దవారి వరకు ప్రకృతి హరిత దీక్ష లు ఇచ్చి మొక్కలు నాటించిటమే కాకుండా ప్లాస్టిక్ కవర్స్ వాడకుండా కాటన్ బ్యాగ్స్ వాడాలని, వన్యప్రాణుల సంరక్షణ కోసం పిచ్చుకల కు గూళ్ల పెట్టి వాటిని సంరక్షించాలని, ప్రకృతిని సంరక్షించడానికి తన వంతు బాధ్యతగా ప్రకృతి గురించి విశేష సేవలు చేస్తూ మన దేశ ప్రధాని చే గుర్తించ బడటం మన అందరికీ గర్వకారణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి హరిత దీక్ష క్లబ్ ముఖ్య సలహాదారు లయన్స్ క్లబ్ కొత్తగూడెం ప్రెసిడెంట్ షేక్ దస్తగిరి (టీచర్), గుమలాపురం సత్యనారాయణ , కొచ్చర్ల కమలా రాణి పిల్లి రాజేశ్వరావు , రమేష్ యోగా గురువులు తదితరులు పాల్గొన్నారు.

# సహకార రంగం అభివృద్ధికి ప్రతి రైతు తమ వంతు సహకారం అందించాలి: మండె

*కొత్తగూడెం టౌన్, - ప్రభాతవార్త:*

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కొత్తగూడెం అధ్యర్వంలో నిర్వహించబడుతున్న సుజాతనగర్ ధాన్యం కొనుగోలు కేంద్రంలో సంఘ అధ్యక్షులు మండె వీరహనుమంతరావు అధ్యక్షతన 71 వ అఖిల భారత సహకార వారోత్స వాల ముగింపు వేడుకలు ఘణంగా నిర్వహించటం జరిగినది. ఈ సందర్భంగా సొసైటి చైర్మన్ మండె వీరహనుమంతరావు మాట్లాడుతూ... సహకార వ్యవస్థ అనేది రైతుల ఆర్థికంగా, సాంకెతికంగా అభివృద్ధి చెందటానికి ఏర్పాటు చేయబడినది, కావున ఈ సహకార వ్యవస్థను అభివృద్ధికి ప్రతి రైతు తమ వంతు



సహకారం అందించాలి, అలాగే కొత్తగూడెం సొసైటి ని అన్ని రకాలుగా అభివృద్ధి పథంలో నడుస్తుందని, రైతులకు అవసరమగు అన్ని రకాల సేవలను సహకార సంఘాల ద్వారా చేస్తామని, నవంబర్ 14 న అఖిల భారత సహకార వారోత్స వాలు సందర్భంగా సహకార జేండా ఆవిష్కరించి ప్రారంబించామని అన్నారు. ఈ వారం రోజు కార్యక్రమాలు నిర్వహించినాము, నేడు ముగింపు కార్యక్రమం సుజాతనగర్ ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతుల సమక్షంలో నిర్వహిస్తుమని తెలియజేసారు, సహకార రంగ అభివృద్ధిని తెలియజేసారు. సహకార సంఘాలను రైతులు ఉపయోగించికోవాలని కొరినారు. ఈ కార్యక్రమం లో సొసైటి డైరెక్టర్ తీట్ల విజయకుమారి, రైతులు మండె సత్యం, కొమారి రవింధరి, సూధాకర్ రావు, మండె వెంకట స్వామి, కొమారి నర్సింహ రావు, చింతాల నారయణ, చింతాల నాగయ్య, బడె బాబు, నూనావత్ సక్రాం తదితర రైతులు హమాలిలు సిబ్బంది పాల్గోన్నారు.

## నెమలిపురిలో మంచినీటి బోరుకు మరమ్మత్తులు

*కామేపల్లి, నవంబర్ 20 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం నెమలిపురిలో హ్యాండ్ బోరుకు బుధవారం మరమ్మత్తు పనులు నిర్వహించారు. పంచాయితీ స్పెషల్ ఆఫీసర్, పంచాయితీ కార్యదర్శి ఆధ్వర్యంలో బోర్ మెకానిక్ ఎర్రబోయిన లక్ష్మీనారాయణ రిపేర్ పనులు నిర్వహించారు. దీంతో ఇక్కడ నీటి సమస్య తొలగిపోయింది. ఈ కార్యక్రమంలో పంచాయితీ సిబ్బంది, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## కాంగ్రెస్ ఆరు గ్యారంటీల అమలు ఎక్కడ

*అళ్లపల్లి నవంబర్ 20 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ హామీల వైఫల్యాలను ఎండగట్టేలా బిజెపి పార్టీ కార్యకర్తలు సిద్ధం కావాలని పె పినపాక నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాలలోను సర్పంచుల పదవులకు అధిష్టించేలా కృషి చేయాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గూగుల్ రామచంద్రనాయక్ బుధవారం అన్నారు. మర్కోడు గ్రామంలో బిజెపి పార్టీ అధ్యక్షులు తాటికొండ శ్రీనివాస చారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేని పోస్టులో ఇచ్చిన ఆరు గారంటీల అమలు కాలేదని కేవలం ప్రకటనలకే పరిమితం అయ్యాయని అన్నారు. ప్రజల అభివృద్ధి సంక్షేమాన్ని వదిలి ప్రతి పక్షపార్టీలపై విరుచుకుపడుతున్నారని వారిపై ఆరోపణలకే పనిచేస్తున్నారని వారు దూయబట్టారు రాష్ట్రంలో నిరుపేద కుటుంబాలు రైతులు అందే ప్రభుత్వ ఫలాలు దూరమయ్యాయని ఇటు రైతు భరోసా రాక కౌలు రైతుకు భీమా కళ్యాణ లక్ష్మి తులం బంగారం మహిళలకు 2500 భూమాత పేరిట కాలయాపనలతో పథకాలను మారుస్తూ మసిబూసి మారేడు కాయ లాగా చేస్తున్నారని వారు విమర్శించారు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలు చేసేవంతవరకు మేము పోరాడుతామని ప్రజలకు అందే ప్రభుత్వ పథకాలు ఫలాలు అందించే విధంగా చేస్తామని వారన్నారు. ఈ కార్యక్రమం లో మండల ప్రధాన కార్యదర్శి కొమరం లక్ష్మయ్య పూనేం రాంబాబు గోగ్గల జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీ మండల మహా సభను జయప్రదం చేయండి

*చంద్రుగొండ ప్రభాతవార్త*



స్తిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 30వ తేదీన జరిగే చంద్రుగొండ మండల మహాసభను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య పిలుపునిచ్చారు. బుధవారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ... రైతు పండించిన ప్రతి పంటకు మద్దతు ధర ఇవ్వాలని కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీలను అమలు చేయాలని లేనిపక్షంలో దశలవారీగా నిరసన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి శ్రీధర్, మండల కార్యదర్శి ఐలూరి రామిరెడ్డి, మండల కమిటీ సభ్యులు పెద్దిన్ని వేణు, కాకా సీత, రామడుగు వెంకటాచారి, గాలి రామారావు, గోగుల తిరుపతిరావు, మిరియాల మోహన్‌రావు, విప్పర్ల పెద్ద వెంకటేశ్వర్లుపాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఉద్యాన అధికారి

*కామేపల్లి, నవంబర్ 20 ప్రభాతవార్త:*

కొత్తలింగాల ప్రభుత్వ ప్రాథమికొన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలును మండల స్పెషల్ ఆఫీసర్, జిల్లా ఉద్యాన అధికారి ఎంవి మధుసూదన్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. భోజనం నాణ్యత ప్రమాణాలతో అందించుటకు చిత్తశుద్ధితో కృషి చేయాలని కోరారు. అనంతరం పాఠశాల విద్యార్థులతో కలసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి. రవీందర్, ఎంపీవో పి. ప్రభాకర్‌రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులు అనుభవించే ప్రతీ హక్కు ఏఐటీయూసీ కృషి ఫలితమే

## - ఎమ్మెల్యే కూనంనేని





కొత్తగూడెం, నవంబర్ 20 - ప్రభాతవార్త:

దేశంలో, రాష్ట్రంలో కార్మికులు, ఉద్యోగులు అనుభవించే ప్రతి హక్కు ఏఐటీయూసీ కృషి, పోరాట ఫలితమేనని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. చుంచుపల్లి మండలం సింగరేణి రుద్రంపూర్ ఏరియా కమ్యూనిటీ హాల్లో రెండు రోజులపాటు నిర్వహించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్థాయి రాజకీయ శిక్షణా తరగతుల ముగింపు సభకు కూనంనేని ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పనిభద్రత, కనీస వేతనాలు అమలు చేయడం పాలకులు, యాజమాన్యాల భాధ్యత అని, ఈ భాధ్యతను విస్మరించి పాలనా సాగిస్తున్నారని అన్నారు. కార్మిక వర్గం ఎన్నో పోరాటాలు, ప్రాణ త్యాగాలతో సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడులుగా విభజించి కార్మికుల సంక్షేమాన్ని యాజమాన్యాలకు, పారిశ్రామిక వేత్తలకు తాకట్టు పెడుతోందని విమర్శించారు. ఆదాని, అంబానీ లాంటి పెట్టుబడిదారులకు కేంద్రంలోని మోడీ సర్కార్ ఊడిగం చేయడం మినహా ఈ దేశ ప్రజలకు, కార్మికవర్గానికి చేసింది శూన్యమని అన్నారు. చట్టాల, హక్కుల అమలుకోసం కార్మికులు తిరగబడాలని, కార్మికవర్గం తిరగబడితే పాలకులు మేడలువంచక తప్పదన్నారు. ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలరాజు మాట్లాడుతూ కార్మికులు సమిష్టి ఉద్యమాలు, పోరాటాలతో తమ హక్కులను కాపాడుకోవాలని, నూతన హక్కులు సాధించుకోవాలని, అందుకు కార్మికులను, ఉద్యోగులను చైతన్యవంతం చేసే భాధ్యత ఏఐటీయూసీ నాయకులు, కార్యకర్తలు తీసుకోవాలని కోరారు. ఐటీయూసీని జిల్లాలో బలోపేతం చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి సింగ్ నర్సింహ రావు, ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ కె సాబీర్ పాషా, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కంచర్ల జమలయ్య, నరజాతి ప్రసాద్, వట్టికొండ మల్లికార్జున్ రావు, గొనె మని, దేవరకొండ శంకర్, వేల్పుల మల్లికార్జున్, తోట రాజు, రాంచందర్, బండి నాగేశ్వర్ రావు, వెంకటేశ్వర్లు, విజయలక్ష్మి, బంధం నాగయ్య, కాటూరి రాము పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి దివ్యాంగుల ఆటల పోటీలు





కొత్తగూడెం, ప్రభాతవార్త:

జిల్లా స్థాయి దివ్యాంగుల ఆటల పోటీలు ప్రగతి మైదానం కొత్తగూడెం నందు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కొత్తగూడెం శాసన సభ్యులు శ్రీ కునంనేని సాంబ శివ రావు గారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ లూయిస్ బ్రెయిల్లీ, స్టీఫెన్ హాకింగ్, పారా ఒలంపిక్స్ లో గెలుపొందిన వారిని స్ఫూర్తిగా తీసుకొని అన్ని రంగాలలో జిల్లాను ముందు ఉంచాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికీ అందేలా కృషి చేస్తానని, జిల్లా స్థాయిలో గెలుపొందిన వారు రాష్ట్ర స్థాయి లో జరుగు పోటీలలో కూడా పథకాలు సాధించాలని ఆకాంక్షించారు. రన్నింగ్, చేస్, షార్ట్ పుట్, కారమ్స్, ట్రై సైకిల్ రేస్ వంటి ఆటల పోటీలలో పాల్గొనీ మొదటి స్థానంలో నిలిచిన వారిలో శారీరక దివ్యాంగులలో శృతి, నాగేంద్ర బాబు, శైలజ, ఖాసిం, దీపిక, అంధులలో సందీప్, వైశాలి, నరేందర్, రమణయ్య, నంద కిషోర్, బధిరులలో సాయి కౌశిక్, అనిత, అన్నపూర్ణ, సాగర్, శ్రావణ్ మరియు మానసిక దివ్యాంగులలో రవీందర్, సమత శ్రీ, ముష్కాన్, నారాయణ , వైష్ణవి మొదటి స్థానంలో గెలుపొందిన వారికి మెడల్స్ ప్రధానం చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లెనినా, స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు, ప్రసాద్, క్రిసోలిక్, కృష్ణ వేణి, వికాసం స్కూల్ సిబ్బంది అరుణ, దివ్యాంగుల అసోసియేషన్స్ సభ్యులు జి. సతీష్, రమణయ్య, రామ లింగ రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్లు సుధీర్, లక్ష్మయ్య, మంజీలాల్, కనక దుర్గ, సంతోష్, స్పెషల్ స్కూల్స్ టీచర్లు, విద్యార్థిని విద్యార్థులు, హబ్ స్టాఫ్ రూప, సాహితీ, మోనిక, స్వాతి, ఐసీపీఎస్ స్టాఫ్ సందీప్, రంజిత్, నాగరాజు, కార్యాలయ సిబ్బంది వర ప్రసాద్, నాగేశ్వర రావు, నరేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాలు విజ్ఞాన బాండాగారాలు

**- వారోత్సవాల పేరిట పిల్లల సృజనాత్మక శక్తికి వెలికితీయడం అభినందనీయం**





కొత్తగూడెం, - ప్రభాతవార్త:

గ్రంథాలయాలు విజ్ఞాన బాండాగారాలని, ప్రత్యక్ష దేవాలయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎంఎల్ ఏ కూనంనేని సాంబశివరావు అన్నారు. గ్రంధాలయ వారోత్సవల ముగింపు సందర్భంగా కొత్తగూడెం అంబేద్కర్ భవన్లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్యా తిథిగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన అనంత రం కూనంనేని మాట్లాడుతూ 57వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలను జిల్లా కేంద్ర గ్రంధాలయంలో ఘనంగా నిర్వహించడం అభినందనీ యమన్నారు. ఈ వారోత్సవాలను పురస్కరించుకుని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులకు పలు రకాల పోటీలు నిర్వహించారని, ఆ పోటీల్లో పిల్లలు సంతోషంతో పాల్గొన్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. పిల్లల్లో దాగుతున్న సృజనాత్మక శక్తియుక్తులను వెలికి తీసేందుకు ఇలాంటి వేదికలు ఎంతగానో ఉపయుక్తంగా ఉంటాయని, విద్యార్థులను వెన్నుతట్టి ప్రోత్సహిస్తే ఆకాశమే హద్దుగా వారు ఉత్సాహంతో అనేక కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ముందుకు వస్తారని చెప్పారు. ఆటపాటలతో హాయిగా సాగిపోయే బాల్య మస్తిష్కంలో ఎన్నో ఆలోచలు దాగుంటాయని, వాటిని మెరుగుపరుచుకునేందుకు వేదికలు దొరికితే అంతకు మించిన ఆనందం ఉండద న్నారు. పిల్లలు కూడా నిత్యం పుస్తక పఠనంతో పాటు పత్రికలను చదవడం అలవర్చుకోవాలని, దేశంలో, రాష్ట్రంలో, మన చుట్టు ప్రక్కల ఏమి జరుగుతుందో తెలుసుకోవడం వల్ల మరింత ఆలోచనా శక్తి పెరుగుతుందని చెప్పారు. అనంతరం వారం రోజుల పాటు నిర్వహించిన పలు సాంస్కృతి, వైజ్ఞానిక కార్యక్రమాల్లో ప్రతిభను కనబరిచిన చిన్నారులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతామహాలక్ష్మీ, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, గ్రంథాలయ కార్యదర్శి వి అర్జున్, లైన్స్ క్లబ్ అధ్యక్షులు ఎస్వీ దస్తగిరి, వివేకవర్ధిని ప్రిన్సిపాల్ మహేష్, హెచ్ఎం నీరజ, గ్రంథాలయ ఆఫీస్ ఇంచార్జ్ ఎం నవీన్, గ్రంథ పాలకులు మణి మృదుల, మధుబా బు,రుక్మిణి గీత, రిటైర్డ్ ఉద్యోగులు, ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ఇంటింటి సర్వే

కూసుమంచి, నవంబర్ 20 (ప్రభాతవార్త) : కూసుమంచి మండలవ్యాప్తంగా సమగ్ర ఇంటింటి సర్వే సమర్థవంతంగా కొనసాగుతుందని ఎంపీడీవో వేణుగోపాల్రెడ్డి తెలిపారు. మండలవ్యాప్తంగా ఇప్పటివరకు 16542 కుటుంబాల సర్వే పూర్తయినట్లు ఎంపీడీవో తెలిపారు. మండల వ్యాప్తంగా మొత్తం 20836 కుటుంబాలు సర్వే చేయాల్సి ఉందని ఆయన ప్రకటనలో తెలిపారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ**

## యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి



ములకలపల్లి, నవంబర్ 20 ప్రభాతవార్త:

యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని ములకలపల్లి ఎస్ఐ కిన్నెర రాజశేఖర్ పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని రేగులకుంట గ్రామంలో మాదక ద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ నిషేధిత గంజాయి, డ్రగ్స్ కు దూరంగా ఉండాలని అన్నారు. గంజాయి రవాణా చేసినా, వినియోగించినా చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. చెడు వ్యసనాలకు పోయి బంగారు జీవితాన్ని పాడు చేసుకోవద్దని తెలిపారు. అనంతరం గ్రామంలోని 20 మంది వృద్ధులకు ఎస్ఐ రగ్గులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీతాయిగూడెం మాజీ సర్పంచ్ కారం సుధీర్ కుమార్, కానిస్టేబుల్ తిరుపతి, బషీర్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అభివృద్ధిలో భాగస్వాములు కావాలి...

## - సీఎస్ఆర్ నిధులపై ఎమ్మెల్యేతో కలెక్టర్ జితేష్ వి.పాటిల్ సమీక్ష



కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 20 - ప్రభాతవార్త:

కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద జిల్లాలోని పరిశ్రమల యాజమాన్యాలు సిఎస్ఆర్ నిధులు అందజేసి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పరిశ్రమల ప్రతినిధులను కోరారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివరావు, పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకటరావు, కోరం కనకయ్యలతో పాటు వివిధ పరిశ్రమల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సామాజిక,విద్య, వైద్య రంగాల అభివృద్ధికి సిఎస్ఆర్ నిధులు కేటాయిస్తామన్నారు.



ఇక్కడ ఉన్న సంస్థలు జిల్లా అభివృద్ధికి సిఎస్ఆర్ ఫండ్స్ ను తమ వంతు బాధ్యతగా రెండు శాతం నిధులను అందజేయాలని ఆయన కోరారు. గతంలో సిఎస్ఆర్ నిధుల కింద జిల్లాలో అన్ని నియోజకవర్గాల పరిధిలో ఉన్నటువంటి ప్రభావిత ప్రాంతాలలో పలు అభివృద్ధి పనులను విజయవంతంగా చేపట్టడం జరిగిందన్నారు. సిఎస్ఆర్ నిధులతో ప్రభుత్వ ప్రాంతాలలో మౌలిక వసతుల కల్పనకు తొలి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. సిఎస్ఆర్ నిధులను స్థానిక ప్రజాప్రతినిధుల సూచనల మేరకు అవసరమైన పనులకు ఖర్చు చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, సింగరేణి, కేటీపీఎస్, ఐటిసి,నవభారత్,బీటీపీఎస్ యాజమాన్యాలకు చెందిన ఉన్నతాధికారులు,జీఎం ఇండస్ట్రీస్ తిరుపతయ్య, సీపీఓ సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

# సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రం తనిఖీ చేసిన ఆర్డీఓ

**ఇంటింటి సర్వే త్వరితగతిన పూర్తి చేయాలి**

*.ముదిగొండ , నవంబర్ 20 ప్రభాతవార్త*

ముదిగొండ మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం లో ఉష శ్రీ జిన్నింగ్ మిల్ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఆర్డీఓ గరిడే నరసింహారావు ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. పత్తి కొనుగోలు, పత్తి ట్రాన్స్ పోర్ట్, బిల్లులు తదితర అంశాలపై రైతులతో నేరుగా మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జిన్నింగ్ మిల్ నిర్వాహకులు రైతులను రాత్రి సమయంలో ట్రాక్టర్లు వెహికల్స్ బయటే ఉంచుతున్నారని చెప్పడంతో జిన్నింగ్ మిల్ నిర్వాహకులతో మాట్లాడి రైతులకు ఎలాంటి భద్రతా ఇబ్బంది లేకుండా లోపలికి అనుమతించి మద్దతు ధరకి పత్తి కొనుగోలు చేస్తూ.. రైతులకు భరోసా



కల్పించాలని జిన్నింగ్ మిల్ నిర్వాహకులకు సూచించారు. తేమ శాతం పేరుతో ఇబ్బందులు తలెత్తకుండా నిబంధనలు ప్రకారం పూర్తి పారదర్శకంగా ప్రక్రియ కొనసాగించాలని సూచించారు. అనంతరం న్యూ లక్ష్మీపురం గ్రామంలో ఇంటింటి సర్వేలో భాగంగా నేరుగా ఇంటి వద్దకే వెళ్లి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ఎలాంటి తప్పులు లేకుండా త్వరితగతిన సర్వే పూర్తి చేయాలని, ఎన్యూమరేటర్లు వివరాలు నమోదు చేయాలని ఈ సందర్భంగా ఆయా ఇళ్లను సందర్శించి కుటుంబ సర్వే నిర్వహణ కోసం అతికించిన స్టిక్కర్లను చూసి, వాటి పై నమోదు చేసిన ఇంటి నెంబరు, ఎన్యూమరేషన్ బ్లాక్, క్రమ సంఖ్య తదితర వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. సర్వేలో ఏ ఒక్క కుటుంబాన్ని కూడా విడిచి పెట్టవద్దని, అన్ని కుటుంబాలను సమగ్రంగా వివరాలు సేకరణ చేయాలని ఆర్డీఓ ఎన్యూమరేటర్లను ఆదేశించారు. వారి వెంట ముదిగొండ మండల తహశీల్దార్ సునీత ఎలిజబెత్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ వహీదా సుల్తానా, ప్రసన్న కుమార్, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ సెక్రటరీ వి.నాగేశ్వరి, జిన్నింగ్ మిల్ నిర్వాహకులు రమేష్ న్యూ లక్ష్మీపురం గ్రామ పంచాయితీ సెక్రటరీ డేగల.సురేష్ తదితరులు ఉన్నారు.

## సమస్యలపై స్పందిస్తూ ప్రజలకు అండగా ఉంటేనే గుర్తింపు

*మధిర నవంబర్ 20 ప్రభాతవార్త*

పేదలు కర్షకులు కార్మికులు అనునిత్యం ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిస్కారంకోసం కృషి చేయాల్సిన భాద్యత సిపిఐ నాయకత్వంపై ఉందని, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బెజవాడ రవిబాబు అన్నారు. బుధవారం మధిర ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఆఫీసులో సిపిఐ ముఖ్య నాయకులు సమావేశం సిపిఐ మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న రవిబాబు మాట్లాడుతూ, సిపిఐ నాయకులు, కార్యకర్తలు ప్రజా సమస్యలపై సత్వరమే స్పందించే తత్వాన్ని అలవర్చుకోవాలని, ప్రజల్లో మమేకమై పనిచేసినప్పుడే నాయకుడిగా గుర్తింపు లభిస్తుందని, తద్వారా పార్టీ బలోపేతం అవుతుందన్నారు. డిసెంబర్ 26 నాటికి పార్టీ వందేళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంలో గ్రామ గ్రామాన వందేళ్ల ఉత్సవాలను ఘనంగా నిర్వహించి పార్టీ చరిత్రను, త్యాగాలను ప్రజలకు వివరించాలని, ప్రతి గ్రామం, ఉత్సవాలు ఘనంగా జరిగేలా ప్రణాళిక రూపొందించుకోవాలని పిలుపునిచ్చారు. 2025 సభ్యత్వ చేర్పింపు, పునరుద్ధరణ లక్ష్యాలను పూర్తిచేసి సిపిఐ 100 సంవత్సరాల ఉత్సవాలకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని కోరారు. ఈ కార్యక్రమం ఏఎస్ఎఫ్ఐజిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు పెరుమాళ్ళపల్లి ప్రకాష్ రావు, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు రహీం, పట్టణ సహాయ కార్యదర్శి మంగళగిరి రామాంజనం, చెరుకూరి వెంకటేశ్వరరావు, తలారి రమేష్, శిరివెరి శ్రీనివాసరావు, అన్నవరపు సత్యనారాయణ, ఊట్ల కామేశ్వరరావు, పున్నవెల్లి అప్పారావు, జల్లా బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనంలో నాణ్యత పాటించాలి



*బోనకల్,: ప్రభాతవార్త,*

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజన పథకం పంపిణీలో ప్రభుత్వ మెనూ ప్రకారం జాగ్రత్తలు పాటించి నాణ్యమైన ఆహారం అందించాలని మండల తాసిల్దార్ అనిశెట్టి పున్నమ్ చందర్, ఎంపీడీవో రురావత్ రమాదేవి అన్నారు. బుధవారం మండల పరిధిలోని రావినూతల ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేసి, విద్యార్థులు భోజన సమయంలో వారితోపాటు భోజనం రుచి చూసి నాణ్యత ప్రమాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించి, మధ్యాహ్న భోజన పథకం నిర్వహకులు వంట వండే పరిసర ప్రాంతాలలో పరిశుభ్రంగా ఉంచుకోవాలని పాత్రలను ప్రతిరోజు శుభ్రపరుచుకుని జాగ్రత్త పరచాలని తెలిపారు. ప్రభుత్వ మెనూ ప్రకారం రుచికరమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య, గిర్దావర్ గుగులోతు లక్ష్మణ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చింతమనేని వెంకటేశ్వరరావు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## మాలల సింహాగర్జన ను విజయవంతం చేయండి

*మధిర నవంబర్ 20 ప్రభాతవార్త*

మాలల హక్కుల సంరక్షణ కోసం సామాజిక వర్గం మొత్తాన్ని ఐక్యం చేయాలన్న ఆశయ లక్ష్యంతో డిసెంబర్ 1న హైదరాబాదులో నిర్వహించనున్న మాలల సింహగర్జన సభను విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని మడుపల్లి గ్రామంలో విశ్రాంతఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు యువకులను కలిసి సింహ గర్జన వాల్ పోస్టర్లను ఇండియన్ మాల లాయర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ మర్రి ప్రకాష్ తో పాటు నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా మర్రి ప్రకాష్ మాట్లాడుతూ మాలలపై కేంద్ర రాష్ట్ర పాలక ప్రభుత్వాలు చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలని మాలల అస్థిత్వాన్ని కాపాడుకోవాలి అని ఐక్య పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయి అని పేర్కొన్నారు. డిసెంబర్ ఒకటవ తేదీన సికింద్రాబాద్ జింఖానా గ్రౌండ్ లో జరిగే మాలల సింహాగర్జన బహిరంగ సభకు ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## డబుల్ బెడ్రూం ఇళ్లకు మరమ్మత్తులు చేపట్టాలి. కాంట్రాక్టర్ లపై చర్యలు తీసుకోవాలి.



*బోనకల్: ప్రభాతవార్త ,*

డబుల్ బెడ్రూం ఇళ్లకు ప్రభుత్వం తక్షణమే మరమ్మత్తులు చేపట్టాలని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని రావినూతల డబుల్ బెడ్రూం ఇళ్ల కాలనీని బుధవారం పరిశీలించారు. ఇళ్లలో నివాసముంటున్న లబ్దిదారులను వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ రావినూతల గ్రామంలో లబ్దిదారులకు ఇచ్చిన 20 డబుల్ బెడ్రూం ఇళ్ల స్లాబ్లు పగుళ్లు, గోడలకు నెర్రలు వచ్చి ప్రమాదకరంగా మారాయని ఆరోపించారు. వర్షపు నీరు స్లాబ్ ల నుంచి లీకు అవుతూ ఫ్యాన్లు కాలిపోవడంతో పాటు, గోడలకు విద్యుత్ సరఫరా అవుతుందని తెలిపారు. పునాదులు, గోడలు, స్లాబ్ లలో సరిపడ సిమెంట్ కలపకుండా రాయిదుబ్బను కలిపి, నాణ్యత లేకుండా నిర్మాణాలు చేశారని అన్నారు. డబుల్ బెడ్రూం ఇళ్ల స్లాబ్ లకు పగుళ్ల వచ్చి కూలుతున్నాయని, స్లాబ్ లను తీసి నూతనంగా స్లాబ్ లను వేయించాలని ప్రభుత్వాన్ని కోరారు. డబుల్ బెడ్రూం కాలనీ వాసులు బిక్కుబిక్కుమంటూ నిత్యం ప్రాణాలను గుప్పిట్లో పెట్టుకొని బ్రతుకుతున్నారని అన్నారు. డబుల్ బెడ్రూం ఇళ్లను పర్యవేక్షించిన అధికారులపై, కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఇప్పటికైనా ప్రభుత్వం మరమ్మత్తులు చేపట్టడంతో పాటు మౌలిక వసతులు కల్పించి డబుల్ బెడ్రూం ఇళ్ల వాసుల ప్రాణాలను కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఆకెన పవన్, సిపిఐ యూత్ నాయకులు గుంపుల మనీష్, కాలనీ వాసులు పటాన్ ముజ్మెన్నీ, తాళ్లూరి భవాని, బాణాల వెంకటరమణ, ఏసుపాదం తదితరులు పాల్గొన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## పుణ్యక్షేత్రాలకు స్పెషల్ బస్సు సర్వీసులు

*మధిర నవంబర్ 20 ప్రభాతవార్త*

కార్తీక మాసం పురస్కరించుకొని మధిర డిపో నుండి అన్నవరం ,పంచారామాలు, శబరిమల కు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ డి.శంకర్ రావు తెలిపారు. కార్తీక మాసంలో చివరి సోమవారంనకు 24న ఆదివారం రాత్రి 9 గం.లకు మధిర నుండి అన్నవరం నకు, పంచారామాలకు డీలక్స్ బస్సులు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలియజేశారు. [illegible] ద్వారా ముందస్తు సీట్లు రిజర్వేషన్ చేసుకోవాలని కోరారు. 40 మంది ప్రయాణికులు (భక్తులు) ఉన్నట్లయితే వారు అడిగిన తేదీలలో పుణ్యక్షేత్రాలకు బస్సులు సమకూరుస్తామని పేర్కొన్నారు. శబరిమల వెళ్లే అయ్యప్ప భక్తులు సౌకర్యార్థం అద్దె ప్రాతిపదికన పుష్ బ్యాక్ సీట్లు గల సూపర్ లగ్జరీ బస్సులు ఇవ్వనున్నట్లు ఆయన డీఎం తెలిపారు.

## సీఎం సహాయనిది చెక్కుల పంపిణీ

*మధిర నవంబర్ 20 ప్రభాతవార్త*



ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 44 వేల చెక్కును లబ్ధిదారు కొండలరాణి కి కు బుధవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అందజేశారు. రాజ్యసభ ఎంపీ రేణుక చౌదరి చొరవతో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సిఫార్సుతో ఈ చెక్కు మంజూరైనట్లు ఆయన తెలిపారు. మధిరలోని రేణుక చౌదరి క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కర్లపుడి అప్పారావు, మధిర నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దోర్నాల వెంకటరవి, ఆవుల గురుబ్రహ్మం, జల్లేపల్లి ప్రసాద్, రావట్ల పుల్లచారి, బాధ సత్యనారాయణ రెడ్డి, కొండల అచ్చయ్య, మరియమ్మ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పాలేరు మాజీ ఎమ్మెల్యే బాజీ హనుమంతు పై పాట



*.ముదిగొండ , నవంబర్ 20 ప్రభాతవార్త*

బాజీ హనుమంతు ఒక విప్లవ వీరుడు. బడుగు బలహీన అణగారిగిన వర్గాలకు స్ఫూర్తి ప్రదాత. ఈయన ముదిగొండ మండలంలోని బాణాపురం గ్రామంలో జన్మించారు. బాజీ హనుమంతు చిన్ననాటి నుండి కళ్ళ ఎదుట అన్యాయం జరిగితే సహించేటటువంటి వ్యక్తి కాదు. అలా అంచలంచలాగా ఎదుగుతూ గ్రామస్థాయి నుండి పాలేరు అసెంబ్లీ ఎన్నికలలో సిపిఎం పార్టీ నుండి పాల్గొని ఎమ్మెల్యేగా విజయం సాధించారు. బాజీ హనుమంతు తమ జీవితంలో ఎదుర్కొన్న కష్టాలను మరియు సాధించిన విజయాలను కళ్ళకు కట్టినట్టుగా అదే గ్రామానికి చెందిన రచయిత మరియు సింగర్ బొడ్డు బొందయ్య అనే గాయకుడు రూపొందించినటువంటి పాటను బుధవారం రోజున గ్రామ పెద్దల చేతుల మీదగా బాణాపురం గ్రామంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు పాల్వాయి పాండురంగారావు, ఆవుల పెద్ద అప్పి రెడ్డి, చింతకాయల రామారావు, సైదులు, రాంబాబు, మరికంటి వెంకటేశ్వర్లు, ఆవుల లక్ష్మారెడ్డి, చట్ట నగేష్, మధు, గ్రామంలోని ప్రజలు పాల్గొన్నారు.

# శంకరునికే శఠగోపం..?

**అనుయాయులకు ప్రత్యేక దర్శనాలు..**
**దుకాణాల ఏర్పాటులో సొంత నిర్ణయాలు**
**హుండీ ఆదాయం లెక్కింపులో గోప్యత**
**గుట్టుచప్పుడు కాకుండా**
**బాధ్యతల నిర్వహణ**
**గ్రామస్తులకు సమాచారం**
**ఇవ్వడంలో ఈవో అలసత్వం**
**ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న**
**ఆలయ ముఖ్యకార్యనిర్వహణాధికారి**
**తక్షణమే విచారణ చేపట్టాలని భక్తుల**
**డిమాండ్**



*కూసుమంచి, నవంబర్ 20 (ప్రభాతవార్త) :*

కూసుమంచి మండలకేంద్రంలోని పురాతన శివాలయంలో విధులు నిర్వహిస్తున్న ఈవో తీరు భక్తులకు పలు సందేహాలను కలిగిస్తుంది. ఈవో విధుల నిర్వహణలో చేతివాటం ప్రదర్శిస్తున్నాడనేది ప్రధాన వాదన. ఈ విషయంపై దేవాదాయశాఖ అధికారులు తక్షణమే రంగంలోకి దిగి విచారణ చేపట్టాలని కోరుతున్నారు. ఖమ్మంజిల్లాలోని శైవాలయాలలో కూసుమంచి శివాలయం అతి పురాతన ఆలయం. ఈ ఆలయం కాకతీయుల కాలంనాటి శిల్పకళా వైభవానికి నిలువుటద్దంగా దర్శనమిస్తుంది. అంతటి ప్రాశస్త్యం ఉన్న శివాలయంలో దేవాదాయ శాఖ అధికారుల తీరు పలు అనుమానాలకు తావిస్తుంది.

**అనుయాయులకు ప్రత్యేక దర్శనాలు..:** దేవాదాయశాఖ అధికారుల తీరుతో కూసుమంచి శివాలయంలో ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతుందని పలువురు ఆరోపిస్తున్నారు. అలయ ముఖ్య కార్యనిర్వహణాధికారి తనకు అనుకూలమైన వ్యక్తులకు ప్రత్యేక దర్శనానికి టిక్కెట్ లేకుండా ఆలయంలోకి ప్రవేశం కల్పిస్తూ రావాల్సిన ఆదాయానికి గండికొట్టి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాడనే విమర్శలు లేకపోలేదు.

**దుకాణాల ఏర్పాటులో సొంత నిర్ణయాలు..:** ఇటీవల కాలంలో ఆలయ ప్రాంగణంలో పూజాసామగ్రి దుకాణానికి బహిరంగ వేళం వేయనున్నట్లు సోషల్ మీడియాలో ప్రకటించి, వేలం వాయిదా పడిందని తానే మరలా ప్రకటించి ఆఖరుకు ఆదుకాణానికి సంబంధించిన వివరాలు తెలపపోవడంలో చేతివాటం ప్రదర్శించారనే గుసగుసలు వినిపిస్తున్నాయి.

**గుట్టుచప్పుడు కాకుండా హుండీ లెక్కింపు..:** ఇటీవల కార్తీకమాసం సందర్భంగా శివాలయంలో జరిగిన ప్రత్యేకపూజలు, అభిషేకాలు, నెలరోజులుగా జరుగుతున్న అభిషేకల నేపథ్యంలో ఆలయానికి భక్తులు పోటెత్తారు. వారు వారివారి తాహతుకు తగ్గ కానుకలు ఆలయ హుండీలలో సమర్పించుకున్నారు. అయితే ఆ కానుకల హుండీ లెక్కిస్తున్నట్లు బుధవారం కనీసం మీడియాకు సమాచారం ఇవ్వకుండా, గ్రామంలోని అతితక్కువ మంది మాజీ ప్రజాప్రతినిధులను ఆహ్వానించి తనపని తాను కానివ్వడంపట్ల సర్వత్రా చర్చనీయాంశమైంది. అనంతరం సమాచారం తెలిసి మీడియా ప్రశ్నించగా ఈవో పొంతన లేని సమాధానం చెప్పడం ఇంకా అనుమానాలకు తెరలేపింది.

**గతంలోనూ పలు ఆరోపణలు..:** కూసుమంచి శివాలయం ఈవోపై గతంలోనూ అనేక ఆరోపణలు లేకపోలేదు. దాతలనుంచి సేకరించిన పలు కానుకలు, చందాలు లెక్కపత్రంలేకుండా నోటిమాటలతో బుకాయించి, మరలా అదేతీరుగా వ్యవహరిస్తుండడంతో గ్రామస్తులు అసహనం వ్యక్తంచేస్తున్నారు. ఆలయానికి సంబంధించిన పాత ఇనుము తదితర సామగ్రి అమ్మినట్లు ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా దాతలు ప్రకటించిన విరాళాలు దుర్వినియోగం అవుతున్నాయని ఆరోపిస్తున్నారు.

**తక్షణమే విచారణ చేపట్టాలి..**
**కనకం మైసయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు**



శివాలయంలో గత కొన్ని ఏండ్లుగా ఇదే తంతు కొనసాగుతుంది. తనకు ఇష్టమైన వ్యక్తులకే సమాచారం ఇచ్చి ఏకపక్ష నిర్ణయంతో ఒకరిద్దరిని పిలిపించుకుని ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుండటం అత్యంత విచారకరం. శివాలయం నుంచి బస్టాండ్ వరకు మైకులే ఉన్నాయి. ఒక్క ప్రకటన చేసినా ఆసక్తి ఉన్నవాళ్లం వెళతాం. లేదు గ్రామంలో చాటింపు (టమకా) వేయించనూ లేదు, కనీసం సోషల్ మీడియాలో నైనా ప్రకటించకుడండా హుండీ లెక్కించడంపై దేవాదాయ శాఖ అధికారులు తక్షణమే విచారణ చేపట్టి ఈవో పై చర్యలు తీసుకోవాలి. ఈ విషయంపై గ్రీవెన్స్ లో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తాం.

# విద్యార్థులు విద్యపై దృష్టి సారించాలి

**-ఏకలవ్య పాఠశాలను అకస్మికంగా**

**తనిఖీ చేసిన ఐటిడిఏ పీవో**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా విద్యపై దృష్టి సారించి అనుకున్న లక్ష్యాలను సాధించాలని భద్రాచలం ఐటిడిఏ పీవో బి.రాహుల్ విద్యార్థులకు సూచించారు. దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం గ్రామంలో ఉన్న ఏకలవ్య పాఠశాల, కళాశాలను బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలోని రికార్డులను, తరగతి గదులను, డైనింగ్ హాల్, డార్మెటరి, వంటశాలలను పరిశీలించారు. కళాశాలలో నెలకొని ఉన్న సమస్యలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. 10వ తరగతి, ఇంటర్‌మీడియట్స్ చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులతో సమావేశమై విద్యార్థులు చదువుపైనే దృష్టి సారించాలని, కాలేజీకు చెడ్డపేరు వచ్చే పనులు మానుకోవాలని, కళాశాలలో మెనో విషయంలో కానీ, వసతి సౌకర్యంలో కానీ, ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన విద్యార్థులకు తెలిపారు. ఇప్పటి నుండే ఒక లక్ష్యాన్ని పెట్టుకుని ఉన్న చదువులను అభ్యసించి జీవితంలో స్థిరపడాలని, తమను పెంచిపోషించిన తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన తెలిపారు. చెడు ప్రవర్తనతో ఎవరైనా విద్యార్థులు ప్రవర్తిస్తే తల్లిదండ్రులను పిలిపించి కళాశాల నుంచి ఇంటికి పంపిస్తామని పీవో హెచ్చరించారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో సబ్జెక్టు బోధన చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్సీవో నాగార్జునరావు, కళాశాల ప్రిన్సిపల్ సురేఖ, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.



# దోమలు .. దుర్వాసనతో సహవాసం

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

మండల కేంద్రం లక్ష్మీనగరంలో గతంలో నిర్మించిన డ్రైనేజీ కాలువ లక్ష్మీనగరం గ్రామశివారు, ములకపాడు గ్రామ సరిహద్దు వరకు నిర్మించారు. డ్రైనేజీలోని వస్తున్న వ్యర్థాలు, మరుగునీటితో ములకపాడులో చిరువ్యాపారస్తులు, ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. లక్ష్మీనగరం డ్రైనేజీని ములకపాడు పంచాయతీ,ములకపాడు గ్రామశివారు వరకు నిర్మించి వదిలి వేయడంతో డ్రైనేజీలోని నీరు లక్ష్మీనగరంలోని ప్రధాన రహదారి, ములకపాడు ప్రక్కనే నిల్వ ఉండి దోమలు వ్యాప్తిచెందుతున్నారు. తద్వారా అక్కడ బ్రతుకు దెరువు కోసం చిరువ్యాపారాలు చేసుకుంటున్న ప్రజలు చేతి వృత్తిదారులు, ప్రజలు దోమలు, దుర్వాసనలతో సహవాసం చేయాల్సి వస్తుందని వాపోతున్నారు. నిత్యం రద్దీగా ఉండే ఆ ప్రాంతంలో నీరు నిల్వ లేకుండా చూడాలని, అట్టి నీరును తొలగించే ప్రయత్నం పంచాయతీ సిబ్బంది చేయాలని అక్కడ ప్రజలు కోరుతున్నారు. ఇటీవల కాలంలో డ్రైనేజీ ద్వారా వస్తున్న నీరు నిల్వ ఎక్కువగా ఉండడంతో దుర్వాసన వెదజల్లుతుందని గత్యంతరం లేని పరిస్థితుల్లో కుటుంబపోషణ కోసం చిన్న చిన్న వ్యాపారాలు, కులవృత్తి పనులు చేసుకుంటూ జీవనం సాగించాల్సి వస్తుందని వాపోతున్నారు. లక్ష్మీనగరం గ్రామపంచాయతీ, ములకపాడు గ్రామపంచాయతీ సిబ్బంది ప్రజలు ఎదుర్కొంటున్న ఈ సమస్యలకు పరిష్కారం చూపాల్సిందిగా వేడుకుంటున్నారు. వర్షాకాలంలో వాళ్ళ పరిస్థితి మరింత దారుణంగా ఉంది. మురికి నీళ్ళు, వ్యర్థాలతో ఆ ప్రాంతంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉంటూ వాటితోనే సహవాసం చేయాల్సిన పరిస్థితి నెలకొందని అంటున్నారు. జ్వరాల భారిన పడితే వేలాది రూపాయలు ఖర్చు పెట్టాల్సి వస్తుందని లభోధిభోమంటున్నారు. ఏది ఏమైనా బ్రతుకుదెరువు కోసం చిన్న చిన్న వ్యాపారులు, కులవృత్తులు చేసుకుంటున్న వారి సమస్యను అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని ముక్తకంఠంతో వేడుకుంటున్నారు.



# ఆలోచింపజేసిన సంఘం శరణం గచ్ఛామి నాటకం

**అబ్బురపరిచిన నృత్య రూపకాలు**

*ఖమ్మం కల్చరల్ నవంబర్ 20 ప్రభాతవార్త*

అంబేద్కర్ జీవిత గాథ పై రూపొందించిన చారిత్రాత్మక మైన సంఘం శరణం గచ్ఛామి నాటకం ప్రేక్షకులను ఆలోచింపజేసింది. బుధవారం రాత్రి ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో అభ్యుదయ ఆశ అకాడమీ హైదరాబాద్ కళాకారులు ప్రదర్శించిన ఈ నాటకం అడుగడుగునా ఆలోచింపజేసే గీతాలతో నృత్యాలతో అబ్బురపరిచింది అంబేద్కర్ పుట్టుక విద్యాభ్యాసం సామాజికంగా సమస్యలను తదితర ఘట్టాలతో ఆయన ఎదుర్కొన్న అణిచివేతను కండ్ల కు కట్టినట్టుగా చూపించారు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సెట్టింగులతో ఆధ్యాంతం నాటకం ఆకట్టుకుంది. మరుపురాని ఆయన జీవిత గాథను కళాకారులు దృశ్యకరించారు నవభారత నిర్మాణాన్ని ఆయన



కలగన్న భారతాన్ని ఆయనే వచ్చి ఆవిష్కరించినట్లుగా ప్రేక్షకుల ముందు సమర్పణ చేశారు. అంబేద్కర్ అంటే కేవలం రాజ్యాంగ నిర్మాత రిజర్వేషన్ల ప్రభాత అన్నట్లుగా చేస్తున్న ప్రచారం ఒకటే కాదు ఆయన దేశాన్ని చేసిన జాతికి చేసిన ప్రతి విషయాన్ని తడుము తూ ఆద్యంతం సబికులను ఆశ్చర్య పరిచింది. సినిమా చిత్రీకరణ సెట్టింగులు సంగీత రూపకాలు ప్రేక్షకులను రందింపజేశాయి. తొలుతఅంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి సంఘం శరణం గచ్ఛామి నృత్యరూపకాన్ని ప్రారంభించారు.మన ఖమ్మం నివాసి నంది అవార్డు గ్రహీత కే దేవేంద్ర రచించిన అంబేద్కర్ జీవిత చరిత్రను సంఘం శరణం గచ్ఛామి పేరుతో దేశవ్యాప్తంగా 700 ప్రదర్శనలు ప్రదర్శించి చరిత్ర సృష్టించు నాలుగు భాషల్లో భారతదేశం మొత్తంగా విస్తృతంగా అంబేద్కర్ను ఆవిష్కరిస్తూ ఇది మూడోసారి మన ఖమ్మం లో ప్రదర్శించడం విశేషం. ఈ కార్యక్రమంలో ఎంఎస్ గోపీనాథ్, డాక్టర్ జగదీష్, క్లైమేట్, బాబు రత్నాకర్, డాక్టర్ స్వర్ణకుమారి ,కందుల ఉపేందర్, కనకయ్య, ఎల్లయ్య, బందెల నాగలక్ష్మి, ముత్తమాల ప్రసాద్, నందిపాటి మనోహర్ ,ఎస్ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# మాలల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలని వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*

ఈ నెల23వ తేదీన నల్లగొండలోని జూలకంటి ఇంద్రరెడ్డి ఫంక్షన్ హాల్ లో జరిగే మాల మాల ఉద్యోగస్తుల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలని బుధవారం భద్రాచలం అశోక్ నగర్ కాలనీలో వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షులు సినిగిరి చిట్టిబాబు అధ్యక్షతన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు దాసరి శేఖర్ మాట్లాడుతూ .. కేవలం మాల మాదిగల మధ్య చిచ్చు అగ్రకులాలు పెడుతూనే ఉన్నారని ఓటు



బ్యాంకు రాజకీయాల కోసమే దళితులను వాడుకుంటున్నారని బిజెపి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సుప్రీంకోర్టు జడ్జిలు కూడా సుప్రీంకోర్టు జడ్జిలు కూడా భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తగూడెం జిల్లాలో ఉన్న మాల మాల ఉద్యోగస్తులందరూ మాల విద్యార్థులు మాల నాయకులు అంబేద్కర్ అభిమానులు అందరూ కూడా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వరక సువార్త, ఎర్రబోతు చిన్న రమణ,చింతల సీతారత్నం, ఎడ్ల స్వాతి,ఎడ్ల వెంకట కుమారి, గడిపల్లి రాజేశ్వరి, సిద్ధి దేవరాజ్, లక్ష్మి, విమల, పావని, ఎడ్ల రమేష్, భార్గవి భరత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హౌసింగ్ సొసైటీ సభ్యత్వ నమోదు

**సీనియారిటీ ప్రాధాన్యతతో జర్నలిస్టులకు సభ్యత్వాలు**

**జర్నలిస్టులు ఐక్యమత్యంతో ఇండ్ల స్థలాలు పొందాలి**

**సభ్యత్వాలతో ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో జర్నలిస్టుల కోలాహాలం**





**ఖమ్మం ప్రత్యేక ప్రతినిధి, నవంబర్ 20 : ప్రభాతవార్త**

ఇళ్ల స్థలాల కోసం గగత రెండు దశాబ్దాల కాలంగా ఎదురుచూస్తున్న ఖమ్మం జర్నలిస్టులకు స్తంభాద్రి జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్, ఖమ్మం తీపికబురు అందించింది. బుధవారం ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సీనియారిటీ ప్రాధాన్యతతో జర్నలిస్టులకు హౌసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా హౌసింగ్ సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు కనకం సైదులు, బొల్లం శ్రీనివాస్‌లు మాట్లాడుతూ... స్తంభాద్రి జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ ఖమ్మం నియమ నిబంధనల మేరకు వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రస్తుత అక్రిడిటేషన్‌తో పాటు గత సీనియారిటీని పరిగణలోకి తీసుకుంటామని అన్నారు. జర్నలిస్టులు ఐక్యమత్యంతో త్వరగా ఇళ్ల స్థలాలు పొందాలని జర్నలిస్ట్ యూనియన్లు అభిప్రాయబడ్డాయి. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే(ఐజేయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోల రాంనారాయణ, టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, టీయూడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు పల్లా కొండలరావు, టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లులు మాట్లాడుతూ... జర్నలిస్టులు తమ హక్కుల కోసం ఐక్యమత్యంతో పోరాడితేనే సమస్య త్వరగా పరిష్కారం అవుతుందన్నారు. ఇళ్ల స్థలాల విషయంలో హౌసింగ్ సొసైటీకి తమ సంపూర్ణ సహకారం అందిస్తామని ప్రకటించారు. జర్నలిస్టులు ఎవ్వరూ అపోహలకు పోవద్దని, హౌసింగ్ సొసైటీ నియమ నిబంధనలననుసరించి అర్హత కలిగిన ప్రతి వర్కింగ్ జర్నలిస్టుకు న్యాయం జరుగుతుందని అన్నారు. సోషల్ మీడియా వేదికగా జరిగే దుష్ప్రచారాలను నమ్మొద్దని, జర్నలిస్టులు విజ్ఞతతో ఆలోచించి ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ సొసైటీ సభ్యులు ఏనుగు వెంకటేశ్వరరావు, వెన్నబోయిన సాంబశివరావు, మైసా పాపారావు, బత్తుల వాసు, ఆలస్యం అప్పారావు, మాటేటి వేణుగోపాల్, నర్వనేని వెంకట్రావు, నలజాల వెంకట్రావు, చిర్రా రవి, సత్తుపాటి రామయ్య, సీనియర్ జర్నలిస్టులు, యూనియన్ నాయకులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాధపాలెం, కల్లరల్, ఖమ్మం రూరల్



## పదోన్నతి పొందిన పోలీసులకు అభినందనలు

**క్రైమ్ ఖమ్మం నవంబర్20 ప్రభాతవార్త :**

ఖమ్మం కమిషనరేట్ పరిధిలోని హెడ్ కానిస్టేబుళులు ఐదుగురుపదోన్నతి పొంది ఏఎస్ఐలుగా బాధ్యతలు స్వీకరించారు. వారందరూ బుధవారం జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్తును మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తీసుకున్నారు. పదోన్నతి పొందిన వారిలో ఎస్.కె నూరుద్దీన్ కే నాగేశ్వరావు బి వి ఆర్ రాజు ఐ చిన్నారావు ఎన్ శ్రీనివాసరావులు కమిషనర్ కు పూల మొక్కను అందజేశారు.

## తెలంగాణ మల్టీ జోన్ ఐజి ఖమ్మం రాక

**క్రైమ్ ఖమ్మం నవంబర్ 20 ప్రభాతవార్త :**

తెలంగాణ మల్టీ జోన్ వన్ ఐ జి పి ఎస్ చంద్రశేఖర్ రెడ్డి గురువారం ఖమ్మం రానున్నారు,, పోలీస్ హెడ్ క్వార్టరస్ ఫరేడులోని పోలీస్ శిక్షణ కేంద్రంలో శిక్షణ కానిస్టేబుల్ పాసింగ్ అవుట్ పరేడ్ ఏర్పాట్లు చేశారు ఉదయం ఎనిమిదిన్నర గంటలకు జరుగుతుందని జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు.

## స్పెషల్ డ్రైవ్‌లో ట్రాఫిక్ జరిమానాలు

**క్రైమ్ ఖమ్మం నవంబర్ 20 ప్రభాతవార్త :**



నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ బుల్లెట్ వాహనాలు నడుపుతున్న 30 మందిని గుర్తించి స్పెషల్ డ్రైవ్ లో బుధవారం ట్రాఫిక్ జరిమానాలు విధించారు, జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ ద ఆదేశాల పురస్కరించుకొని బుల్లెట్ వాహనాలు కు అమర్చిన పొగ గొట్టాలను తొలగించి రెండో రోజు నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ లో జరిమానాలు వేశారు, దీనిలో భాగంగా 30 మోడీ ఫైడేవాహనాలను ట్రాఫిక్ లో ఆక్కడకక్కడే ఒక్కొక్క వాహనదారుడు కి రూ1000 చొప్పున జరిమాణాలువిధించామని నగర ట్రాఫిక్ ఎం మోహన్ బాబు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్ఐ సాంబశివరావు ఎస్సైలు రాము వెంకన్న సాగర్ రవి పాల్గొన్నారు

## సర్వే సామాగ్రిని పరిశీలించిన కమిషనర్

**ఖమ్మం కార్పొరేషన్ నవంబర్ 20 ప్రభాతవార్త**



మున్సిపల్ కమిషనర్ బుధవారం మున్సిపల్ కార్యాలయంలో సర్వే కోసం ఏర్పాటు చేసినటువంటి మెటీరియల్ ఎలా డిస్టిబూట్ చేస్తున్నారు, ఇప్పటిదాకా ఎన్ని స్టిక్కర్స్ డిస్ట్రిబ్యూట్ చేశారు అని వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇంకా మన దగ్గర ఎంత స్టాక్ ఉంది సర్వే కోసం ఎన్ని ఫామ్స్ తీసుకొచ్చారు ఎనమరేటర్స్ కి రోజుకి ఎన్ని ఫోమ్స్ ఇస్తున్నారు అనేది పరిశీలించడం జరిగినది ఫోమ్స్ ఇస్తున్నది రికార్డ్ చేయడానికి రిజిస్టర్స్ మెయింటైన్ చేస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకోవడం జరిగింది, మెయింటైన్ చేస్తున్నటువంటి రిజిస్టర్స్ నీ పరిశీలించడం జరిగినది .. మనకు వచ్చినటువంటి ఫాన్స్ ని ఎక్కడ నిరుపయోగంగా పడేయకుండా పామ్స్ నీ అన్నిటిని జాగ్రత్తగా ఉపయోగించుకోవాలని అధికారులను ఆదేశించడం జరిగినది.



## యస్.బి.ఐ.టి.లో ప్రారంభమైన హనీవెల్ యూత్ ఎంపవర్మెంట్ ప్రోగ్రాం

**ఖమ్మం విద్యా విభాగం నవంబర్ 20, ప్రభాత వార్త:**

ఆర్టిఫీషియల్ ఇంటెలిజన్స్ మరియు జనరేటివ్ ఏ.ఐ.లు ప్రపంచాన్ని శాసిస్తున్నాయని, వాటిపై విద్యార్థులు పూర్తి అవగాహన కలిగి ఉండటం అవసరమని యస్.బి.ఐ.టి. కళాశాల చైర్మన్ జి. కృష్ణ తెలిపారు. బుధవారం ఐ.సి.టి. అకాడమీ , హానీవెల్ సంయుక్తంగ నిర్వహించే 15 రోజుల యూత్ ఎంపవర్మెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కృష్ణ విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తూ, ప్రపంచ పోకడలకు అనుగుణంగా విద్యార్థులు ఆధునిక కోర్సులపై పట్టు సంపాధించాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా జి. ధాత్రి ప్రిన్సివల్ డా జి. రాజ్ కుమార్ ఐ.సి.టి. అకాడమీ స్టేట్ హెడ్ గోపాల్, రిలేషన్ షిప్ మేనేజర్ షేక్ గౌస్ పాషా, ప్రాజెక్ట్ కోఆర్డినేట్ బి. దిలీప్, అకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, ఎ.వి.వి. శివ ప్రసాద్, గుండాల ప్రవీణ్ కుమార్, రవీంద్రబాబు, శ్రీనివాసరావు, టి.పి.ఒ. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కెరియర్ అవకాశాలపై అవగాహన కలిగి ఉండాలి

**జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి**

**శాంతినగర్ ఎ.ఎస్.ఆర్. కళాశాలలో కెరియర్ అవగాహన సదస్సులో పాల్గొన్న జిల్లా ఉపాధి అధికారిణి**



**ఖమ్మం,నవంబర్ 20, ప్రభాతవార్త**

విద్యార్థులు ఇంటర్ పూర్తి చేసుకున్న తర్వాత తమకు ఉన్న వివిధ కెరియర్ అవకాశాల పట్ల అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి సూచించారు.బుధవారం జిల్లా ఉపాధి అధికారిణి, శాంతినగర్ ఎ.ఎస్.ఆర్. జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్యార్థులకు నిర్వహించిన ఉపాధి అవకాశాల అవగాహన సదస్సులో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఉపాధి అధికారిణి, మాట్లాడుతూ ఇంటర్ ద్వితీయ సంవత్సరం పూర్తి చేసిన తరువాత వివిధ రంగాలలో ఎంచుకోవాల్సిన ఉపాధి మార్గాల గురించి వివరించారు. ఇందులో భాగంగా వివిధ పోటీ పరీక్షలు స్టాఫ్ సెలక్షన్ కమిటీ, సివిల్స్ పరీక్షలు, ఐబిపిఎస్, రైల్వే రిక్రూట్మెంట్ బోర్డ్, ఎన్.డి.ఎ, ఎస్.ఎస్.బి. గురించి విద్యార్థులకి వివరించారు. భవిష్యత్తులో ఏ రంగాన్ని ఎంచుకోవాలన్న ముందుగా ఇంటర్ పాఠ్యాంశాలపై పట్టు సాధించాలని, అకడమిక్ లో విద్యార్థుల ంతా బలమైన పునాది ఏర్పాటు చేసుకో వాలని అన్నారు. విద్యార్థులంతా ప్రస్తుత సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, డిజిటల్ ప్రపంచానికి బానిసలై పుస్తక పరిజ్ఞానానికి దూరం కావద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎ.ఎస్.ఆర్. కళాశాల ప్రిన్సిపాల్ గోవింద రావు, ఇంగ్లీష్ ఫ్యాకల్టీ ఉష, లెక్చరర్స్, తదితరులు పాల్గొన్నారు.

## మహారాష్ట్రలో కాంగ్రెస్ విజయం ఖాయం

**జిల్లా కాంగ్రెస్ నాయకులు ముస్తఫా**



**ఖమ్మం కార్పొరేషన్ నవంబర్ 20 ప్రభాత వార్త**

మహారాష్ట్రలో బుధవారం జరిగిన ఎన్నికల్లో నడువలేని ఓటర్లను సైతం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముస్తఫా పోలింగ్ కేంద్రాలకు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ముస్తఫా మాట్లాడుతూ.. మహారాష్ట్ర ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన ఆశాభం వ్యక్తం చేశారు. 2029 ఎన్నికల్లో కేంద్రంలో పగ్గాలు చేపట్టడం ఖాయమన్నారు.




# విజయపతాకం ఎగురవేయాలి

**- కోలిండియా స్థాయిలో సింగరేణికి కీర్తిప్రతిష్టలు తేవాలి**

**- మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్**

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్20 :*

సింగరేణి ఉద్యోగక్రీడాకారులు క్రీడానైపుణ్యతతో విజయపతాకం ఎగురవేయాలని మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ అన్నారు. ఆయన బుధవారం మణుగూరు ఏరియా పీవీకాలనీ భద్రాద్రిస్టేడియం నందు సింగరేణి కాలరీస్ డబ్ల్యూపీఎస్ అండ్ జీఏ ఆధ్వర్యంలో నిర్వహించిన కంపెనీ లెవెల్ హాకీ టోర్నమెంట్ పోటీల ముగింపు కార్యక్రమంలో పాల్గొని




మాట్లాడారు. కోలిండియాస్థాయిలో సింగరేణికి కీర్తిప్రతిష్టలు తేవాలన్నారు. ప్రతిఒక్కరు ప్రతిరోజు యోగా, ధ్యానం, క్రీడల కొరకు కొంత సమయాన్ని కేటాయించడం ఎంతో శ్రేయస్సుకరమన్నారు. సింగరేణి సంస్థ యాజమాన్యం ఉద్యోగక్రీడాకారులను ఎంతగానో ప్రోత్సహిస్తుందన్నారు. ఈ క్రీడాపోటీలను విజయవంతం చేయడంలో కీలకపాత్ర పోషించిన ఏరియా కార్యనిర్వాహణ కమిటీ సభ్యులకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. తొలుత టోర్నమెంటులో విజేతలుగా నిలిచిన జట్లకు, క్రీడానైపుణ్యతతో వ్యక్తిగతంగా అత్యుత్తమ ప్రతిభచూపిన క్రీడాకారు లకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు వై.రాంగోపాల్, వి.కృష్ణంరాజు, డీవైపీఎం పిబీ.అవినాష్, స్పోర్ట్స్ సూపర్వైజర్ పాసినెట్, అసిస్టెంట్ స్పోర్ట్స్ సూపర్వైజర్ జాన్‌వెస్లీ, అశోక్, శ్రీనివాస్, రమేష్, కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వెలగపల్లి జాన్‌కు సన్మానం

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్20 :*



సింగరేణి కోల్‌మైన్స్ కాంట్రాక్టు అండ్ ఔట్‌సోర్సింగ్ లేబర్ యూనియన్(ఐఎన్‌టీయూసీ) మణుగూరు ఏరియా అధ్యక్షులు వెలగపల్లి జాన్‌ను ఏరియా ఐఎన్‌టీయూసీ కార్మికులు ఘనంగా సన్మానించారు. మణుగూరు ఏరియా పీవీకాలనీ గోల్డెన్‌ఫంక్షన్‌హాలు నందు బుధవారం పీకేఓసీ-2 ఐఎన్‌టీయూసీ కార్మికులు, నాయకులు జాన్‌ను శాలువా, పుష్పగుచ్ఛాలతో సన్మానించారు. ఇటీవల నూతనంగా సింగరేణి కోల్‌మైన్స్ కాంట్రాక్టు అండ్ ఔట్‌సోర్సింగ్ లేబర్ యూనియన్ (ఐఎన్‌టీయూసీ) మణుగూరు ఏరియా అధ్యక్షులుగా జాన్ ఎన్నికైన సందర్భంగా సన్మానోత్సవం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాంశెట్టి కృష్ణశ్వేతన్, కోడి శివకుమార్, జీవరత్నం, బోగా రాజలింగు, బాణుచందర్, గణేష్, మహేందర్, శ్రీధర్, శ్రీనివాస్, చక్రపాణి, భరత్, అనిల్, శ్రావణ్, వినయ్, తిరుపతి పాల్గొన్నారు.

## బ్రైట్‌మైండ్స్‌లో సైన్స్‌డే

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్20 :*



మణుగూరు పట్టణంలోని బ్రైట్‌మైండ్స్ ప్లేస్కూలు నందు బుధవారం సైన్స్‌డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ రాంబాబు మాట్లాడుతూ.. విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకు సైన్స్‌డే నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్రసర్వేలో తప్పులు లేకుండా చూడాలి

**- మణుగూరు ఏఈవో కొమరం లక్ష్మణరావు**

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్20 :*

సమగ్ర ఇంటింటి సర్వేలో తప్పులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మణుగూరు మండల ఏఈవో కొమరం లక్ష్మణరావు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు మున్సిపాలిటీలోని శేషగిరినగర్, చేపలమార్కెట్, శివలింగాపురం గ్రామాల్లో సమగ్ర ఇంటింటి సర్వేను పరిశీలించారు. సర్వే చేస్తున్న ఎన్యూమరేటర్లు ఇంటి యజమానులతో మాట్లాడడంతో పాటు అన్నివివరాలను సరిగ్గా నమోదు చేసుకోవాలన్నారు. పత్రాలపై తప్పులు లేకుండా చూసుకోవాలని ఆయన సూచించారు. సర్వే సమగ్రంగా పక్కాగా చేస్తున్నట్లు ఆయన తెలిపారు.



## ప్రతిగ్రామంలో ఎర్రజెండా ఎగురవేయాలి

**- సీపీఐ రాష్ట్రకార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యాచారి**

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్20 :*



ప్రతిగ్రామంలో సీపీఐ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా ఎర్రజెండా ఎగురవేయాలని సీపీఐ రాష్ట్రకార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యాచారి అన్నారు. ఆయన బుధవారం మద్దులగూడెం గ్రామంలో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పార్టీ పుట్టి వందసంవత్సరాలు అవుతున్న సందర్భంగా గ్రామగ్రామాన సీపీఐ ఉత్సవాలను నిర్వహిస్తుందని ఈ ఉత్సవాల్లో పెద్దఎత్తున కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. యువత రాజకీయాల్లోకి రావాలని, వారు వచ్చినప్పుడే పార్టీ బలంగా ఉంటుందన్నారు. మణుగూరు మండల, పట్టణ కార్యదర్శులు జంగం మోహన్‌రావు, దుర్గాల సుధాకర్, కొత్తపల్లి సీతారాములు, కనితి సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, ఆదర్ల రాములు, కారం దుర్గ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 22న లయన్స్ వనభోజన మహోత్సవం

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్20 :*

ఈ నెల 22న లయన్స్‌క్లబ్ ఆఫ్ మణుగూరు వనభోజన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు లయన్స్‌క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ పిల్లారిశెట్టి హరిబాబు, మణుగూరు ప్రెసిడెంట్ ఎన్.సత్యప్రకాష్ బుధవారం తెలిపారు. మణుగూరు రథంగుట్ట వెన్నెల జలపాతం వద్ద వనభోజన కార్యక్రమాన్ని ఏర్పాటుచేయనున్నట్లు మణుగూరు లయన్స్‌క్లబ్ సభ్యులు తమ కుటుంబసభ్యులతో హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.

## నేడు చెకుముఖి ట్యాలెంట్‌టెస్ట్

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్20 :*

ఈ నెల 21న మణుగూరు జడ్పీ కోఎడ్యుకేషన్ హైస్కూలు నందు జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండలస్థాయి చెకుముఖి ట్యాలెంట్‌టెస్ట్ నిర్వహించనున్నట్లు మణుగూరు మండల జనవిజ్ఞాన వేదిక కన్వీనర్, యూటీఎఫ్ మండల కార్యదర్శి షేక్‌మీరాహుస్సేన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల (తెలుగు, ఇంగ్లీషు మీడియం) విద్యార్థులకు పాఠశాలస్థాయిలో నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన 8, 9, 10 తరగతుల విద్యార్థులకు 21న మండలస్థాయి పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులను జిల్లాస్థాయిలో కొత్తగూడెంలో నిర్వహించనున్న పోటీలకు పంపనున్నట్లు తెలిపారు.

## మనుబోతుల గూడెం గ్రామస్తుల శ్రమదానం

*అశ్వాపురం, నవంబర్ 20, ప్రభాతవార్త*



గత రెండు మాసాల క్రితం కురిసిన భారీ వర్షాలకు మండల పరిధిలోని మారుమూల గిరిజన గ్రామం మనుబోతులగూడెం రహదారి గుంతల మయంగా ఏర్పడి, చెట్లు పెరిగి దారి కనబడకుండా తయారైంది. ఎవరో వస్తారని, ఏదో చేస్తారని ఎదురు చూడకుండా, తారు రోడ్డు, గ్రావెల్ రోడ్డు లేక కాలిబాట మార్గంలో ఉండే సాధారణ సరి చేసుకునేందుకు గ్రామస్తులంతా ఏకమై, పిచ్చి చెట్లను తొలగించి, గుంతలను పూడ్చి చదును చేశారు. గ్రామస్తులు ఇంటికి ఒకరు చొప్పున స్వచ్ఛందంగా వచ్చి శ్రమదానం చేసి వర్షాలకు కొట్టుకుపోయిన రోడ్డు పనులను బాగు చేసుకున్నారు. రోడ్డుకి ఇరువైపులా ఉన్న చెత్తను తొలగించారు. గ్రామస్తుల ఐక్యత, శ్రమదానం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## పాతరెడ్డిపాలెంలో పశు వైద్య శిబిరం

*ప్రభాతవార్త పినపాక నవంబర్ 20.*



మండల పరిధిలోని పాతరెడ్డిపాలెం గ్రామంలో పశువైద్యాధికారుల ఆధ్వర్యంలో బుధవారం పశు వైద్య శిబిరం నిర్వహించారు. పశువుల గర్భకోశ వ్యాధులకు సంబంధించి వైద్యురాలు ఉజ్వల రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం దూడలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కరకగూడెం వైద్యాధికారిని వాసంతి, సూపెర్వైజర్ బి లక్ష్మణ్,ఎల్ ఎస్ ఏ రామ్మోహన్, గోపాలమిత్రులు తాతినేని గోపాలకృష్ణ,సుమన్, ప్రతాప్, స్థానిక రైతులు పాల్గొన్నారు.

## యువత క్రీడల్లో రాణించాలి

**సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరావు.**

*ప్రభాతవార్త పినపాక నవంబర్ 20.*



యువత క్రీడలలో రాణించాలని ఇ బయ్యారం సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు సూచించారు.మండల పరిధిలో గల వలస ఆదివాసి గ్రామాలైె నమద్దులగూడెం, తిర్లాపురం గ్రామంలోని ఆదివాసి యువకులకు వాలీబాల్ కిట్లను బుధవారం ఇ బయ్యారం సబ్ ఇన్స్పెక్టర్ రాజకుమార్ తో కలిసి అందజేశారు. అనంతరం సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఆదివాసి యువత చెడు వ్యసనాల వైపు మనసు వెళ్లకుండా క్రీడలు పై ఆసక్తి పెంచుకొని రాణించాలన్నారు. సమాజంలో మంచి పౌరులుగా ఉంటూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులకు దూరంగా ఉండాలని సూచించారు.ఆదివాసి గ్రామాలోని ప్రజలు తమ పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించి మంచి పౌరులుగా తీర్చిదిద్దాలని, అదేవిధంగా ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాలను అందిపుచ్చుకొని అభివృద్ధి వైపు ప్రయాణం చేయాలని సూచించారు. కార్యక్రమంలో సిబ్బంది,ఆదివాసి యువత పాల్గొన్నారు.

# సైబర్‌నేరాలపై జాగ్రత్తగా ఉండాలి



*ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:* సైబర్ నేరాలపై వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని సైబర్‌నేరాలు రోజరోజుకు పెరిగిపోతున్నాయని వాటిని అరికట్టేందుకు అందరూ అవగాహన పెంచుకోవాలని ఛీఫ్‌మేనేజర్ ఆపరేషన్ ఆర్‌బీవో కొత్తగూడెం ఏజాజ్‌ఖాన్, ఇల్లెందు ఎస్‌బీఐ శాఖ మేనేజర్ డీసీఎస్ ప్రధాన్ అన్నారు. బుధవారం ఇల్లెందు ఎస్‌బీఐలో సీనియర్ సిటిజన్స్‌కు సైబర్ నేరాలు జరుగుతున్న విషయాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఎస్‌బీఐ వినియోగదారులు తమకు వచ్చ ఫోన్ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని బ్యాక్ అకౌంట్ నెంబర్, యూపీఐ,పాస్‌వర్డ్ నెంబర్లను ఎవ్వరికీ చెప్పవద్దని సూచించారు. ఫోన్‌లకు వచ్చే లింక్‌లను, ఎస్ఎంఎస్‌ల లింక్‌ను పొరపాటున కూడా ఓపెన్ చేయవద్దని తెలిపారు. మీ నెంబర్ నుంచి అత్యధికంగా లావాదేవీలు జరుగుతున్నాయని ట్రాయ్ నుంచి ఫోన్ చేస్తున్నామని మీ ఫోన్ సేవలునిలిపివేయబడుతాయంటూ పోలీస్ నిఘా విభాగం అంటూ బయపెడుతున్నారని వాటికి ఏమాత్రం బయపడవద్దని అన్నారు. ఆన్‌లైన్ ద్వారా మీరు చేసే కొనుగోళ్ల విషయంలో సైతం మోసాలు జరుగుతున్నాయని అప్రమత్తంగా ఉండాలన్నారు. మీకు వచ్చే ఫోన్ కాల్స్‌కు సంబందించి పోలీస్ అధికారిగా డీపీతో ఫోన్ చేస్తున్నారని మీ వివరాలు చెప్పాలంటూ బెదిరించినప్పటికీ ఎవ్వరూ షేర్ చేయవద్దని తెలిపారు. పొరపాటున డబ్బులు బదిలీ చేయబడినవని, కేవైసీ గడువు ముగిసిందంటూ అనేక రకాలుగా మోసగాళ్లు ఫోన్‌లు, లేదా మెసేజ్‌ల రూపంలో మోసం చేసేందుకు యత్నిస్తున్నారని చాలామంది ఈ మోసాలకు తెలియక మోసపోయారని అన్నారు. ముఖ్యంగా ఫించన్‌దారులు ఈ విషయాలై అప్రమత్తంగా ఉండాలని ఎవ్వరికీ యూపిఐ, పాస్‌వర్డ్‌లను చెప్పవద్దని,ఏటీఎంల వద్ద డబ్బులు డ్రా చేసే సమయంలో సైతం అప్రమత్తంగా ఉండాలన్నారు. వీలైనంత వరకు ఫించన్‌దారులు క్రెడిట్ కార్డులను వినియోగించకుండా ఉంటే మంచిదన్నారు. షాపింగ్ మాల్స్ ఇతరత్రా విషయాలలో మీ కార్డ్స్ ఇచ్చి పాస్‌వర్డ్స్‌ను చెప్పవద్దని అన్నారు. వినియోగదారులు చెల్లించే పన్నులను సైతం తిరిగి చెల్లిస్తామని వివరాలను చెప్పాలంటూ మోసం చేస్తూన్నారని జాగ్రత్తగా ఉండాలన్నారు. దేశంలో రోజురోజుకు సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయని ఎవ్వరికైనా రాంగ్ కాల్స్, మెసేజ్‌లు వస్తే వెంటనే బ్యాంకుకు వచ్చి సంప్రదించాలని, మోసాల పట్ల అందరితో సంప్రదింపులు జరపాలన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## మత్తు పదార్థాల జోలికి వెళ్లొద్దు:డి.ఎస్.పి చంద్రబాను




*ఇల్లందు, నవంబర్ 20, ప్రభాతవార్త:* యువత మత్తు పదార్థాల జోలికి వెళ్లి తమ అమూల్యమైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దని ఇల్లందు డిఎస్పి చంద్రబాను, సీఐ బత్తుల సత్యనారాయణ హెచ్చరించారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఎన్ఎస్ఎస్ విభాగం, ఇల్లందు పోలీస్ ఆధ్వర్యంలో బుధవారం డ్రగ్స్ నియంత్రణపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత గంజాయి, కోకైన్ వంటి మత్తు పదార్థాలను వాడుతూ బలవుతున్నారన్నారు. 20 నుండి 35 సంవత్సరాల వయస్సు లోపు యువత, విద్యార్థులు వాటిని వాడడం దారుణం అన్నారు. మత్తు పదార్థాలు వాడడం వల్ల నేరుగా మెదడుపై ప్రభావం చూపి స్పృహను కోల్పోతారన్నారు. దీని మూలంగా దొంగతనాలకు, పలు వ్యసనాలకు బానిసలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యువతకు మంచి భవిష్యత్తు ఉన్నదని, దాన్ని కోల్పోవద్దని సూచించారు. డ్రగ్స్ ఎవరైనా అమ్మినా, కొన్నా పోలీసులకు సమాచారం ఇవ్వాలని, వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు. అంతకు ముందు పట్టణంలో ర్యాలీ నిర్వహించి జగదాంబ సెంటర్లో మానవహారం చేపట్టి, డ్రగ్స్ సేవించనని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ టి. లక్ష్మణరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ తోర్తి జాన్, ప్రోగ్రాం ఆఫీసర్ విలియం ప్రసాద్, లైబ్రేరియన్ కలాం ప్రసాద్, అధ్యాపకులు రఘు, పోలీస్ సిబ్బంది శ్రీనివాస్, రవి, నాగేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు ఉన్నారు.

## శ్మశానవాటిక బ్రిడ్జి పనులును త్వరగా పూర్తి చేయాలి



*ఇల్లెందు, ప్రభాతవార్త:* పట్టణంలోని ఇల్లెందులపాడు కాళీమాత ఆలయం వెనుకాలగల శ్మశాన వాటికకు వెళ్లేమార్గంలో నూతనంగా నిర్మిస్తున్న ఐరన్ బ్రిడ్జి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఇల్లెందు మున్సిపల్ ఛైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు గుత్తేదారులను ఆదేశించారు. బుదవారం బ్రిడ్జి నిర్మాణ పనులను ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో శ్మశాన వాటికకు వెళ్లే మార్గంలోని పాత వంతెన కొట్టుకు పోవడంతో ఆ ప్రాంత ప్రజలు అంత్యక్రియలకు ఎంతో ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలసుకున్నామన్నారు. ఈ క్రమంలో వంతెన నిర్మాణం కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నిర్మాణానికి అనుమతులు వచ్చినప్పటికీ మంజూరైన వంతెన టెండర్ పూర్తయ్యేంత వరకు తాత్కాలిక వంతెన నిర్మాణంకై సింగరేణి జీఎంను కలిసి పరిస్థితిని వివరించామన్నారు. స్పందించిన జీఎం వంతెన నిర్మాణానికి సంస్థ తరుపున ఇనుమును అందజేస్తామనండంతో నిర్మించేందుకు మున్సిపల్ నిధులతో నిర్మాణం చేపట్టేందుకు తీర్మాణం చేసి పనులను ప్రారంభించామన్నారు. వంతెన నిర్మాణ పనులు కొనసాగుతన్న తరుణంలో పనులను పర్యవేక్షించి త్వరితగతిన పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకీ తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈ మురళి, వర్క్ ఇన్స్‌పెక్టర్ నరసింహారావు పాల్గొన్నారు.

## ఏరియాలో వివిధ ఖాళీల భర్తీకి పరీక్షలు



*ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:* సింగరేణి ఇల్లెందు ఏరియాలో షాంప్లింగ్-3, డంప్‌మెన్, ట్రిప్‌మెన్-3 ఖాళీలకు దరఖాస్తు చేసుకున్న ఉద్యోగులకు బుధవారం ఏరియా ఎంవీటీసీలో రాత, ప్రాక్టికల్స్ పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా పరీక్షల కమిటీ సభ్యులు ఎస్వోటూ జీఎం బొల్లం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఈ పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ షాంప్లింగ్, డంప్‌మెన్, ట్రిప్‌మెన్ పోస్టులకై నోటిఫికేషన్ ఇచ్చామని దరఖాస్తు చేసుకున్న వారికి రాత, ప్రాక్టికల్ పరీక్షలను నిర్వహించినట్లు తెలిపారు. ఈ పరీక్షలను కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో పారదర్శకంగా నిర్వహించామన్నారు. పరీక్షల నిర్వహణలో ఏజీఎం(ఐఇ)గిరిధర్‌రావు, డీజీఎం పర్సనల్ జీవి మోహన్‌రావు, ఎంవీటీసీ మేనేజర్ అంజిరెడ్డి క్వాలటీ మేనేజర్ రాందాస్, క్లర్క్ మౌనిక పాల్గొన్నారు

## 21న అంబేద్కర్ జీవిత చరిత్రపై ప్రత్యేక కార్యక్రమం

*ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:*



ఈ నెల 21వ తేదీన అంబేద్కర్ జీవిత చరిత్ర, ఆశయాలు, లక్ష్యాలపై కళారూపం..సంఘం శరణం గచ్ఛామి కార్యక్రమాన్ని కృష్ణయ్య అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఏరియా జీఎం జాన్ ఆనంద్, ఓఎస్‌డి కృష్ణయ్య తెలిపారు. శుక్రవారం సాయంత్రం 6.30గంటలకు సింగరేణి పాఠశాల క్రీడామైదానంలో నిర్వహించనున్నట్లు ఈ కార్యక్రమానికి సింగరేణి కటుంబ సభ్యులు, పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## అయ్యప్పలకు అన్నప్రసాదం ప్రారంభం

*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:*



ఇల్లెందు పట్టణంలోని జేకే కార్మికవాడలో గల శ్రీ హరిహర క్షేత్రం అయ్యప్ప ఆలయంలో అయ్యప్ప మాలదారులకు 41రోజల పాటు అన్నప్రసాద కార్యక్రమాన్ని ఎమ్మెల్యే సతీమణి కోరం లక్ష్మి ప్రారంభించారు. బుధవారం ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించి అనంతరం అయ్యప్పలకు అన్నప్రసాద కార్యక్రమాన్ని స్వయండా అయ్యప్పలకు వడ్డన చేసి ప్రారంభించారు. ఎమ్మెల్యే సతీమణి లక్ష్మి, ఆలయ ఛైర్మెన్ గందె సదానందం మాట్లాడుతూ అయ్యప్ప మాలధారులకు డిశంబర్ 31వ తేదీ వరకు నిర్విఘ్నంగా అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. అయప్పమాలధారులు ఈ అన్నప్రసాదాన్ని స్వీకరించాలని కోరారు. అన్నప్రసాద కార్యక్రమానికి దాతలు ముందుకు రావాలని స్వాములకు అందించే ఈ అన్నప్రసాద కార్యక్రమంలో భాగస్వాములె అయ్యప్ప స్వామి వారి ఆశీస్సులను పొందా లని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సూర్యప్రకాశ్, గురు స్వాములు గణేశణ్, కోటి, బోడ మంగీలాల నాయక్, ఎటూజడ్ శ్రీను, కొండ శ్రీనివాస్, చారీ, డైరక్టర్లు కండె రమేశ్, పల్లెర్ల చంద్రశేఖర్, పద్మ, అయ్యప్ప భక్తులు ప్రోద్దుటూరి నాగేశ్వర్‌రావు, సాంబమూర్తి పాల్గొన్నారు.

## 9 రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

*గుండాల, ప్రభాతవార్త:* రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై డిశంబర్ 9న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన భవన్‌లో నిర్వహించనున్న రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని తెలంగాణ రైతుకూలీ పోరాట సమితి నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం ప్రచార పోస్టర్లను నాయకులు ఆవిష్కరించారు.ధరణి తప్పులను భూమాత డొల్ల తనాన్ని ఎత్తి చూపుతూ రైతుల సమస్యల పరిష్కారానికై నిర్వహించనున్నట్లు తెలిపారు.రాష్ట్రంలో అధికారంలోకి రాగానే రైతులకు రూ.2లక్షలు రుణ మాఫీ చేస్తామని చెప్పి కేవలం 40శాతం రైతులకే రుణమాఫీ చేసిందని అన్నారు. రైతులందరికీ ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ చేయాలని వెం టనే కొత్త రుణాలను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రైతులు పండిం చిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలన్నారు.ఈ కార్యక్ర మంలో నాయకులు మోకాళ్ళ కుమా ర్, ప్రజాసంఘాలనాయకులు ఈసం కష్ణ, ముక్తి సత్యం, ఈసం పాపా రా వు,గెంపిడి వెంకటేశ్వర్లు, కొమరం శాంతయ్య, చంద్రయ్య దొర, వాగ పోయిన సాగరన్న, ఈసం ఉదయ్, రమేశ్, పూనెం శ్రీను, వీరస్వామి, సోలం సతీశ్ పాల్గొన్నారు.

## నవంబర్ 30, డిశంబర్ 1న ఉర్సుఉత్సవాలు



*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:* మతసామరస్యాలకు ప్రతీకగా నిలస్తున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందు మండలంలోని సత్యనారాయణ పురం హాజరత్‌నాగుల్‌మీరా మౌలా చాంద్ దర్గా 22వ ఉర్సు ఉత్సవాలు నవంబర్ 30, డిశంబర్ 1వ తేదీ రెండు రోజులపాటు నిర్వహించనున్నట్టు దర్గా కమిటీ సభ్యులు తెలిపారు. ఈ మేరకు బుధవారం సత్యనారాయణపురం దర్గాలో ఉర్సు వాల్స్ పోస్టర్స్‌ను మాలిక్‌లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1972వ సంవత్సరం నుంచి ఇల్లెందులో నిర్వహిస్తున్న ఈ ఉర్సూ ఉత్సవాలలో భక్తులు అధిక సంఖ్యల పాల్గొంటూ ఆ భగవంతుని ఆశీస్సులు పొందుతున్నారని అన్నారు. ఎంతో ఘనంగా రెండు రోజుల పాటు నవంబర్ 30వ తేదీన చాదర్(సందల్) కార్యక్రమం ఉంటుందని, డిశంబర్ 01వ తేదీన జులూస్, సలామీ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం నుంచే కాకుండా దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు ఈ ఉరోత్సవానికి వస్తున్నారని తెలిపారు. ఈ సంవత్సరం సైతం ఉర్సోత్సవం కోసం అన్ని ఏర్పాట్లను చేస్తున్నామని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

# విద్యార్థులు చదువుల్లో రాణించాలి:కాపా



వైరా, నవంబర్20,ప్రభాతవార్త: వైరా లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో వైరా యుపిఎస్ హైస్కూల్ రెబ్బవరం జెడ్పిఎస్ఎస్ హైస్కూల్ నందు రూ.20వేలు విలువైన స్పోర్ట్స్ కిట్టును జిల్లా యువత సాధికారత ట్రైనింగ్ క్లాసుల చైర్మన్ డిస్ట్రిక్ట్ చైర్‌పర్సన్ మదన్‌మోహన్ రేపాల ఆర్థిక సహాయంతో మంగళవారం అందించారు. ఈ కార్యక్రమానికి యుపిఎస్ హెచ్ఎం మల్లీశ్వరి, జెడ్పిహెచ్ఎస్ రెబ్బవరం హెచ్ఎం కొత్తపల్లి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు చదువుల్లో రాణించాలని, తద్వారా తల్లిదండ్రుల కలలు నెరవేర్చాలని పట్టుదలతో క్రమశిక్షణతో అనుకున్నది సాధించాలని అన్నారు. ఇటీవల ఖమ్మంలో జరిగిన స్వచ్ఛంద సంస్థల సమావేశంలో వైరా లయన్స్‌క్లబ్‌లు చేసే కార్యక్రమాలను స్వచ్ఛంద సేవలు చేసే కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులను స్కూల్ కమిటీల ద్వారా స్వచ్ఛత సంస్థల ద్వారా చేపట్టాలని సూచించారని ఆయన తెలిపారు. అనంతరం రెబ్బవరం జెడ్పిఎస్ఎస్‌లో స్కూల్ నందు 8,9,10 తరగతి విద్యార్థులకు మదన్మోహన్ రేపాల విద్యార్థులకు యువత సాధికారత గురించి వివరించారు. విద్యార్థులు చదువుల్లో సక్సెస్ కావాలంటే ఆలోచనలు మంచిగా ఉండాలని పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు అని విద్యార్థులు యోగా వాకింగ్ సూర్య నమస్కారం చేసుకొని ఫిట్నెస్‌గా ఉంటే చక్కని పౌష్టికాహారం కూడా తీసుకొని ధృడంగా ఉంటే మన ఆలోచనలు స్థిరంగా ఉంటాయని అన్నారు. అబ్దుల్‌కలాం చెప్పిన విధంగా కలలు కనండి దాని సహకారం చేసుకోండి అన్నారని, అందుకే ప్రతి విద్యార్థి కలలు కని పట్టుదలతో సక్సెస్ కావాలని అన్నారు. విద్యార్థులకు కమ్యూనికేషన్ స్కిల్స్ లీడర్‌షిప్ స్కిల్స్ ఉండాలని ఎప్పటికప్పుడు జనరల్ నాలెడ్జ్ కూడా పెంచుకోవాలని మంచి బుక్స్ చదవాలని అన్నారు. ప్రతి విద్యార్థికి ఇంగ్లీష్ లాంగ్వేజ్ వచ్చినప్పుడే ఈ సమాజంలో కాంపిటేషన్‌లో తట్టుకోగలరని ఆయన సూచించారు. జీఎస్టీ కోఆర్డినేటర్ వుండ్రు శ్యామ్‌బాబు మాట్లాడుతూ క్రీడతో మానసిక ఉల్లాసంతో పాటుగా శారీరక దారుఢ్యం పెరుగుతుందని అన్నారు. క్రీడలతోనే మానసిక ఉల్లాసం ఏర్పడుతుందని యువత ముఖ్యంగా చెడు వ్యసనాలకు లోనుకాకుండా తల్లిదండ్రులు వారిపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయవద్దని సూచించారు. అనంతరం స్పోర్ట్స్ కిట్లను అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జీఎస్టీ కోఆర్డినేటర్ వుండ్రు శ్యామ్‌బాబు, రీజియన్ చైర్మన్ డిపిసి.రావు, జిల్లా జాయింట్ సెక్రటరీ లగడపాటి ప్రభాకర్‌రావు, జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేందర్‌రావు, లయన్స్‌క్లబ్ సెక్రటరీ అబ్బూరి రమేష్, కోశాధికారి మరికంటి రాంగోపాల్, ఉపాధ్యాయులు శిరీష, ప్రేమలీల, జి.సూర్యప్రకాశరావు, దొడ్డా వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వైరాలో ఎంఎల్ఎస్ పాయింట్ పరిశీలించిన ఫుడ్ కార్పొరేషన్ సభ్యులు



వైరా, నవంబర్20,ప్రభాతవార్త: వైరాలోని వ్యవసాయ మార్కెట్‌యార్డ్ నందు ఉన్న ఎంఎల్ఎస్ పాయింట్‌ను బుధవారం తెలంగాణ రాష్ట్ర స్టేట్ ఫుడ్ కార్పొరేషన్ మెంబర్స్ ఆనంద్, బి.జ్యోతి జిల్లా అధికారులతో కలిసి పరిశీలించారు. ఎంఎల్ఎస్ పాయింట్‌కు వచ్చిన వారు లోపల నిల్వ ఉన్న బియ్యం వివరాలను అడిగి తెలుసుకోవడంతో పాటు గత కొన్ని సంవత్సరాలుగా నిల్వ ఉంచిన పంచదార గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ పంచదార నిల్వ ఉండడానికి కారణం ఎవరని ప్రశ్నించారు. అదేవిధంగా బియ్యం బస్తాలు ఎన్ని సంవత్సరాల క్రితం వీటిని దింపారు అని ప్రశ్నించడంతో అక్కడున్న అధికారులు ఉక్కిరిబిక్కిరి అయ్యారు. అనంతరం ఫుడ్ కార్పొరేషన్ మెంబర్ ఆనంద్ మాట్లాడుతూ ఆహార భద్రత చట్టం 2013 జిల్లాలో అమలు ఏ విధంగా జరుగుతుంది అనే దానిపై రెండు రోజుల పర్యటనకు జిల్లాకు రావడం జరిగిందని అన్నారు. ఈ పర్యటనలో భాగంగా జిల్లా కలెక్టర్‌తో జరిగే సమీక్ష సమావేశంలో గుర్తించిన అంశాలను కలెక్టర్ దృష్టికి తీసుకుపోవడం జరుగుతుందని తెలిపారు. పౌష్టికమైన ఆహారాన్ని అందించడమే ఆహార భద్రత చట్టం ఉద్దేశనయం అని తెలిపారు. అంగన్‌వాడీలలో పౌష్టికాహారం కోసం వారికి అందించే ప్రతీది నాణ్యతతో కలిగి ఉండేవిధంగా చూడటం గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారాన్ని అందించడం విద్యాసంస్థల విద్యార్థులకు నాణ్యతతో కూడిన సన్నబియ్యాన్ని పంపించడంతో పాటు నిర్వహణ ఏ విధంగా ఉంది అనేది కూడా ఆహార భద్రత చట్టం పర్యవేక్షణ చేస్తుందని తెలిపారు. ఎవరికైనా ఇబ్బంది కలిగినప్పుడు ఆహార భద్రత చట్టం అధికారులకు నేరుగా సమాచారం అందించవచ్చు అని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నాణ్యతతో కూడిన పౌష్టిక ఆహారాలు సదుపాయాలను అందించేందుకు ఈ చట్టం సభ్యులను జిల్లాల వారీగా పర్యవేక్షణ చేపిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెసిపి శ్రీనివాస్‌రెడ్డి, డిఎం శ్రీలత, గంటా శ్రీలత, డిఎస్‌వో చందన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సీపీఎం పాదయాత్ర

కామేపల్లి, ప్రభాతవార్త: సీపీఎం మండల కమిటీ,పింజరమడుడు గ్రామ శాఖ ఆధ్వర్యంలో తాళ్ళగూడెం నుండి పింజరమడుగు వరకు బీటీ రోడ్డుకుసత్వరమే మరమ్మత్తులు చేపట్టాలని డిమాండ్ చేస్తూ పెద్ద పెట్టున నినాదాలు చేస్తూ పాదయాత్ర,రాస్తారోకో బుధవారం నిర్వహించారు.మూడున్నర కిలో మీటర్లు పాదయాత్ర నిర్వహించి తాళ్ళగూడెం బస్టాండ్ సెంటర్‌లో రాస్తారోకో నిర్వహించారు సీపీఎం జిల్లా నాయకులు దుగ్గి కృష్ణ మాట్లాడుతూ.... గత 6సంవత్సరాల నుండి



రోడ్డు పాడై ప్రజలు, ప్రయాణికులు, వాహనదారులు, రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నా... దాని గురించి పట్టించుకునే నాథుడే లేడని విమర్శించారు.గత ప్రభుత్వం మాదిరిగానే ప్రస్తుత ప్రభుత్వం ఈ రోడ్డు మరమ్మత్తులు చేయటంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు.మండలంలో తాళ్ళగూడెం నుండి కొత్తలింగాల వరకు ముచ్చర్ల నుండి మద్దుల పల్లిస్టేజి వరకు రోడ్డు మర్మమత్తులు చేయాలన్నారు.అనేక మార్లు ప్రభుత్వం, పాలకులకు విన్నవించినా ఫలితం లేకపోవడంతో రాస్తారోకో నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి అంబటి శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ నాయకులు ఇంజం నాగభూషణం, కిన్నెర రామచంద్రయ్య, డేగల రాంబాబు, వినుకొండ నాగేశ్వరరావు, వేల్పుల శాంతయ్య, సతీష్, డేగల రాంబాబు, శివ, సాయి, మునీందర్, వింజం వెంకటేశ్వర్లు, తాళ్ళూరి జనార్ధన్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ కళాశాలకు అనుగుణంగా ఆర్టీసీ బస్ సర్వీసులను కొనసాగించాలి....

కామేపల్లి, నవంబర్ 20 ప్రభాతవార్త: కామేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు అనుబంధంగా ఖమ్మం నుండి ఊట్కూరుకు... వయా పండితాపురం, ఒడ్డుగూడెం, సాతానిగూడెం, ముచర్ల, జాస్తిపల్లి మీదుగా బస్ సర్వీసు, ఇల్లందు నుండి ఖమ్మం, ఖమ్మం నుండి ఇల్లందుకు వయా కామేపల్లి మండల కేంద్రం ఊట్కూరు మీదుగా మరో బస్ సర్వీస్ జూనియర్ కళాశాల సమయంను బట్టి ఆర్టీసీ బస్ సర్వీసులను కొనసాగించాలని కాంగ్రెస్ నాయకులు రాయల లక్ష్మయ్య, కోరారు.ఆయా బస్ సర్వీసులను కొనసాగించడం వలన పేద విద్యార్థులకు ఎంతగానో ప్రయోజనం కలుగుతుందన్నారు.విద్యార్థుల అడ్మిషన్‌ల సంఖ్య పెరిగితే కళాశాల ఇక్కడే స్థిరంగా ఉండే అవకాశం కలదని తెలిపారు.లేని యెడల అడ్మిషన్లు లేని కారణం చూపి రఘునాథపాలెం మండలానికి ఈ కళాశాల తరలిపోయే ప్రమాదం ఉన్నదని హెచ్చరించారు.3వ ట్రిప్పు బస్ డోర్నకల్ నుండి ఖమ్మం వయా-కొత్తలింగాల ఎక్స్ రోడ్, తాళ్ళగూడెం,కామేపల్లి, జాస్తిపల్లి, ముచ్చర్ల, సాతానిగూడెం, ఒడ్డుగూడెం, పండితాపురం మీదుగా ఖమ్మం వరకు నడిపించాలని కోరారు.

# చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ చట్టం 2023 ను సవరించాలి

పాల్వంచ టౌన్, నవంబర్ 20 - ప్రభాతవార్త: చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ చట్టం 2023 ను సవరించాలిషరతులను తొలగించి మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలి జిల్లా మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శినున్న లక్ష్మీకుమారి అన్నారు. పట్టణ మహిళా సమాఖ్యకార్యవర్గ సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. భారత జాతీయ మహిళా సమాఖ్య 22వ మహాసభలు ఢిల్లీలో డిసెంబర్ 6,7,8 తారీకులలో జరుగుతున్న సందర్భంగా మన రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్ర మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మహిళా రిజర్వేషన్ చట్టంలో కొన్ని అత్యవసరమైన మార్పులు చెయ్యాలని డిమాండ్ చేస్తూ హైదరాబాదులో నవంబర్ 23వ తారీఖున రాష్ట్రస్థాయి సదస్సు నిర్వహిస్తున్నామని, ఈ సదస్సుకు మహిళలంతా పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ అధ్యక్షురాలు వీసంశెట్టి పద్మజ..గాలి పద్మ. దాసరి లక్ష్మి వడ్లకొండ మేరమ్మ రేగు హేమలత కమటం ఈశ్వరమ్మ అనసూర్యమ్మ బానోత్ ఉష సత్యమ్మ పాల్గొన్నారు




## అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి

# ఎన్నికల హామీలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలి



దమ్మపేట, నవంబర్ 20 ప్రభాతవార్త: ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని అఖిల భారత ప్రగతి శీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార ్యదర్శి అమర్లపూడి రాము, సిపిఐఎంఎల్‌మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి గోకినేపల్లి ప్రభాకర్, నూపా భాస్కర్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలలో భాగంగా వ్యవసాయ కార్మికులకు ఇస్తానన్న రూ.12వేల హామీని తక్షణం అమలు చేయాలని కోరుతూ మండలంలోని జమేదారు బంజర్, గురవాయిగూడెం గ్రామాల్లో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ కార్మికులకు ప్రభుత్వం ఇస్తానన్న రూ.12వేల జీవన బృతి నేటి వరకు అమలు చేయలేదన్నారు. వెంటనే జీవన భృతి వ్యవసాయ కూలీలకు రూ.12వేలు ఇవ్వాలని, రైతులందరికి రూ.2లక్షల రుణమాఫీ చేయాలని, ఎకరానికి రూ.15వేల రైతుభరోసా ఇవ్వాలని, మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. సబంధిత హామీల నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ముత్యాలరావు, తమా రాముడు, పండూరి వీరబాబు, ఊకే మహేష్, కుంజా కాంతారావు, కొరస శ్రీను, తాటి ముత్యాలరావు, గడ్డంపుష్ప,రాఘవమ్మ,కమల పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు పేట విద్యార్థి ఎంపిక



అశ్వారావుపేట అర్బన్, నవంబర్ 20 ప్రభాతవార్త: అశ్వారావుపేట మండల విద్యార్థి జిల్లా స్థాయిలో నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపిక కావడం జరిగింది. అన్నపురెడ్డిపల్లిలో గత మూడురోజులుగా జరుగుతున్న జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో అశ్వారావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి ఆర్ సాయి కౌశిక్ రీసోర్స్ మేనేజ్‌మెంట్ సబ్‌థీమ్ ప్రాజెక్టుచేసి ప్రతిభ కనబర్చాడు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ చేతుల మీదుగా బహుమతి అందుకున్నాడు. కాగా రాష్ట్ర స్థాయిలో జరిగే వైజ్ఞానిక ప్రదర్శనకు సాయి కౌశిక ప్రదర్శన ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఇఓ ప్రసాదరావు, ప్రధానోపాధ్యాయురాలు హరిత, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

# నేడు కొవ్వొత్తుల ర్యాలీని విజయవంతం చేయండి

వైరా, నవంబర్20,ప్రభాతవార్త: మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు తలపెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను, లగచర్ల, చుట్టుప్రక్కల తండాల్లో గిరిజనులపై దౌర్జన్యంగా వారి యొక్క భూములను లాక్కోవడమే కాకుండా వారి మీద జరిగిన ధమనకాండలకు, దౌర్జన్యాలకు, వారిపై పోలీసులు లాఠీచార్జీలు, తప్పుడు కేసులు వీటన్నింటిపై గిరిజనులకు సంఘీభావంగా జిల్లా కేంద్రంలో మయూరి సెంటర్ నుంచి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహం వరకు కొవ్వొత్తుల ప్రదర్శన ఏర్పాటు చేయడం జరిగింది. మద్దెల రవి 20 వార్డులోని ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, కౌన్సిలర్లు చల్లగుండ్ల నాగేశ్వరరావు, తడికమళ్ళ నాగేశ్వరరావు, దారెల్లి పవిత్రకుమారి, ఏదునూరి శ్రీనివాసరావు బానోతు సక్కుబాయి, అప్పం సురేష్, దొంతబోయిన వెంకటేశ్వర్లు, ఆదూరి ప్రేమ్‌కుమార్, దొంతబోయిన గోపి తదితరులు పాల్గొన్నారు.

# సామాన్యుడికి భారంగా మారిన ప్రైవేటు వైద్యం

**అధిక ఫీజులతో సతమతమవుతున్న ప్రజలు**

**ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేయాలి**

కారేపల్లి,నవంబర్20 ప్రభాతవార్త

ప్రజలు ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లాలంటే వైద్య ఖర్చులు అధికంగా సామాన్యుడికి ప్రైవేటు వైద్యం భారంగా మారిందనికార్పొరేట్ ఆసుపత్రుల దోపిడి అడ్డు అదుపూ లేకుండా తారాస్థాయికి చేరిందని ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ వి.రాకేష్ అన్నారు.బుధవారం పి.వై.ఎల్,పి.ఓ.డబ్ల్యు సంఘాల ఆధ్వర్యంలో సింగరేణి మండలం టేకులగూడెం గ్రామంలో గోడ పత్రికను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ వైద్యశాలల్లో ఫీజుల దోపిడి మూలంగా 3 నుండి 4 శాతం



ప్రజలు పేదలుగా మారుతున్నారని,జాతీయ కుటుంబ ఆరోగ్య సంస్థ సర్వేలో తెలిపిందన్నారు.అయినా పాలకులకు ఏమి పట్టడం లేదని,ప్రభుత్వ వైద్యశాలల్లో మెరుగైన వైద్యం అందక పోవడంతో ప్రజలు గత్యంతరం లేక వారి ఆరోగ్యాన్ని కాపాడుకునే క్రమంలో ప్రైవేటు వైద్యశాలల ను ఆశ్రయిస్తున్నారని అన్నారు. దీనిని ఆసరాగా చేసుకున్న ఆసుపత్రుల యాజమాన్యం ఇష్టారాజ్యంగా ఫీజులదోపిడీకి పాల్పడుతున్నారన్నారు. వివిధ రకాల పరీక్షల పేరుతో,మందుల పేరుతో లక్షల రూపాయల బిల్లులు వేస్తున్నారని, విమర్శించారు. అలాగే హెల్త్ ఇన్స్యూరెన్స్ లో అవకతవకలు జరుగుతున్నాయని దీనిపై ప్రభుత్వం విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని అన్నారు. డయాగ్నొస్టిక్ సెంటర్లపై ప్రభుత్వ నియంత్రణ ఉండాలని కోరారు.ప్రభుత్వ హాస్పిటల్స్ ను బలోపేతం చేయాలని కోరుతూ ఈ దోపిడీని అరికట్టేందుకు పి.వై.ఎల్,పి.ఓ.డబ్ల్యు రాష్ట్రవ్యాప్తంగా దశలవారీగా ఉద్యమం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మాస్ లైన్ మండల కార్యదర్శి గుమ్మడి సందీప్,పి.వై.ఎల్ మండల కార్యదర్శి క ్ న ్ క ్ ం ా జు , న ా య ్ ం క ్ ం ల ం అశోక్,సందీప్,జ్యోతి,వెంకన్న, తదితరులు పాల్గొన్నారు

# లీక్ అవుతున్న మిషన్ భగీరథ నీరు

**వృధా అవుతున్న మంచినీరు**

**పట్టించుకోని అధికారులు**

**రహదారులు బురదమయం**

కారేపల్లి నవంబర్ 20 ప్రభాతవార్త

తాగునీటి సమస్యను పరిష్కరించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం మిషన్ భగీరథ పథకాన్ని ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఇంటింటికి మంచినీటి సరఫరా చేసేందుకు ఈ పథకాన్ని అమలు చేస్తోంది. అయితే.. కొన్నిచోట్ల తరచూ పైప్ లైన్ లు లీకై నీరంతా వృథాగాపోతుండడంపై అధికారుల నిర్లక్ష్యం కనిపిస్తోందని ఆరోపణలు, విమర్శలు వినిపిస్తున్నాయి. వివరాల్లోకెళ్తేసింగరేణి మండలం మాదారం గుంపెల్ల గూడెం గ్రామాల్లో మిషన్ భగీరథ పైపులైన్లు పగిలి వృధాగా మంచినీరు





రహదారుల పాలవుతున్నాయి దీనికి సంబంధించిన వివరాలు మాదారం గ్రామంలో ముత్యాలమ్మ గుడి సెంటర్ యందు గత నెల 15 రోజులుగా మిషన్ భగీరథ నీరు వృధాగా పోతూ డ్రైనేజీలో కలుస్తుంది. మిషన్ భగీరథ పైప్ లైన్ వద్ద ఏర్పాటుచేసిన రిటర్న్ వాల్ అడుగు భాగంలో పైపు పగిలి నీరు ఉబికి వస్తుంది. దీంతో రహదారి మార్గం పై నీరు ప్రవహిస్తూ సమీపంలోని డ్రైనేజీలో కలుస్తుంది. దీనికి సంబంధించి గ్రామపంచాయతీ ,మిషన్ భగీరథ పర్యవేక్షణ సిబ్బంది పట్టించుకోకపోవడంతో రహదారి మార్గం బురదమయంగా మారింది. ఇకపోతే గుంపెల్ల గూడెం గ్రామం హనుమాన్ గుడి సమీపంలో పైపులైను పగిలి మంచినీరు వృధాగా రహదారి మార్గంపై ప్రవహిస్తుంది. దాని ప్రక్కనే రిటర్న్ వాల్ ఉండటంతో నీరు దాన్లోనికి చేరుతుంది. ఇక్కడ ఏర్పాటుచేసిన మిషన్ భగీరథ పైపులైను తరచుగా లీకేజ్ అవుతున్న సంబంధిత సిబ్బంది శాశ్వత చర్యలు చేపట్టకపోవడం వృధాగా మంచినీరు పోతుంది. ఇప్పటికైనా మిషన్ భగీరథ, గ్రామపంచాయతీ లు పట్టించుకోని పనులు చేపట్టాలని స్థానిక గ్రామస్తులు కోరుతున్నారు.

## మెనూ ప్రకారం మధ్యాహ్నభోజనం అందించాలి



ఎర్రుపాలెం, నవంబర్ 20, ప్రభాతవార్త:

విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్నభోజనం అందించాలని జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, డీపీఎల్వో రాంబాబు సూచించారు.



బుధవారం మండల పరిధిలోని మీనవోలు ప్రభుత్వ హైస్కూల్‌ను వారు సందర్శించారు. పాఠశాలలో శానిటేషన్, రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్నభోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రస్తుతం కార్తీకమాసం వలన కోడిగుడ్లకు బదలు విద్యార్థులకు అరటికాయను ఇవ్వాలని, వంట పాత్రలను శుభ్రంగా ఉంచాలని, స్వచ్ఛమైన తాగునీటిని అందించాలని సూచించారు. పదోతరగతి చదువుతున్న విద్యార్థుల్లో ఆత్మస్థైర్యాన్ని నింపుతూ బోర్డు పరీక్షలపై ఎటువంటి ఆందోళన వద్దని తెలిపారు. విద్యార్థులు పది పరీక్షల్లో 10జీపీఏ సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు గంధం శ్రీలక్ష్మీ, బాణోతు శివుడు పాల్గొన్నారు.

## 30పడకల ఆసుపత్రికి ప్రభుత్వ భూమి స్వాధీనం



ఎర్రుపాలెం, నవంబర్ 20, ప్రభాతవార్త:

ఎర్రుపాలెంలో త్వరలో నిర్మించనున్న 30పడకల ఆసుపత్రికి స్థలాన్ని బుధవారం డీసీహెచ్ఎస్ డాక్టర్ రాజశేఖర్‌గౌడ్ సందర్శించి పరిశీలించారు. సర్వేనెంబర్ 20లోని మూడెకరాల భూమిలో 30పడకల ఆసుపత్రిని నిర్మించనున్నారు. ఈ భూమిని తహసీల్దార్ మన్నె ఉషశారదా డీసీహెచ్ఎస్ డాక్టర్ రాజశేఖర్‌గౌడ్ అప్పగించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు రవికుమార్, రాజశేఖర్, సర్వేయర్ రాజశేఖర్, మధిర ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ అనిల్‌కుమార్, రెవెన్యూ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు క్రీడా సామాగ్రి వితరణ

పెనుబల్లి, నవంబర్ 20, ప్రభాతవార్త

లయన్స్ క్లబ్ ఆఫ్ సప్తపది వీయం. బంజర్ ఆధ్వర్యంలో పీఎంజేఎఫ్ లయన్ మదన్ మోహన్ రూపాల డిసి యూత్ ఎంప్రూవ్‌మెంట్ ఆర్థిక సహాయంతో వియం. బంజర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బుధవారం రూ. 9 వేలు విలువ చేసే క్రీడా సామాగ్రిని వితరణగా అంద జేశారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ చైర్‌పర్సన్ లయన్ మిట్టపల్లి జనార్ధన్, లయన్ ఎస్‌కె. అబ్దుల్ సలాం, ప్రెసిడెంట్ లయన్ శ్రీధరాల సుబ్బారావు, సెక్రటరీ లయన్ మిట్టపల్లి శ్రీధర్, ట్రెజరర్ లయన్ కారుమంచి ఆనంద్, క్లబ్ బాధ్యులు, రీజియన్ సెక్రటరీ లయన్ జంగా సత్యనారాయణ, రీజియన్ చైర్మన్ ఎంజెఎఫ్ లయన్ మందపాటి ప్రభాకర్‌రెడ్డి, చీఫ్ గెస్ట్ లయన్ గండ్ర సోమిరెడ్డి, పాఠశాల హెచ్ఎం ఎస్. సత్యనారాయణ, పీఈటి బండి రాము, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.




**కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు**

## మండలంలో 80 శాతం పైగా పూర్తయిన సమగ్ర కుటుంబ సర్వే పూర్తి



కారేపల్లి నవంబర్ 20 ప్రభాతవార

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే (సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల సర్వే) సింగరేణి మండలం లో 80 శాతం పూర్తయింది. ఈ సర్వే రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 6న ప్రారంభమైన విషయం తెలిసిందే. సర్వేలో మొదటి విడత 6వ తేదీ నుంచి 8వ తేదీ వరకు మండలంలో కుటుంబాల గుర్తింపు ప్రక్రియ నిర్వహించారు. ఈనెల 9వ తేదీ నుండి 41 గ్రామపంచాయతీలలో సర్వే ప్రారంభమైంది. మండలంలో గుర్తించిన 18704 కుటుంబాలలో ఇప్పటివరకు 15050 కుటుంబాల సర్వే పూర్తి చేశారు.157 మంది ఎన్ని మరేటర్లు 12 మంది సూపర్వైజర్ల పర్యవేక్షణలో గ్రామాల్లో ముమ్మరంగా సర్వే కొనసాగుతుంది. పలు పంచాయతీల్లో 95 పైగా సర్వేను పూర్తి చేశారు. ప్రధానంగా పలు గ్రామపంచాయతీలో ఇతర ప్రాంతాలకు పనుల కోసం వెళ్లిన వ్యక్తులు ఆయా గ్రామ పంచాయతీలకు తరలివచ్చి సర్వే సిబ్బందికి సమాచారాన్ని అందజేస్తున్నారు. సర్వే ప్రక్రియపై ఎంపీఎస్ఓ సైదులు మాట్లాడుతూ సర్వే చేస్తున్న సిబ్బంది వివరాలు సేకరిస్తున్న క్రమంలో గతంలో గుర్తించిన కుటుంబాల కంటే అదనంగా కుటుంబాల సంఖ్య పెరుగుతున్నందువలన పూర్తి వివరాలు లభిస్తాయని ఈనెల 22వ తేదీ లోపు మండలంలో దాదాపు సర్వే పూర్తవుతుందన్నారు. సర్వే నిర్వహిస్తున్న అధికారులకు ప్రజలు పూర్తిగా సహకరిస్తున్నారని ఎలాంటి ఇబ్బందులు కలగలేదని తెలిపారు. ఆన్లైన్ ప్రక్రియ కు సంబంధించి సర్వే పూర్తయిన తర్వాత డేటా ఎంట్రీ ప్రక్రియ కొనసాగుతుందన్నారు ఆపరేటర్ల శిక్షణ నిర్వహిస్తున్నామని లైవ్ వెబ్సైటు అందుబాటులోకి వచ్చిన వెంటనే సర్వే ఆన్లైన్ నమోదు చేపడతామని తెలిపారు.

## మృతుడికి కుటుంబానికి రూ.పదివేల ఆర్థికసాయం



ఎర్రుపాలెం, నవంబర్ 20, ప్రభాతవార్త:

మండల పరిధిలోని భీమవరం గ్రామపంచాయతీలో మల్టీపర్పస్ వర్కర్‌గా పనిచేస్తున్న సైదులు ఇటీవల గుండెపోటుతో మృతిచెందాడు. బుధవారం మృతుడి కుటుంబాన్ని జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, డీపీఎల్వో రాంబాబు పరామర్శించారు. సైదులు కుటుంబానికి రూ.పదివేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో శ్రీలక్ష్మీ, పంచాయతీ కార్యదర్శులు దినేష్, శీలం శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

# మున్సిపల్ అధికారుల నిర్వాకం

## అనుమతులు ఒక చోట నిర్మాణాలు మరొక చోట సెల్ టవర్

### రేడియేషన్కు చనిపోతున్న కోళ్లు పిట్టలు సెల్ టవర్ నిర్మాణం వద్ద నెలకొన్న వివాదం

*సత్తుపల్లి నవంబర్ 20 ప్రభాతవార్త*

మున్సిపాలిటీలో ఏ ప్రాంతంలో ఏ అనుమతులు ఇవ్వాలన్న మున్సిపల్ అధికారులకి పూర్తి అధికారం ఉంటుంది అనుమతులు ఇచ్చే ముందు ప్రజా ఉపయోగకరమైనటువంటిది లేదా ప్రజలకు నష్టం కలుగుతుందా లేదాప్రజల నుండి వివాదాలు నెలకొంటాయా తదితర విషయాలు ముందు వెనుక క్షుణ్ణంగా పరిశీలించి అనుమతులు ఇవ్వాల్సి ఉండగా ఎక్కడ సెల్ టవర్ నిర్మాణం విషయంలో అనుమతులు ఒక వీధిలో ఉంటే నిర్మాణాలు మరొక వీధిలో నిర్మించి చిన్న తప్పిదాలు చేయటం మూలంగా మున్సిపల్ అధికారులకి తలనొప్పిగా తయారైంది వివరాల్లోకెళ్తే మున్సిపాలిటీ పరిధిలోని తుమ్మూరు రామారావు వీధిలో జాకీర్ అహ్మద్ ఇంటి పేరుతో ఎయిర్టెల్ టవర్ నిర్మాణానికి అనుమతులు ఉండగా ఈ సెల్ టవర్ ను మసీదు రోడ్లో ఎయిర్టెల్ సిబ్బంది నిర్మించడం జరిగింది ఈ నిర్మాణాలు చేపట్టి దాదాపు 5 నెలలు అయినప్పటికీ ఈ టవర్ మూలంగా వీధిలోని ప్రజలు టవర్ రేడియేషన్కు కోళ్లు మరియు పిచ్చుకలు పాలపిట్ట పావురం తదితర






పక్షులు చనిపోయాయని ఇదే గాక గర్భిణీ స్త్రీలు సైతం నానా ఇబ్బందులు పడుతున్నారని గత నాలుగు నెలల క్రితం మున్సిపల్ కమిషనర్ కార్యాలయానికి ఫిర్యాదు చేసినప్పటికీ సంబంధిత అధికారులు ఎవరూ పట్టించుకోకపోవడం వల్ల స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ విజయకుమార్ లకు ఈ సెల్ టవర్ వల్ల పడుతున్న ఇబ్బందులు పైగా ఈ టవరు నిర్మించడానికి అనుమతులు లేకపోయినా ఇక్కడ నిర్మించారని ఈ టవర్ ని ఇక్కడ నుండి తొలగించాలని ప్రజలు ఫిర్యాదు చేయడం జరిగింది పట్టణంలో తుమ్మూరు రామారావు వీధిలో సెల్ టవర్కు అనుమతులు ఉంటే మసీదు రోడ్లో ఈ టవరు నిర్మిస్తుంటే మున్సిపల్ అధికారులు ఎందుకు పట్టించుకోలేదని ప్రజలు అధికారులు తీరు పట్ల అసహనం వ్యక్తం చేస్తున్నారు ఎమ్మెల్యేకి ఫిర్యాదు చేసిన తర్వాత ఇప్పుడు అడ్రస్సు తప్పిదాలు జరిగినాయి అని మున్సిపల్ కమిషనర్ రవిబాబు ఆధ్వర్యంలో సిబ్బంది బుధవారం టవర్ ప్రదేశం వద్దకు వచ్చి ఎయిర్టెల్ రూటర్ తొలగించి స్వాధీనం చేసుకొని మిగతా మెటీరియల్ కూడా తొలగిస్తామని హడావుడి చేయటాన్ని ప్రజల సైతం అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు మున్సిపల్ అధికారులు కి రెండు నెలలు క్రితం ఫిర్యాదు తాము ఫిర్యాదు చేసినప్పుడు ఈరోజు చేసిన పని అప్పుడే చేసుంటే బాగుండేదని ప్రజలు పేర్కొంటున్నారు

కమిషనర్ వివరణ సత్తుపల్లి పట్టణంలో తుమ్మూరు రామారావు వీధిలో ఎయిర్టెల్ టవర్ నిర్మాణానికి అనుమతులు ఇచ్చి ఉన్నామని కానీ ఇది మసీదు రోడ్లో నిర్మించటం అనుమతులు లేవని అందుకే ఈ టవర్ ను ఎక్కడి నుంచి తొలగిస్తున్నామని ఆయన అన్నారు ఈరోజు టవర్ రూటర్ను స్వాధీనం చేసుకున్నామని మిగతా సామర్థం కూడా తొలగిస్తామని ఆయన అన్నారు

# ఒంటరి వితంతు మహిళలను ప్రభుత్వం ఆదుకోవాలి

*వేంసూర్, నవంబర్ 20 ప్రభాతవార్త.*

రాష్ట్రంలో లక్షలాది మంది ఒంటరి మరియు వితంతు మహిళలు అనేక సమస్యలతో బాధపడుతున్నారని వారి సమస్యల పరిష్కారానికి పోరాటాలకు సిద్ధం కావాలని పెంచిన పెన్షన్ వెంటనే ఇవ్వాలని ఎన్ఎఫ్ఐ డబ్ల్యు రాష్ట్ర కార్యదర్శి ఏపూరిలతాదేవి డిమాండ్ చేశారు.వేంసూరు మండల ఒంటరి మహిళల మరియు వితంతు మహిళల సదస్సు వేంసూర్ ఎమ్మార్వో కార్యాలయం ముందు రామలక్ష్మి,సాదు సూరమ్మ ల అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా లతా దేవి మాట్లాడుతూ ఒంటరి వితంతు మహిళల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సవితి తల్లి ప్రేమ చూపిస్తున్నాయని వారికి మెరుగైన సౌకర్యాలు కల్పించి వారికి నెలకు పదివేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని అదేవిధంగా ఒక్కొక్కరికి ఐదు లక్షల రూపాయలు సబ్సిడీ రుణం ఇచ్చి వారిని ఆదుకోవాలని ఆమె డిమాండ్ చేశారు నరేంద్ర



మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదల సమస్యలు మరింత పెరిగాయని నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అందుతున్నాయని సామాన్యులు పేదలు ఏమి కొని తినలేని పరిస్థితి ఏర్పడిందని ధరలు తగ్గించలేని ప్రధానమంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తాటి నిర్మల శ్రామిక మహిళా ఫోరం రాష్ట్ర కో కన్వీనర్ సిహెచ్ సీతామహాలక్ష్మి మాట్లాడుతూ ప్రజాసమస్యలు పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దోబూజులాడుతున్నాయని మహిళలకు భద్రత కరువైందని ప్రతి మండల కేంద్రంలో ఒక మహిళ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని ప్రతి గ్రామానికి మహిళా పోలీస్ ఏర్పాటు చేయాలని ఒంటరి మహిళలు వితంతు మహిళల రక్షణకు ముఖ్య గ్రామాల్లో బెల్ట్ షాపులు రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దండు ఆదినారాయణ,మహిళా సమైక్య ఎన్ఎఫ్ఐ డబ్ల్యు సత్తుపల్లి డివిజన్ కన్వీనర్ ఎస్ కే.రంజాన్ బి రామలక్ష్మి సూరమ్మ సత్యవతి వెంకటమ్మ అంజమ్మ ,సుజాత ,నాగలక్ష్మి సీతమ్మ భాగ్యమ్మ, సరోజిని, కుమారి ,మాణిక్యం తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఒంటరి వితంతు మహిళల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులుగా సాధు సూరమ్మ కార్యదర్శిగా కనపర్తి సుజాత ఉపాధ్యక్షులుగా నాగలక్ష్మి సహాయ కార్యదర్శిగా కళ్యాణి మల్లు నాగలక్ష్మి 15 మందితో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.

# విశ్వబ్రాహ్మణ సంఘం కార్తీక వన సమారాధన

*కల్లూరు, నవంబర్ 20, ప్రభాతవార్త*

కల్లూరు మండల పరిధిలోని కిష్టయ్య బంజర గ్రామపంచాయితీ పరిధిలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర నగర్ సమీపంలోని మామిడి తోటలో కార్తీక మాసం సందర్భంగా బుధవారం వన సమారాధన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ వన సమారాధన కార్యక్రమంలో భాగంగా కుర్చీ ఆటలు, కబడ్డి వంటి వినోదకరమైన ఆట పాటలతో ఆహ్లాదకరంగా గడిపారు. ఈ సందర్భంగా పోలోజ్ గోపాచారి మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణ మండల కమిటి అధ్యక్షునిగా ఎన్నుకున్న వారికి కుల సంఘం నుండి ఎటువంటి అవసరమైనా, ఎటువంటి కార్యక్రమాలైనా అయినా నా దృష్టికి



వస్తే తప్పకుండా నిర్వహిస్తానని, విశ్వబ్రాహ్మణ సంఘమునకు ముందుండి నడిపిస్తామని హామి ఇచ్చిరు. ఈ సందర్భంగా మహిళలకు గాజులు, పసుపు, కుంకుమ బహుకరించారు. అనంతరం సహపంక్తి భోజనాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా కుల సంఘాల నాయకులు,



వివిధ మండలాల కుల పెద్దలు, విశ్వబ్రాహ్మణ సంఘం కల్లూరు మండల నూతన అధ్యక్షులు పోలోజు గోపాచారి, ఆలయ కమిటి అధ్యక్షులు తూముల శ్రీనివాసచారి, కంభంపాటి నరసింహాచారి, పోలోజు సత్యనారాయణ, పోలోజు సుధాకరాచారి, సత్తెనపల్లి కృష్ణయ్య, సత్తెనపల్లి మురళి, ఆలయ అర్చకులు సంగోజ్ శివనాథచారి, మహిళలు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## వివేకానంద బోధనలు నేటికీ స్ఫూర్తిదాయకం



*సత్తుపల్లి నవంబర్ 20 ప్రభాతవార్త.*

భారతదేశ గొప్పతనాన్ని, సంస్క ృతిని , సాంప్రదాయాలను తన ఆధ్యాత్మిక బోధనల ద్వారా విశ్వవ్యాప్తం చేసిన స్వామి వివేకానంద జీవితం నేటి విద్యార్థులకు , యువతకు స్ఫూర్తిదాయకమని సత్తుపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి దేవి అన్నారు. విశ్వశాంతి విద్యాలయంలో స్వామి వివేకానంద జీవితం పట్ల అవగాహన కొరకు విద్యార్థులకు "స్వామి వివేకానంద జీవితం సందేశం" అనే పుస్తకాలను కొద్దిరోజుల క్రితం అందజేశారు. బుధవారం విద్యార్థులకు ఈ పుస్తకానికి సంబంధించి పరీక్ష నిర్వహించి బహుమతులు అందజేశారు. 120 మంది విద్యార్థులు ఈ పోటీలో పాల్గొన్నారు సత్తుపల్లి డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి దేవి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ చదువు జ్ఞానాన్ని పెంచుతుంది. జ్ఞానం సంస్కారాన్ని పెంచుతుంది. సంస్కారం మనిషి విలువలను పెంచుతుంది అని విద్యార్థులకు హితబోధ చేశారు. విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు మాట్లాడుతూ... "ధైర్యం లోనే బతుకు ఉంది, భయం లోనే చావు ఉంది". స్వయంకృషి, పట్టుదల ,దృఢ సంకల్పం ఉన్నవారు ఎంచుకున్న రంగంలో ఉన్నత స్థాయికి వెళ్ళగలరు అని స్వామి వివేకానంద పేర్కొన్న బోధనలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. కార్యక్రమంలో విశ్వశాంతి యాజమాన్యం నరుకుల్ల సత్యనారాయణ , ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు. వివేకానంద జీవితం సందేశం అనే అంశంపై నిర్వహించిన పోటీలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

## పాఠశాలకు ఆట వస్తువులు పంపిణీ



*వేంసూర్ నవంబర్ 20 ప్రభాతవార్త.*

వేంసూర్ మండలంలోని వేంసూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సత్తుపల్లి లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పదివేల రూపాయలు విలువైన ఆట వస్తువులు పంపిణీ చేశారు. తమ పాఠశాల విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ ఉన్నత ప్రతిభను కనబరుస్తున్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ సుధాకర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో మదన్ మోహన్ నల్గొండ జిల్లా కోఆర్డినేటర్,గ్లోబల్ ఎక్సటెన్షన్ టీమ్ చైర్మన్ గంధ్ర సోమిరెడ్డి ,మాజీ జిల్లా గవర్నర్ దారా కృష్ణారావు,రీజినల్ చైర్మన్ ప్రభాకరరెడ్డి,జంగా సత్యనారాయణ , ప్రధానోపాధ్యాయులు సుధాకర్ రెడ్డి,ఉపాద్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతులను బేషరతుగా ప్రభుత్వం విడుదల చేయాలి

*కల్లూరు, నవంబర్ 20, ప్రభాతవార్త*

మండల ఎల్హెచ్పిఎస్ లంబాడి హక్కుల పోరాట సమితి కల్లూరు మండల అధ్యక్షుడు బాణోత్ నందా నాయక్, గిరిజన నాయకులు రామారావులను కల్లూరు పోలీస్లు అరెస్టు చేశారు. నందానాయక్ విలేకర్లతో మాట్లాడుతూ లగచర్ల గ్రామంలో కలెక్టర్పై జరిగిన సంఘటన చాలా బాధాకరం అన్నారు. నిజమైన లంబాడి రైతులు ఎవరెవరు ఉన్నారో వారిని బేషరతుగా విడుదల చేయాలని, దాడికి కారకులైన వారిని శిక్షించాలని కోరారు. మేము మా లంబాడి రైతుల పక్షాన పరామర్శించడానికి వెళుతున్నప్పుడు ప్రభుత్వం మాకు సహకరించాలని, మేము ప్రభుత్వానికి వ్యతిరేకంగా వెళ్ళడం లేదని అన్నారు. రేవంత్రెడ్డి చొరవ తీసుకుని లగచర్ల గ్రామ లంబాడి రైతులను వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు.

# విచ్చలవిడిగా యాంటీబయాటిక్ మందులు వాడొద్దు



*తల్లాడ, నవంబర్ 20, ప్రభాతవార్త*

తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ ఐ.రత్నమనోహర్ ఆధ్వర్యంలో విచ్చలవిడిగా యాంటీబయాటిక్ మందులు వాడవద్దని ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ యాంటిబయోటిక్ మందులు వాడటం వలన అనేక దుష్ప్రభావములు కలుగుతాయని, వ్యాధి నిరోధక శక్తి తగ్గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ భాస్కర్, హెల్త్ సూపర్‌వైజర్స్ పెద్ద పుల్లయ్య, స్టాఫ్ నర్స్ కళావతి, రాజశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన రైతు సంఘం నాయకులు

*తల్లాడ, నవంబర్ 20, ప్రభాతవార్త*



మండల కేంద్రమైన తల్లాడలో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం నాయకులు మంగళవారం సందర్శించి కొనుగోలు కేంద్రంలో రైతులకు ఎదురవుతున్న సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత ప్రగతి శీల రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుర్రం అచ్చయ్య, జిల్లా అధ్యక్షులు కార్యదర్శి మలీదు నాగేశ్వరరావు, ఆవుల వెంకటేశ్వర్లు, జిల్లా సహాయ కార్యదర్శి కొల్లేటి నాగేశ్వరరావు, టియుసిఐ జిల్లా నాయకులు సీవై. పుల్లయ్య, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా నాయకులు ఎస్‌కె. లాల్‌మియా, మండల కార్యదర్శి కొండే వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి డి. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లపై ఎస్సై ఆగ్రహం



*తల్లాడ, నవంబర్ 20, ప్రభాతవార్త*

గత రెండు రోజుల నుండి తల్లాడ మండలంలో వరుసగా రోడ్డు ప్రమాదాలు జరుగుతుండటంతో తల్లాడ ఎస్సై ఆటోలపై దృష్టిసారించారు. గత రెండు రోజుల నుండి కల్లూరు మండలంకు చెందిన ఓ ఆటో నర్సరావు పేట వద్ద రోడ్డు ప్రమాదానికి గురికాగా పలువురికి గాయలయ్యాయి. ఈ సంఘటనను మరువక ముందే మంగళవారం రాత్రి ఆటోలో 20 మంది కూలీలతో వెళుతుండగా ఎదురుగా వస్తున్న టాటా ఏస్ ఢీకొనడంతో 15 మందికి గాయాలు కాగా, అందులో ముగ్గురి పరిస్థితి తీవ్రంగా ఉన్నట్లు తెలిసింది. దీంతో ఎస్సై బి. కొండలరావు బుధవారం సాయంత్రం కోల్డ్ స్టోరేజిల వద్ద ఆటోలను ఆపి కూలీలు పదుల సంఖ్యలో ఉండటంతో ఆటో డ్రైవర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆటోలో ఉన్న మహిళలపై కూడా ఆగ్రహం వ్యక్తం చేశారు. మీరు పోటీలు పడి ఆటోలు ఎక్కితే దానికి ఎవరు బాధ్యత వహించాలి అని హెచ్చరించారు. భవిష్యత్తులో మళ్ళీ ఇలాగే చేస్తే వాహనాన్ని సీజ్ చేస్తామని డ్రైవర్‌ను హెచ్చరించారు.

# నేటి కాగడాల ర్యాలీని జయప్రదం చేయండి

*నేలకొండపల్లి, నవంబర్ 20 ప్రభాతవార్త:*



ఈ నెల 21వ తేదీ సాయంత్రం 6గంటలకు ఖమ్మం నగరం నందు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో లగచర్ల బాధితుల కోసం సంఘీభావంగా జరుగనున్న కాగడాల ర్యాలీని జయప్రదం చేయాలని నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య పిలుపు నిచ్చారు. బుధవారం నేలకొండపల్లి నందు విలేకరులతో ఉన్నం బ్రహ్మయ్య మాట్లాడుతూ ఖమ్మం నగరం లోని పెవిలియన్ గ్రౌండ్ నుంచి జెడ్పీ సెంటర్ వరకు ఈ ర్యాలీ జరుగుతుందని ఆయన చెప్పారు. ఈ ర్యాలీలో మాజీ మంత్రి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు తన్నీరు హరీష్‌రావు, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యేలు పాల్గొంటారని ఆయన చెప్పారు. ఈ ర్యాలీలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్ ఎస్ కార్యదర్శి వెన్నబోయిన శ్రీను, మండల బిఆర్ఎస్ నాయకులు మరికంటి రేణుబాబు, గొలుసు రవి, ఎండి వాజిద్ తదితరులు పాల్గొన్నారు.

# చెరుకు రైతు రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి



*నేలకొండపల్లి, నవంబర్ 20 ప్రభాతవార్త:*

ఈ నెల 23వ తేదీన కూసుమంచి మండలం లోని మల్లేపల్లి గ్రామం వద్ద గల బివికే ఫంక్షన్‌హాల్ నందు జరుగనున్న తెలంగాణ చెరుకు రైతు రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకుడు గుడవర్తి నాగేశ్వరరావు పిలుపు నిచ్చారు. ఈ మేరకు బుధవారం సన్నాహక సమావేశం జరిగింది. అనంతరం, నేలకొండపల్లి నందు స్దానిక విలేకరులతో గుడవర్తి నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన చెరుకు ఎఫ్ఆర్పి ధరతో పాటు రాష్ట్ర ప్రభుత్వం హర్యానా, పంజాబ్ రాష్ట్రాల తరహాలో ఎస్ఏపి ప్రకటించి రైతులకు చెల్లించాలని ఆయన చెప్పారు. అలాగే, చెక్కర ముసాయిదాను ఉపసంహరించుకోవాలని ఆయన డిమా ండ్ చేసారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా అఖిల భారత చెరుకు రైతు ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు డి.రవీంద్రన్ హాజరౌతారని ఆయన చెప్పారు. ఈ సదస్సులో చెరుకు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ చెరుకు రైతు రాష్ట్ర సహాయ కార్యదర్శి రచ్చ నర్సింహరావు, రైతులు ఇంటూరి అశోక్, తోటకూరి రాజు, గంగాధర్, మల్లెల సన్మతరావు తదితరులు పాల్గొన్నారు.

# హెడ్ కానిస్టేబల్ సీతారాములుకు ఏఎస్సైగా పదోన్నతి

*నేలకొండపల్లి, నవంబర్ 20 ప్రభాతవార్త:*



నేలకొండపల్లి పోలీసు స్టేషన్ నందు హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న కమర్తపు సీతారాములుకు ఏఎస్సై గా పదోన్నతి లభించింది. దీంతో ఏఎస్సైగా పదోన్నతిని పొందిన కమర్తపు సీతారాములుకు బుధవారం నేలకొండపల్లి ఎస్సై పి.సంతోష్ పూలబొకెను అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో స్దానిక పోలీసు స్టేషన్ ఏఎస్సై కోడెత్రాచు, హెడ్ కానిస్టేబుల్ ఖాసీం, సిబ్బంది ఉన్నారు.

# సుశీలమ్మకు నివాళులర్పించిన నాయకులు

*తల్లాడ, నవంబర్ 20, ప్రభాతవార్త*

ఇటీవల నూతనకల్‌లో గణేశుల సుశీలమ్మ మృతిచెందగా బుధవారం ఆమె దశదిన కర్మకు పలువురు నాయకులు హాజరై సుశీలమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాపా సుధాకర్, దగ్గుల రఘుప తిరెడ్డి, అనుమోలు బుద్దిసాగర్, దుండేటి వీరారెడ్డి, గోపిశెట్టి వెంకటేశ్వర్లు, కొమ్మినేని ప్రభాకరరావు, తూము వీరభద్రరావు నివాళులర్పించారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

# హుండీ ఆదాయం లెక్కిస్తున్న దృశ్యం శివాలయం హుండీ లెక్కింపు

*కూసుమంచి, నవంబర్ 20 (ప్రభాతవార్త) :*



కూసుమంచి గణపేశ్వరాలయం హుండీ లెక్కింపు బుధవారం నిర్వహించినట్లు ఈవో కాముని శ్రీకాంత్ తెలిపారు. కార్తీక మాసం సందర్భంగా ఆలయానికి వచ్చిన కానుకలు రూ.128540 వచ్చినట్లు ఆయన తెలిపారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా అర్చనకు 21000 వేలు, అభిషేకం రూ. 25250, కట్నకానుకలు 107000రూపాయలు, హుండీ 128540 రూపాయలతో కలిపి మొత్తం 359190 రూపాయలు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం డివిజన్ ఇన్‌స్పక్టర్ ఈ వెంకటేశ్వర్లు, గ్రామ భక్తులు, అర్చకులు పాల్గొన్నారు.

# వరి కొయ్యలను తగలబెట్టవద్దు..నేలలో కలపండి

## -మండల ఏవో ఎం.రాధ వెల్లడి



*నేలకొండపల్లి, నవంబర్ 20 ప్రభాతవార్త:*

వరి కోతలు పూర్తి అయ్యాక కొయ్యలను తగలబెట్టవద్దని, వాటిని వ్యవసాయ భూములలో కలపడం వలన సేంద్రియ ఎరువుగా మారి భూసారాన్ని పెంచుతుందని నేలకొండపల్లి మండల వ్యవసాయ అధికారిణి ఎం.రాధ వెల్లడించారు. బుధవారం చెన్నారం గ్రామం వద్ద గల వ్యవసాయ భూములను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా మండల ఏవో రాధ మాట్లాడుతూ రైతులకు పలు సూచనలు, సలహాలు చేసారు. వరి కొయ్యలను తగల బెట్టడం వలన నష్టదాయకమని ఆమె చెప్పారు. వరి కొయ్యలను నేలలో కలపడం వలన పర్యావరణంకు, భూసారం పెంచడానికి ఉపయోగపడుతుందని ఆమె చెప్పారు. కంపోస్టు ఎరువు తయారీకి వరి కొయ్యలు ఉపయోగించుకోవచ్చునని ఆమె చెప్పారు. వరి కొయ్యలు సహజ సిద్దంగా పని చేస్తాయని ఆమె అన్నారు. వరి కొయ్యలను పశువుల మేతగా వినియోగించడం ద్వారా పశువులకు పోషకాలు అందించవచ్చునని ఆమె అన్నారు. నియంత్రిత ఆక్సిజన్ లేకుండా కొయ్యలను తగులబెట్టి బయోచార్ తయారు చేయవచ్చునని ఆమె చెప్పారు. పంటల వ్యర్థాలను కాల్చడం వలన నత్రజని, భాస్వరం, పొటాషియం వంటి పోషకాలు ఆవిరైపోతాయని, వాయుకాలుష్యం ఏర్పడి ఊపిరితిత్తుల సమస్యలకు దారి తీస్తుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఇవో ఎం.దుర్గాభవాని, రైతులు కిలారు సత్యనారాయణ, ఆళ్ళగడప రాఘవులు తదితరులు పాల్గొన్నారు.



# భద్రాద్రి దేవస్థానం గిరిజనులు తయారు చేసిన వస్తువుల షాపు ప్రారంభం

## -ప్రారంభించిన రాష్ట్ర అటవీ శాఖ అభివృద్ధి చైర్మన్ పొదెం వీరయ్య, ఐటిడిఏ పీవో బీ.రాహుల్



*భద్రాచలం, ప్రభాతవార్త :*

ఆదివాసి గిరిజన మహిళలు సూక్ష్మ చిన్న తరహా పరిశ్రమల ద్వారా స్వశక్తితో జీవనోపాధి పెంపొందించుకుంటున్న మహిళలు శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానానికి వచ్చే భక్తులకు ఆకర్షించేలా వస్తువులు తయారు చేసి సరసమైన ధరలకు అమ్మకాలు జరిపి గిరిజన వస్తువుల పేర్లు ఖండంతరాలకు వ్యాప్తి చెందేలా చేసి జీవనోపాధి పొందాలని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ అన్నారు. బుధవారం భద్రాచలంలోని శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానం ఆవరణలో దమ్మక్క లయాబిలిటీ గ్రూప్ గిరిజన మహిళలు ఎంఎస్ఎంఈ యూనిట్ ద్వారా నూతనంగా నెలకొల్పుకున్న వివిధ రకాల వస్తువుల షాపును తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ పొదేం వీరయ్యతో కలిసి ఆయన ప్రారంభోత్సవం చేశారు. షాపులోని సబ్బులు,షాంపూలు, తేనె, వెదురుతో తయారు చేసిన వివిధ రకాల కళాఖండాల వస్తువులను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకోవడానికి తెలుగు రాష్ట్రాల నుండే కాక దేశ విదేశాల భక్తులు అధికంగా వస్తూ ఉంటారని, ఆదివాసి గిరిజనుల సాంస్కృతి సాంప్రదాయాల పట్ల ఎక్కువ శాతం భక్తులు ఆకర్షితులు అవుతారని, వారి అభిరుచిని బట్టి భక్తులకు ఆకర్షించేలా గ్రూప్ మహిళలు ఈ షాపులో వస్తువులు కనువిందు కలిగేలా అమర్చి సరసమైన ధరలకు అమ్మకాలు జరపాలని, ప్రస్తుతం ఉన్న సబ్బులు షాంపూలు, తేనె, వెదురుతో తయారుచేసిన కళాఖండాలే కాకుండా భక్తులు కోరిన విధంగా సామాన్లు అందుబాటులో ఉంచాలని, అదేవిధంగా కాలానుగుణంగా దొరికే న్యూట్రిషన్ కి సంబంధించిన ఫలాలు కూడా అందుబాటులో ఉంచుకోవాలని, శ్రీ సీతారామచంద్ర స్వామి వారికి ప్రీతిపాత్రమైన ఇప్ప పూలు తప్పనిసరిగా భక్తులు అధికంగా కొనుగోలు చేస్తారని, వాటిని తప్పనిసరిగా అందుబాటులో ఉంచుకోవాలన్నారు. తక్కువ పెట్టుబడితో ప్రారంభించుకున్న ఈ షాపును గ్రూప్ మహిళలు ఐకమత్యంగా ఉండి అమ్మకాలు బాగా జరిపి వృద్ధిలోకి తెచ్చుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎం జిసిసి సమ్మయ్య, జేడీఎం హరికృష్ణ, మురళి రమేష్, విజయలక్ష్మి, రాజ్ సులోచన, బేబీ రాణి, రాజకుమారి, రమాదేవి, భారతి, మంగ, కృష్ణవేణి, సురేష్, సాయికుమార్, రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి వైజ్ఞానిక పోటీల్లో క్రాంతి విద్యాలయం విద్యార్థుల విజయం

*భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ ఆధ్వర్యంలో జరిగిన 52వ రాజ్య స్థరీయ బాల వైజ్ఞానిక్ ప్రదర్శనలో భద్రాచలం పట్టణానికి చెందిన క్రాంతి విద్యాలయం విద్యార్థుల విజయదుందుభి మోగించారు. అన్నపురెడ్డి పల్లి మండలంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో ఏర్పాటుచేసిన జిల్లా స్థాయి వైజ్ఞానిక పోటీలలో క్రాంతి విద్యాలయంలో 9వ తరగతి చదువుతున్న వి. రేవంత్ ట్రాన్స్ పోర్ట్ అండ్ కమ్యూనికేషన్ విభాగంలో సీనియర్ల అందరిలోకి అత్యధిక మార్కులు సాధించి మొదటి స్థానం కైవసం చేసుకున్నాడు. ఇదే విభాగంలో జూనియర్ల పోటీల్లో 8వ తరగతి చదువుతున్న ఏ.దార్నిత లక్ష్మి ద్వితీయ స్థానం కైవసం చేసుకుంది. రేవంత్ చేపట్టిన మద్యం సేవిస్తే హెల్మెట్ సహాయంతో ద్విచక్ర వాహనం కదలదు, ఇంతే కాకుండా ప్రమాదాలు సంభవించినప్పుడు ఆప్తులకు ప్రమాదం ఎక్కడ జరిగిందో అనే సమాచారం అడ్రస్‌తో సహా తమ సొంత వారికి చేరుతుంది. జూనియర్ల విభాగంలో దార్నిత దివ్యాంగుల కోసం బ్లూటూత్ సహాయంతో చేతివేళ్ల కదలికల ద్వారా వీల్ చైర్ ను నియంత్రించే పరికరాన్ని ప్రాజెక్టు రూపంలో అందించడం జరిగింది. ఫ్లడ్ అలర్ట్ ప్రాజెక్టును అందించిన హర్షిత్ కు గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టును ముందుంచిన సాహితీకి ప్రత్యేక ప్రశంస పత్రాలు అందాయి. అన్నపురెడ్డిపల్లిలో జరిగిన ముగింపు వేడుకల్లో అశ్వారావుపేట శాసనసభ్యులు జారే. ఆదినారాయణ, పాఠశాల డైరెక్టర్ సోమరౌతు శ్రీనివాసరావు విద్యార్థులకు, ప్రాజెక్ట్ గైడులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టారు ఐ.హేమ శిల్ప,సైన్స్ కోఆర్డినేటర్ సిహెచ్. మాధురి, పి.జ్యోతిర్మయి, వై.విజయ రాణి తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల పోరాటం ప్రభుత్వానికి కనువిప్పు కావాలి

## మందకృష్ణ మాదిగ పిలుపు

*ఖమ్మం నవంబర్ 20, ప్రభాత వార్త:*



వికలాంగుల పోరాటం రాష్ట్ర ప్రభుత్వానికి కనువిప్పు కావాలని, దివ్యాంగులకు ఇచ్చిన హామీని తక్షణమే నెరవేర్చాలని ఎంఆర్పిఎస్ అధ్యక్షులు, ఎస్సీ వర్గీకరణ పోరాట యోధుడు మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. కలెక్టర్ కార్యాలయం ఎదుట వికలాంగుల హక్కుల పోరాట సమితి చేస్తున్న ధర్నాకు మందకృష్ణ మాదిగ సంఘీభావం తెలిపారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ...తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎలక్షన్ లో మాట ఇచ్చి సంవత్సరం గడిచిన వికలాంగుల పెన్షన్ 4016 రూపాయలు నుండి 6000 రూపాయలు పెంచాలని డిమాండ్ చేశారు . అలాగే వితంతువులకు , ఆసరా పెన్షన్ పెంచలేదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మాట ప్రకారం ఇచ్చిన హామీ ను వెంటనే హామీలు చేసిందని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాట తప్పిందని గతంలో ఉన్న ప్రభుత్వాలు మాట ఇచ్చి వెంటనే ఒక నేల రోజులు లోపు అమలు చేయడం జరిగిందని అన్నారు. కానీ రెవంత్ రెడ్డి మాట పంపిండని , తమ హక్కుల సాధన కోసం ఈనెల 26 న జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్ లో జరిగే ధర్నాకు లక్షల మంది ఆసరా పెన్షన్ దారులు తరలి రావాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా అధ్యక్షుడు తూరుగంటి అంజయ్య, వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు పాలకితి సీతారాములు , ఖమ్మం జిల్లా అధ్యక్షుడు బొజ్జ జీవరత్నం , అధికార ప్రతినిధి తోటపల్లి నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షుడు ఇనుప ఉపేంద్ర , ప్రధాన కార్యదర్శి గుడి బండ్ల సురేష్ , ఖమ్మం టౌన్ గౌరవ సలహాదారులు వేముల ఉపేంద్ర , మహిళా ఇరుకు భూ లక్ష్మీ , కొణిజర్ల మండల అధ్యక్షుడు బానోత్ సైదులు , బోనకల్ మండల సాదినేని భద్రయ్య , ఖమ్మం రూరల్ మండల నాయకులు దగ్గుపాటి ఉపెంద్ర, విద్యార్థి విభాగం అధ్యక్షుడు చేరుకుపల్లి శ్రీను , కాశీ మళ్ళీ వీరాస్వామి , ముదిగొండ మండల నాయకులు వెల్పుల వెంకయ్య , గుంజాలూరి రాంబాబు , తిరుమలాయపాలెం మండల నాయకులు సైదా భీ , మల్సారు , నెలకోండపల్లి మండల నాయకులు లక్ష్మణ్ , బజార్ మంగమ్మ, కూసుమంచి మండల నాయకులు మల్లిఖార్జున , వీరభద్రం , ఎంఎస్పి జాతీయ నాయకులు ఎపూరి వెంకటేశ్వరరావు , ఎంఎస్పి జిల్లా నాయకులు బచ్చలకూరి వెంకటేశ్వరరావు , ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు సునీల్ , రాము , నూకలు నాగేశ్వరరావు , బాకీ శ్రీను , ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# నిధులు భద్రం... లెక్కలు రహస్యం

**వార్త ఎఫెక్ట్**

**-బ్యాంకు పేరు చెబుతారు... ఖాతా నెంబర్ చెప్పరు**

**-వరద బాధితుల కోసం విరాళాలు ... వాడేది వ్యక్తి గత ఆర్భాటాలు**

**-రెండేళ్ళు ఎవరి ఖాతాలో నిధులు జమ అయ్యాయి ?**

**-ఎట్టకేలకు మౌనం వీడిన సేవ్ భద్రాద్రి కమిటీ**

*భద్రాచలం, ప్రభాతవార్త :*

సేవ్ భద్రాద్రి కమిటీ ఆధ్వర్యంలో గోదావరి వరద బాధితుల సహాయార్థం సేకరించిన విరాళాల గోప్యంపై వార్త పత్రిక వరుస కథనాలకు ఎట్టకేలకు బుధవారం సేవ్ భద్రాద్రి కమిటీ సభ్యులు పత్రికాముఖంగా మౌన వ్రతం వీడి నిధుల భద్రతపై ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ ప్రకటన సారాంశం ప్రకారం భద్రాచలం పుణ్యక్షేత్రంలో 2022వ సంవత్సరం గోదావరి వరద తాకిడికి లోనైన బాధితులను ఆదుకోవడానికి సేవ్ భద్రాద్రి సంస్థ స్థాపించడం జరిఇందని, అట్టి సంస్థ ద్వారా వరద బాధితుల సంరక్షణార్థం శాశ్వత ఉపయోగార్థం కమిటీ సభ్యులందరి సమిష్టి నిర్ణయంతో విరాళాలు సేకరించడం జరిగిందని, అట్టి విరాళాలతో అభయాంజనేయ స్వామి దేవస్థాన ప్రాంగణంలో మల్టీపర్పస్ బిల్డింగ్ నిర్మాణం కొరకు శంకుస్థాపన చేశామని అన్నారు. ఇట్టి నిర్మాణం విషయమై అనేక సందేహాలు వ్యక్తమైన క్రమంలో దేవాదాయ శాఖ అధికారులతో ఉత్తర ప్రతియుత్తరాలు నిర్వహించడం జరిగిందని అన్నారు. సేవ్ భద్రాద్రి సేవా సంఘం ఆధ్వర్యంలో సేకరించిన విరాళాలు రూ.35లక్షలు ఏపీజీవీబీ బ్యాంకు ఖాతాలో సేవ్ భద్రాద్రి అకౌంట్ పేరున జమ చేయడం జరిగిందని అన్నారు. అట్టి నిధులకు సంబంధించిన ఏ ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని తెలియజేశారు. ఈ నిధులతో మల్టీపర్పస్ బిల్డింగ్ నిర్మాణ విషయమై మంగళవారం సాయంత్రం సేవ్ భద్రాద్రి కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించామని ఇట్టి సమావేశంలో కమిటీ సభ్యులతో పాటు దాతలు కూడా అనేక సలహాలు, సూచనలు ఇచ్చారని వారి సూచనల మేరకు ముందుకెళ్ళాలని కమిటీ నిర్ణయించినట్లు తెలిపారు. స్థలం, భవన నిర్మాణం అధికారుల అనుమతుల కోసం జాప్యం జరిగిందే తప్ప ఇందులో మరొక రకమైన



అనుమానాలకు అవసరం లేదని కమిటీ స్పష్టం చేసింది. దాతలు ఇచ్చిన ప్రతి రూపాయికి లెక్క ఉందని, కమిటీలో ప్రతి సభ్యుడు సేవా నిరతిని కలిగి ఉన్నారని ప్రకటించారు.

**-నిధులు భద్రం ... లెక్కలు రహస్యం :** బుధవారం సేవ్ భద్రాద్రి కమిటీ సభ్యుల పేరు మీద విడుదల చేసిన పత్రిక ప్రకటనలో అనేక అంశాలు, అనేక అనుమానాలకు తావిస్తుంది. నిధులు భద్రం అంటూనే ... లెక్కలు దాటవేస్తుంది. గతంలో ఈ కమిటీకి అంతా తానై అధ్యక్షుడి హోదాలో రూ.36,90,000లు దాతల నుండి విరాళాలుగా సేకరించామని దుర్గాప్రసాద్ ప్రకటించారు. కానీ నేడు అధ్యక్షుడి కానీ, సెక్రటరి కానీ హోదాలను, పేర్లను ప్రస్తావించకుండా కమిటీ సభ్యుల పేరుపై పత్రిక ప్రకటన విడుదల చేయడం వెనుక ఆంతర్యం ఏమిటని దాతలు ప్రశ్నిస్తున్నారు. సేవ్ భద్రాద్రి నిధులు "ఒక్క" రూపాయి కూడా ఖర్చు చేయలేదు అని చెపుతూనే నాడు రూ.36.9లక్షలు, నేడు రూ.35లక్షలుగా ఎలా మారాయని దాతలు ప్రశ్నిస్తున్నారు. విరాళాలు ఏపీజీవీబీ బ్యాంకులో జమ చేశామంటారా కానీ, బ్యాంకు ఖాతా నెంబర్, ఎప్పుడు నిధులను జమ చేశారు ..? సంబంధిత బ్యాంకు స్టేట్‌మెంట్ ఎక్కడా అని, అసలు దాతలు నుంచి రూ.35లక్షలు మాత్రమే వచ్చాయని ఏ విధంగా సూచిస్తున్నారని దాతలు ప్రశ్నిస్తున్నారు. 2022వ సంవత్సరం వరదల సమయంలో సేకరించిన విరాళాలు ఇప్పటి వరకు ఎవరి ఖాతాలో ఉన్నాయి ..? ఎవరు అవసరార్థం ఉపయోగించుకున్నారు ..? వీటిపై కనీసం బ్యాంకు వడ్డీ ఎందుకు జమ చేయలేదు ..అను అనేక ప్రశ్నలు దాతలలో వెల్లువెత్తుతున్నాయి. సేవ్ భద్రాద్రి సంఘం నిర్వహణలో లోపాలు లేకపోతే విరాళాల లెక్కల వ్యవహారంలో రహస్యమెందుకోనని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా నిధుల లెక్కల వ్యవహారంలో పారదర్శకతతో సంఘం చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని, తక్షణమే బ్యాంకు ఖాతా నెంబర్, స్టేట్‌మెంట్, పత్రిక ముఖంగా బహిర్గతం చేయాలని దాతలు కోరుతున్నారు. వరద బాధితులకు ఆపన్నహస్తం అందించడం కొరకు ఏర్పడిన సంఘం ఉద్దేశ్యం ఎవరో వ్యక్తిగత మేర్భానం కోసం విధి విధానాలు మార్చుకోవడం, పద్దతి కాదని దాతలు సూచిస్తున్నారు.

# అయ్యప్పస్వామి భజనతో మార్మోగిన ఎర్రబంజర గ్రామం

**కల్లూరు, నవంబర్ 20, ప్రభాతవార్త**

మండల పరిధిలోని గోకవరం (ఎర్రబంజర) గ్రామంలో గురుస్వామి గుమ్మడి రామారావు స్వగృహం నందు బుధవారం రాత్రి 18వ





పడిపూజా మహోత్సవ కార్యక్రమానికి పరిసర ప్రాంత గ్రామాల నుంచి, మండలాల నుంచి అయ్యప్పస్వాములు, గురుస్వాములు తరలిరాగా గురుస్వాముల నడుమ పడిపూజా కార్యక్రమం మేళతాళలు, అయ్యప్పసామి నామ స్మరణ, భజనలతో మార్మోగింది. ఈ కార్యక్రమానికి సత్తుపల్లి వాస్తవ్యులు ఉప్పు ప్రవీణ్‌కుమార్ శర్మచే పడిపూజా కార్యక్రమం మహా ఘనంగా నిర్వహించారు. సుమారు 500 మంది అయ్యప్పస్వాములతో ఎర్రబంజర గ్రామం ఎర్ర బంజర గ్రామం అయ్యప్ప నామ స్మరణతో మార్మోగింది. ఈ సందర్భంగా గురుస్వామి గుమ్మడి రామారావు కుటుంబ సభ్యులను ఆశీర్వదించి, వచ్చిన భక్తులకు, గ్రామస్థులకు తీర్థప్రసాదాలు, అల్పాహారం వడ్డించారు.



# ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలి

**మధిరరూరల్, నవంబర్ 20, ప్రభాతవార్త:**

ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్క ద్విచక్రవాహనదారుడు హెల్మెట్ ధరించాలని మధిర టౌన్ ఎస్ఐ ఎన్. సంధ్య సూచించారు. బుధవారం మధిర పట్టణంలో పట్టణ పోలీసుశాఖ ఆధ్వర్యంలో శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో హెల్మెట్‌పై అవగాహన





కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సంధ్య మాట్లాడుతూ వాహనం నడిపే ప్రతి వాహనదారుడు సురక్షితంగా తమ గమ్యానికి చేరేందుకు ఎలాంటి ప్రమాదం జరుగకుండా చూసుకోవాలన్నారు. రోడ్డుపై అడుగుపెడితే చాలు ప్రమాదం ఏరూపంలో ముంచుకొస్తుందో చెప్పలేని పరిస్థితి నెలకొందని, చిన్న నిర్లక్ష్యం సైతం భారీ మూల్యానికి దారితీస్తుందన్నారు. సుఖవంతమైన ప్రయాణానికి వేగంగా గమ్యస్థానానికి చేర్చే వాహనాలు ప్రాణాలను సైతం గాల్లో దీపంల్లా మార్చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే ప్రమాదాల నివారణకు అలాగే ప్రమాదాల నుంచి ప్రాణాలతో బయటపడేందుకు ఏర్పాటుచేసిన సాంకేతిక, రక్షణ వ్యవస్థలను సైతం వాహనచోదకులు తేలిగ్గా తీసుకోవడంతోనే ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని పేర్కొన్నారు. హెల్మెట్ అన్ని సందర్భాల్లో వారి ప్రాణాలను రక్షిస్తాయని చెప్పలేం కానీ ఏ కాస్త అవకాశం దొరికినా వారిని ప్రాణాపాయం నుంచి బయటపడే అవకాశం ఉంటుందన్నారు. అనంతరం విద్యార్థులు మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ ప్రకాష్, కానిస్టేబుళ్ల సైదులు, కృష్ణ, శ్రీచైతన్య స్కూల్ ప్రిన్సిపాల్, సిబ్బంది పాల్గొన్నారు.



## డ్రగ్స్‌తో జీవితాలను ఆగం చేసుకోవద్దు: డీఎస్పీ

**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:**

డ్రగ్స్‌కు అలవాటు పడి విద్యార్థులు, యువత జీవితాలను ఆగం చేసుకోవద్దని ఇల్లెందు డీఎస్పీ చంద్రబాను, సీఐ బత్తుల సత్యనారాయణ అన్నారు. బుధవారం ఇల్లెందు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్స్ విభాగం, పోలీసుల ఆధ్వర్యంలో డ్రగ్స్ నియంత్రణపై పట్టణంలో విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సదస్సులో వారు మాట్లాడుతూ ముఖ్యంగా విద్యార్థులు, యువత గంజాయి, కొకైన్ మత్తు పదార్థాలకు బానిసలై తమ బంగారు భవిష్యత్తుకు ఆదిలోనే కాలం చెల్లించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రగ్స్ సేవించడం వల్ల నేరుగా మెదడుపై ప్రభావం పడుతుందని ఫలితంగా విజ్ఞతను కోల్పోయి దొంగతనాలకు, వ్యసనాలకు బానిసలుగా మారి భవిష్యత్తును అంధకారంలోకి నెటివేయబడుతుందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చాలనే సదుద్దేశ్యంతో అనేక అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. డ్రగ్స్‌ను తీసుకున్నా, విక్రయించినా సమాచారం అందించాలని సమాచారం ఇచ్చిన వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. డ్రగ్స్ నిర్మూలనకు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తమవంతు సహకారాన్ని అందించడంతో పాటు ప్రజలకు, విద్యార్థులకు, యువతకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇంఛార్జీ ప్రిన్సిపల్ లక్ష్మణ్‌రావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అఫీసర్ తోర్తి జాన్, విలియం ప్రసాద్, అధ్యాపకులు రఘు, పోలీస్ సిబ్బంది రవి, నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

## ఇసుక దందాకు పాల్పడితే ప్రతిఘటిస్తాం



**గుండాల, ప్రభాతవార్త:**

గుండాల మండలం సాయనపల్లి పంచాయతీ కిన్నెరసాని వాగులో అక్రమంగా ఇసుక దందాను చేపడితే ప్రతిఘటిస్తామని అఖిలపక్ష నాయకులు కోరం శాంతయ్య, వీసి దొర, ఈసం కృష్ణ, సారయ్య, గొల్లపల్లి రమేశ్ హెచ్చరించారు. ఈ మేరకు బుధవారం అఖిల పక్షం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ అపారమైన ఇసుక ఉన్న కిన్నెరసాని వాగులో కొంత మంది అధికార పార్టీ అండదండలతో అక్రమంగా తరలించేందుకు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. ఇసుకను అక్రమంతా తరలిస్తే ఊరుకోమని ప్రనజలను భయభ్రాంతులను చేసే పనులను మానుకోవాలని అన్నారు. ఇసుకను తరలించేందుకు రహదారిని సైతం ఏర్పాటు చేసుకున్నారని ప్రజలకు ఉపయోగపడే వనరైన ఇసుకను తరలిస్తే సహించేది లేదన్నారు. ఈ విషయాన్ని అధికారులు గుర్తించి వెంటనే ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## వ్యవసాయ కార్మికులకు రూ.12వేల హామీ అమలు చేయాలి



**ములకలపల్లి, నవంబర్ 20 ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలలో భాగంగా వ్యవసాయ కార్మికులకు ఇస్తానన్న రూ.12వేల హామీని తక్షణం అమలు చేయాలని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం ఓ ప్రకటనలో పోతుగంటి లక్ష్మణ్ మాట్లాడుతూ ఎన్నికల హామీల్లో ఏడాదికి వ్యవసాయ కార్మికులకు రూ.12వేలు ఇస్తానని నేటి వరకు అమలు చేయలేదన్నారు. అదే విధంగా రూ.45లక్షల కోట్ల కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లో గాని, రూ.2.91లక్షల కోట్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్‌లో గాని వ్యవసాయానికి కేటాయింపులు లేవని అన్నారు. వ్యవసాయ ఉత్పత్తులకు కూలీల శ్రమనే మూలమైనప్పటికి మన పాలకులు వీరిని నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. అందుకే వ్యవసాయ కూలీల సమస్యల పరిష్కారానికి అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఈనెల 25న ములకలపల్లిలో, డిసెంబర్ 2న కలెక్టరేట్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలలో వ్యవసాయ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని సమస్యల పరిష్కారానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ మండల కార్యదర్శి శాస్త్రబోయిన వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## వైజ్ఞానిక ప్రదర్శనలో మండల విద్యార్థి ప్రతిభ



**ములకలపల్లి, నవంబర్ 20 ప్రభాతవార్త:**

జిల్లా స్థాయిలో నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనలో మండల విద్యార్థి ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపిక కావడం జరిగింది. అన్నపురెడ్డిపల్లిలో గత మూడురోజులుగా జరుగుతున్న జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో మండల పరిధిలోని జగన్నాధపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి ఇనుకుర్తి ప్రవీణ్ సమీకృత వ్యవసాయ ప్రాజెక్టుచేసి ప్రధమ బహుమతి పొందాడు. ఈ నేపథ్యంలో అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ చేతుల మీదుగా బహుమతి అందుకున్నాడు. కాగా రాష్ట్ర స్థాయిలో జరిగే వైజ్ఞాని ప్రదర్శనకు ఎంపికయ్యాడు. మండల విద్యార్థి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల ఎమ్మెల్యేతో పాటు మండల వాసులు అభినందించారు.

## రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలి

**ములకలపల్లి, నవంబర్ 20 ప్రభాతవార్త:**

కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని అఖిల భారత ప్రగతిశీల రైతుసంఘం పిలుపునిచ్చింది. బుధవారం నిరసన కార్యక్రమాల కరపత్రాలను ఆవిష్కరించారు. సంఘ జిల్లా కార్యదర్శి కల్లూరి కిషోర్ మాట్లాడుతూ కేంద్ర పాలకుల కార్పొరేట్ అనుకూల ఆర్థిక విధానాల వల్ల దేశ ప్రజలు, రైతులు, కార్మికులు అనేక కష్టాలను ఎదుర్కొంటూ తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. అన్ని పంటలకు మద్దతు ధర వ్యవసాయ ఖర్చుకు 50శాతం జోడించి అదనంగా అమలు చేయాలని, రుణమాఫీ చట్టం చేయాలని కేంద్రంపై పోరాడుతున్నా, 4 లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని కార్మికులు పోరాడుతున్నా కేంద్రం పట్టించుకోవడం లేదన్నారు. కేంద్ర విధానాలను ప్రతిఘటిస్తూ ఈనెల 26న దేశవ్యాప్తంగానిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర పాలకుల ముందు ఉంచిన డిమాండ్‌లు పట్టించుకోక పోవడం మరోపక్క కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చక పోవడం వలన ప్రభుత్వాల తీరుకు నిరసనగా వ్యవసాయ కార్మిక సంఘాలు, జిల్లా కలెక్టరేట్ వద్ద చేపట్టే ధర్నా కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవం తం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నరికికంటి నాగేశ్వరావు, ఎర్రగొర్ల రామారావు, మడకం ఎర్రయ్య పాల్గొన్నారు.

## ఆదరణ చూసి ఓర్వలేక మాజీ ఎమ్మెల్యే అవాకులు :ఏఎంసీచైర్మన్ ఆనంద్

**సత్తుపల్లి నవంబర్ 20 ప్రభాతవార్త**

రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న సంక్షేమ పథకాలను కార్యక్రమాలు పట్ల ప్రభుత్వ తీరును ప్రజలు మెచ్చుకుంటుంటే ఇది చూసి ఓర్వలేక మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అధికారం శాశ్వతం కాదు అని ఇప్పటికైనా గుర్తించినందుకు ఆయన విజ్ఞతకు ధన్యవాదాలు అని సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు బుధవారం పత్రికలకు తెలిపారు సత్తుపల్లి నియోజకవర్గం లో గతంలో మీరు ఒక రారాజుల, నియం తల ప్రవర్తించినప్పుడు అధికారం శాశ్వతం కాదని తెలియదా.. అనుభవం గుణపాఠం నేర్పి మూసుకున్న కళ్ళను తెరిపించిందా అని ఆయన గుర్తు చేశారు.. ప్రజలు ఎల్లప్పుడూ కాంగ్రెస్ పార్టీ



పక్షాన ఉండబట్టే మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని అధికారంలో తీసుకువచ్చి రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేశారాన్నారు . సత్తుపల్లి నియోజకవర్గంలో మీరు కార్పొరేట్ కంపెనీలతో 150 కోట్ల రూపాయల ఖర్చుపెట్టిన ప్రజల ఆశీస్సులతో డాక్టర్ రాగమయ ని 20000 ఓట్లు మెజార్టీతో గెలిపించుకొని మీకు బుద్ధి చెప్పార ని. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ కూడా మాట ఇస్తే తప్పకుండా అమలు చేస్తుందని ఇది మీకు కూడా తెలుసు ఆయన అన్నారు.. ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రభుత్వం పట్ల పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేక ఇలాంటి దిగజారుడు మాటలు మాట్లాడుతున్న మీకు రాబోయే స్థానిక సంస్థల్లో తగిన గుణపాఠం చెప్తార అని ఆనంద్ బాబు అన్నారు అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రభుత్వం నిధులు కేటాయించకుండా శిలాఫలకాలు కట్టించుకుని శంకుస్థాపనలు చేసిన ఘనత మీది కాదా. తప్పుడు కేసులు నటన మోసం కాంగ్రెస్ పార్టీ విధానం కాదు.. పేదల పక్షాన ప్రజల పక్షాన కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ కూడా అండగా నిలబడుతుంది నీ. భవిష్యత్తులో ఇలాంటి మాట మాట్లాడితే కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ శ్రేణులు క్షమించరణి ఆనంద్ బాబు హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజలా రాణి, పట్టణ కాంగ్రెస్ నాయకులు గాదె చెన్నారావు, ఎండి కమల్ పాషా, గండ్రసారధి రెడ్డి పాల్గొన్నారు..

## సత్తుపల్లిలో ఘనంగా జరిగిన మహా పడిపూజ అయ్యప్ప శరణు భజనలతో దద్దరిల్లిన ఆలయం

**సత్తుపల్లి నవంబర్ 20 ప్రభాత వార్త**

సత్తుపల్లి పట్టణ శివారు జేవియర్ పార్క్ ఎదురుగా ఏం చేసియున్న శ్రీ హర హరాత్మజ అయ్యప్ప స్వామి దేవాలయంలో మున్సిపల్ చైర్మన్ కుసం పూడి మహేష్ (కన్నె స్వామి) ఆధ్వర్యంలో బుధవారం రాత్రి ఆలయంలో కన్నుల పండగగామహా పడిపూజ కార్యక్రమాన్ని అయ్యప్ప శరణు ఘోష భజనలతో అత్యంత ఘనంగా జరిగింది ఈమహా పడిపూజ మహోత్సవానికి కేరళ రాష్ట్రానికి చెందిన శ్రీ బ్రహ్మశ్రీ ఎస్ చంద్రమోళి గురు స్వామి తో పాటు వారి కుమారులు మేలు తంత్రి బ్రహ్మశ్రీ చంద్రమోళి వెంకటేష్ శర్మ గురు స్వాముల చేతుల మీదుగా ఈ మహా పడిపూజ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించడం జరిగింది. ఈ మహా పడిపూజ కార్యక్రమం అయ్యప్ప మాల ధారణ స్వాములు తోపాటు శివ భక్తులు ఆంజనేయ స్వామి భక్తులు భవాని భక్తులు సత్తుపల్లి మండలంతోపాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి వేలాదిగా తరలివచ్చి ఈ మహా పడిపూజ కార్యక్రమానికి హాజరయ్యారు మున్సిపల్ చైర్మన్ కె మహేష్ స్వామి (కన్నెస్వామి) ఆధ్వర్యంలో మధ్యాహ్నంబిక్షతోపాటు రాత్రి దాదాపు మూడువేల మంది స్వాములకు తీర్థ ప్రసాదాలు చేయించడం జరిగింది. మహా పడిపూజకి





ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ప్రముఖులు హాజరయ్యారు పూజకి స్వాములు కి ఎవరికీ కూడా అసౌకర్యాలు కలగకుండా అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు దోసపాటి అమరలింగేశ్వరరావు కమిటీ బాధ్యులు వందనపు సత్యనారాయణ ద్రోణం రాజు మల్లికార్జున శర్మ గురుస్వామి బొంతు శ్రీనివాసరావు స్వామి క్రాంతి శ్రీనివాసరావు రావి నాగేశ్వరావు పోలిశెట్టి శివకుమార్ స్వామి తదితరులు పాల్గొన్న వారిలో ఉన్నారు అయ్యప్ప స్వామి ఆలయంలో మహిళకు ప్రవేశం ఉంది కేరళ గురుస్వామి కేరళ రాష్ట్రంలోని ప్రముఖ ఆలయంగా కొనసాగుతున్న అయ్యప్ప స్వామి దేవాలయంలోకి పురుషులే కాకుండా మహిళలకు కూడా ప్రవేశం ఉందని కేరళ రాష్ట్రానికి చెందిన బ్రహ్మశ్రీ ఎస్ చంద్రబాబు అన్నారు సత్తుపల్లి అయ్యప్ప స్వామి దేవాలయంలో మున్సిపల్ చైర్మన్ కె మహేష్ స్వామి దేవాలయంలో కన్నె స్వామి ఏర్పాటుచేసిన మహా పడిపూజ కార్యక్రమానికి విచ్చేసిన ఆయన బుధవారం రాత్రి విలేకరులతో మాట్లాడుతూ పై విధంగా అన్నారు సత్తుపల్లి ప్రాంతంలో యువకులు పెద్ద ఎత్తున అయ్యప్ప స్వామి మాల లు వేసుకోవటం చాలా సంతోషించదగ్గ విషయాన్ని స్వామి అన్నారు చెడు అలవాటులకు పూర్తిగా దూరంగా ఉండే అవకాశం ఉందని అదేవిధంగా మండల దీక్ష 4 8 రోజులు చేసుకొని 49వ రోజున ఇరుముడి కట్టుకోవాలని ఆయన అన్నారు సత్తుపల్లి లోని అయ్యప్ప స్వామి కేరళలోని అయ్యప్ప స్వామి ఎక్కడైనా ఒక్కడే అయ్యప్ప స్వామిని ఈ సందర్భంగా చంద్రమోళి గురు స్వామి అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కే మహేష్ స్వామి ద్రోణం రాజు మల్లికార్జున శర్మ గురుస్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు దోస పాటి అమరలింగేశ్వర రావు కమిటీ బాధ్యులు వందన పూ సత్యనారాయణ పోలిశెట్టి శివకుమార్ తదితరులు ఉన్నారు

## సబ్ మార్కెట్ యార్డులో పత్తి కొనుగోలు చేయాలంటూ రైతుల ఆందోళన

**- ప్రధాన రహదారిపై రాస్తారోకో**

**- రైతులకు మద్దతుగా నిలిచిన సిపిఐ సిపిఎం నాయకులు**



**జూలూరుపాడు, నవంబర్ 20 - ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని పత్తి ఉప మార్కెట్ యార్డులో బుధవారం వ్యాపారస్తులు కొనుగోలు నిలిపివేయడంతో పత్తి కొనుగోలు చేయాలంటూ రైతులు ఆందోళన చేపట్టారు ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు రైతులకు మద్దతుగా సిపిఐ సిపిఎం నాయకులు నిలిచారు అధికారులు విధించిన నిబంధనలతో పత్తి కొనుగోలు కేంద్రంలో వ్యాపారస్తులు కొనుగోళ్ల నిలిపివేయడం తో రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ తీసుకు వచ్చిన పత్తిని వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ



నినాదాలు చేశారు కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు సిపిఎం మండల కార్యదర్శి యాస నరేష్ మాట్లాడుతూ వ్యాపారస్తులు పత్తి కొనుగోలు నిలిపివేయడం వల్ల రైతుల ఇబ్బందులు పడుతున్నారని వెంటనే కొనుగోలు ప్రారంభించాలని డిమాండ్ చేశారు ముందస్తు సమాచారం లేకపోవడం వల్ల రైతులు పత్తిని అమ్ముకునేందుకు మార్కెట్కు వచ్చారని రైతులు ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వెంటనే కొనుగోలు చేయాలని వారు పేర్కొన్నారు రాస్తారోకో వల్ల రవాణా సౌకర్యానికి అంతరాయం ఏర్పడింది విషయం తెలుసుకున్న కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్ మార్కెట్ యార్డ్ వద్దకు వచ్చి వ్యాపారస్తులతో మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులను ఇబ్బంది పెట్టవద్దని ఏదైనా సమాచారం ఉంటే రైతులకు ముందుగా తెలియజేయాలని రైతులను ఇబ్బంది పెడితే ఊరుకోమని ఆయన పేర్కొన్నారు దీంతో వ్యాపారస్తులు పత్తి కొనుగోలు ప్రారంభించడంతో రైతులు ఆందోళన విరమించారు .

## ఘనంగా 71వ అఖిల భారత సహకార వారోత్సవాలు..

**.టేకులపల్లి, ప్రభాతవార్త:**

మండలంలో పిఏసి ఎస్ బేతంపూడి సంఘం ఆద్వర్యంలో 71వ అఖిల భారత సహకార వారోత్సవాలను ఘనంగా సంఘ ఆవరణలో సంఘ అధ్యక్షులు లక్కినేని సురేందర్ రావు రైతులకు సంఘ అభివృద్ధి గురించి వివరించారు. జిల్లా సహాకార అధికారి సయ్యద్ ఖుర్షిద్ మాట్లాడుతూ.... సమాజ శ్రేయస్సు, సాంఘీక భాద్యత పరోపాకారము, సభ్యుల మధ్య సమానత్వం, నీతి మరియు సంఘాల అభివృద్ధి అనే అంశంపై రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాకార అధికారి శ్రీ సయ్యద్ ఖుర్షిద్, అసిస్టెంట్ రిజిస్టార్ రాజేష్ , సినియర్ ఇన్స్ పెక్టర్ కనకదుర్గా , డిసిసిబి మేనేజర్ విజయ సంఘ అధ్యక్షుల లక్కినేని సురేందర్ రావు, సంఘ డైరెక్టర్లు మరియు సంఘ సిబ్బంది కలిసి సన్మానించారు. సహాకార వారోత్సవాల సందర్బంగా మాంటిసోరి స్కూల్ విధ్యార్థిని విద్యార్థులకు డిష్కనరీ పుస్తకలు, పెన్నులను బహుమతులుగా అందజేశారు .ఈ కార్యక్రమలో అసిస్టెంట్ రిజిస్టార్ శ్రీ రాజేష్, సినియర్ ఇన్స్ పెక్టర్ కనకదుర్గా, డిసిసిబి మేనేజర్ విజయ, సంఘ డైరెక్టర్లు లక్కినేని శ్యామ్ మోహన్, లక్ష్మీ నారాయణ, ఉల్లోజి ఉదయ్ చందర్, బానోత్ ఇస్తారి, సంఘ కార్యదర్శి , ప్రేమాచారి, సహయ కార్యదర్శి వెంకటేశ్వర్లు, సంఘ సిబ్బంది హుస్సేన్, గురుమూర్తి,హీరాలాల్, మోతీలాల్, ప్రతాప్ కుమార్, రైతులు దళ్ సింగ్, కృష్ణ , మల్లయ్య , బాబు, దేవ్ సింగ్, బావ్ సింగ్, భాస్కర్, వెంగళరావు, రవి, బాలు, రమేష్, ప్రసాద్ పాల్గొన్నారు.

## చేప పిల్లలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కోరం

**టేకులపల్లి, ప్రభాత వార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు నియోజకవర్గ పరిధి లోని టేకులపల్లి మండలం రోళ్లపాడు గ్రామ పంచాయితీలోని బేతంపూడి ప్రాజెక్టులో బుధవారం ఎమ్మెల్యే కోరం కనకయ్య చేప పిల్లలు పంపిణి చేసి ప్రాజెక్టులోకి చేప పిల్లలను వదిలారు. ఈ కార్యక్రమనికి జిల్లా ఫిషరీష్ ఏడీఈ, జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్, మాజీ సర్పంచ్ బానోత్ భద్రు, లక్షినారాయణ, రాములు, ఈది గణేష్, బానోత్ రవి, సర్దార్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## యుగంధర్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

**కామేపల్లి, నవంబర్ 20 ప్రభాతవార్త:**

రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్‌ని కామేపల్లి సొసైటీ వైస్ చైర్మన్ గుజ్జర్లపూడి రాంబాబు, మాజీ ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు.

## జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన ముగింపు వేడుకల్లో పాల్గొన్న కొత్వాల

**పాల్వంచ టౌన్, నవంబర్ 20 - ప్రభాతవార్త:**

ఆశ్వారావుపేట నియోజకవర్గంలోని అన్నపురెడ్డిపల్లిలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యా శాఖా ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా జరిగిన జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన బుధవారం ముగిశాయి. చివరిరోజు ముగింపు వేడుకల్లో ఆశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, జిల్లా కలెక్టర్ జితేష్ జు పాటిల్, సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ బి రోహిత్ రాజ్ ల తోపాటు డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని, విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కొత్వాల ను అతిధులు శాలువా, బొకేలతో సన్మానించారు. లీలితి జారేను సన్మానించిన కొత్వా లగత మూడు రోజులుగా జరిగిన జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన విజయవంతం చేసిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ను కొత్వాల శాలువా, బొకేలతో సన్మానించారు. శివాలయంలో పూజల్లో పాల్గొన్న కొత్వా లఈ సందర్భంగా అన్నపురెడ్డిపల్లిలోని శివాలయంలో జరిగిన పూజల్లో కొత్వాల పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా విద్యా శాఖాధికారి లీ వెంకటేశ్వరాచారి, చలపతి రాజ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు పిటేటి నర్సింహారావు, కందుకూరి రాము, నున్నా జగదీష్, దారా చిరంజీవి, పాకలపాటి రోశయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పర్ణశాల దేవాలయానికి బంగారు మంగళసూత్రాలు అందజేత

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో ఉన్న శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయానికి భద్రాచలంకు చెందిన భక్తులు రూ.55వేలు విలువ చేసే బంగారు మంగళసూత్రాలను దేవాలయ అధికారులు, వేదపండితులకు బుధవారం అందజేశారు. భద్రాచలం పట్టణానికి చెందిన పిన్నింటి రాజశేఖర్, కమల దంపతులు సుమారు 4 గ్రాముల రెండు బంగారు మంగళసూత్రాలు అలాగే భద్రాచలం మహిళా భక్తబృందం 4 గ్రాముల మూడు బంగారు సూత్రాలకు మూలమూర్తులకు కళ్యాణ మూర్తులకు ఉపయోగించేలా ఆలయ సిబ్బందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో అర్చకస్వాములు శేషం కిరణ్‌కుమారాచార్యులు, భార్గవాచార్యులు, నర్సింహాచార్యులు, ఆలయ ఇంచార్జ్ అనిల్‌కుమార్, సమక్షంలో బంగారు సూత్రాలను అందించారు.

# ఈజీఎస్ సామాజిక తనిఖీలో సొమ్ము రికవరీ

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా దుమ్ముగూడెం మండలంలో గత సంవత్సరం నిర్వహించిన పనుల్లో సామాజిక తనిఖీ నిర్వహించి కొంత సొమ్మును అధికారులు రికవరీ చేశారు. దుమ్ముగూడెం మండలంలోని 1.4.2023 నుంచి 31.03.2024 వరకు జరిగిన ఈజీఎస్ పనులపై దుమ్ముగూడెం మండలంలోని 37 గ్రామపంచాయతీలలో ఇటీవల సామాజిక తనిఖీ నిర్వహించారు. ఆ తనిఖీ బృందం చేసిన తనిఖీల్లో పరిశీలన చేసిన రిపోర్టును తయారు చేసి దుమ్ముగూడెం మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో జరిగిన సామాజిక తనిఖీ ప్రజా వేదికకు రిపోర్టును అందించారు. అట్టి రిపోర్టును ప్రజా వేదిక ద్వారా అధికారులు చదివి వినిపించారు. సామాజిక తనిఖీలు గుర్తించిన అంశాలపై రూ.2,58,500లు పెనాల్టీ, రూ.1,63,651ల రికవరీని అధికారులు చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఆర్‌డీవో రవి, అసిస్టెంట్ విజిలెన్స్ అధికారి అనూష, అంబుడ్స్ పర్సన్ నాగప్రకాష్, దుమ్ముగూడెం ఎంపీడీవో ఈదయ్య, గతంలో ఎంపీవోగా పనిచేసిన ముత్యాలరావు, ఈజీఎస్ ఏపీవో సుకన్య, సామాజిక తనిఖీ బృందం, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మరణిస్తూ ఇద్దరి జీవితాల్లో వెలుగును నింపిన వృద్ధ మహిళ

*భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :*



పట్టణానికి చెందిన పాత్రికేయుడు రేపాక రామారావు గుప్తా, టిఆర్ఎస్ పార్టీ పట్టణ కో.కన్వీనర్ రేపాక పూర్ణల మాతృమూర్తి రేపాక విశాలక్ష్మి మంగళవారం బ్రెయిన్ డెడ్ అవ్వడంతో మరణించింది. బ్రతికి ఉన్నప్పుడే నేత్ర దానం చేస్తానని తెలపడంతో ఆమె నేత్రాలను వైద్యులు సేకరించారు. వృద్ధురాలు అయినా కూడా తన “కళ్ళను“ దానం చేసి ఇద్దరికి కంటి చూపుని ప్రసాదించడంతో పట్టణ ప్రజలు ఆమె సేవ గుణాన్ని కొనియాడారు.

# సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన ఎమ్మెల్యే డా.తెల్లం

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*

భద్రాచల పట్టణ వివిధ కాలనీల యందు భద్రాచల గ్రామపంచాయతీలోని జనరల్ ఫండ్ నుండి మంజూరైన సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్లు నిర్మాణ పనులను బుధవారం స్థానిక ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.తెల్లం మాట్లాడుతూ ..పట్టణంలోని అన్ని కాలనీ యందు గల సీసీ రోడ్లు కానీ, సైడ్ డ్రైన్లు కానీ, సెంట్రల్ లైటింగ్, వ్యవస్థ ను డెవలప్ చేస్తానని అన్నారు. ఎమ్మెల్యే వెంట మాజీ గ్రంథాలయసంస్థ చైర్మన్ బోగాల శ్రీనివాసరెడ్డి,భీమవరపు వెంకటరెడ్డి, పంచాయతీ కార్యనిర్వహణాధికారి శ్రీనివాస్‌రావు, పంచాయతీరాజ్ ఏఈ శ్రీరామ్, రత్నం రమాకాంత్, నర్రా రాము, నవాబ్, రసమళ్ళరాము,శేషం భాస్కర్, వసంతల రాజేశ్వరి, కట్ట కళ్యాణి, తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ పునః నిర్మాణానికి రూ. లక్ష వితరణ

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*



ప్రముఖ పర్యావరణ ప్రేమికుడు, రాష్ట్ర ప్రభుత్వ అవార్డు గ్రహీత గోళ్ళభూపతిరావు, మంజులరాణి దంపతుల కుమారుడు గోళ్ళ వరుణ్ కుమార్, సౌమ్య దంపతులు (అమెరికా )వారి పెళ్లిరోజు సందర్భముగా పట్టణంలోని శ్రీవెంకటేశ్వర స్వామి కాలనీలో పునఃనిర్మాణం పనులకు రూ.లక్ష విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు గోళ్ళ భూపతిరావు దంపతులను శాలువాలతో సన్మానించారు. అర్చక స్వామి వారు కుటుంబ సభ్యులకు ఆయురారోగ్య అష్టైశ్వర్యాలు ప్రసాధించాలని వేదాశీర్వచనం అందజేశారు.

# మృతుని కుటుంబానికి మాజీ ఎంపీ పరామర్శ

*ఇనుగుర్తి నవంబర్ 20 ప్రభాతవార్త*

మండల కేంద్రానికి చెందిన ఒరుగంటి సూరయ్య ఇటీవల గుండెపోటుతో మృతిచెందగా విషయం తెలుసుకున్న మాజీ పార్లమెంట్ సభ్యురాలు బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత బుధవారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి వారి చిత్రపటానికి పూల మాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందని ధైర్యం చెప్పి కుటుంబ సభ్యులను ఓదార్చారు వారి వెంట మహబూబ్ పాషా,భారాస నాయకులు దికొండ వెంకన్న,బొబ్బిలి మహేందర్ రెడ్డి, జాటోత్ హరిచంద్, మామిడి శోభన్,గండు నాగన్న,మంగ్య నాయక్,మలిశెట్టి రవి,గుండ్రపల్లి దేవేందర్,వేముల శ్రీనివాస్,రాజన్న,మనోజ్,కృష్ణ, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మృతిచెందిన తోటి డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సహాయం

*ఇనుగుర్తి నవంబర్ 20 ప్రభాతవార్త*

మండల కేంద్రానికి చెందిన తోటి డ్రైవర్ ఒరుగంటి సూరయ్య గుండెపోటుతో మరణించడంతో లక్ష్మీనరసింహ కార్ యూనియన్ సభ్యులు ఆ కుటుంబాన్ని పరామర్శించి వారి చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించి కుటుంబానికి అండగా ఉంటామని 15000 రూపాయలు ఆర్థిక సహాయం మృతుని భార్య భారతమ్మకు బుధవారం అందజేశారు యూనియన్ ఉపాధ్యక్షుడు శోభన్,కోశాధికారి మహమ్మద్ రహీం, యూనియన్ సభ్యులు బండి సంతు,చంద్ర శీను,గంజి రమేష్ రెడ్డి,హరిచంద్,గడ్డం శ్రీకాంత్,కొనకటి నాగరాజు,పవన్, చింటూ,కార్తీక్, నబి, రాము,అశోక్,ప్రవీణ్,మంచాల అశోక్, రంజిత్,హరికృష్ణ,రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రుని కలిసిన బిజెపి నాయకులు

*భూపాలపల్లి (గణపురం) నవంబర్ 20 ప్రభాతవార్త*

భూపాలపల్లి జిల్లాకు వివిధ కార్యక్రమాల నిమిత్తం విచ్చేసిన కేంద్ర వినియోగదారుల వ్యవహారాల, ఆహారం ప్రజా పంపిణీ మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి నిము బెన్ జయంతి బాయ్ బ్నాబానీయా ను గణపురం మండల బిజెపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సన్మానం చేశారు. కాకతీయుల చారిత్రాత్మక కట్టడం గణపేశ్వరాలయం కోటగుళ్ల చిత్రపటాన్ని ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఏడునుతుల నిషిదర్ రెడ్డి,బీజేవైఎం కళాశాల విభాగం రాష్ట్ర కన్వీనర్ మంద మహేష్, బిజెపి దళిత మూర్ఛ రాష్ట్ర కన్వీనర్ దుప్పటి భద్రయ్య , బీజేవైఎం మండల నాయకులు తదితరులున్నారు.

# సారవంతమైన నేలను తయారు చేసుకోవాలి

*నెల్లికుదురు(దంతాలపల్లి),నవంబర్ 20, ప్రభాతవార్త*



రైతులు వరిపంటను కోసిన తరువాత వరికొయ్యలు కాల్చడం ద్వార సారవంతమైన నేల నిస్సారం అవుతున్నందున రైతుల వరికొయ్యలను కాల్చకుండా చూసుకోవాలని మండలంలోని రేపోణి గ్రామంలో రైతులకు ఎంఏఓ వాహిణి అవగాహాణ కల్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ... రైతులు వరికొయ్యలు ఎరువుగా మారడానికి భూమిలో 1భస్తా సూఫర్ వేయడం వలన మురిగిపోయి సారవంతమైన ఎరువుగా తయారౌతుందని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ దీక్షిత్‌కుమార్, రైతులు సాదులింగారెడ్డి,మెంచు యాకన్న,ఏళ్ళ వెంకన్న,దామోదర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నర్సిరీలోనే ఎండిపోతున్న మొక్కలు

## మొక్కల సంరక్షణపై నిర్లక్ష్యం

*చిన్నగూడూరు,నవంబర్20,ప్రభాతవార్త*



రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మొక్కల సంరక్షణకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి పర్యావరణాన్ని సంరక్షించాలని చూస్తుంటే గ్రామాల్లోని అధికారుల తీరు మాత్రం అందుకు భిన్నంగా ఉంది. మండలంలోని మంగోలిగూడెం గ్రామపంచాయతీ నర్సరీలో మొక్కలకు నీరుపోయకపోవడంతో నర్సరీల్లోనే ఎండిపోయాయి. సదరు అధికారి పర్యవేక్షణ లేకపోవడంతోనే మొక్కలు ఎండిపోయాయని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబందిత అధికారులు నర్సరీల్లోని మొక్కలపై దృష్టి పెట్టి మొక్కల సంరక్షణకు కృషిచేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

*చిన్నగూడూరు,నవంబర్20,ప్రభాతవార్త*



రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు బుధవారం పంపిణీ చేసినట్లు కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు మారబోయిన వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విప్, డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే జాటోతు రామచంద్రునాయక్ చోరవతో మంజూరైన చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతి కాంగ్రెస్ పార్టీ ధ్యేయం అన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సుదగాని నగేష్, బత్తెం రమేష్, నిరంజన్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకు అధికారులు అప్రమత్తంగా ఉండాలి

*ప్రభాతవార్త,నర్సింహులపేట,*

రాయపర్తిలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో జరిగిన చోరీ నేపథ్యంలో మండల బ్యాంకు అధికారులు తప్పనిసరిగా అప్రమత్తంగా ఉండాలని నర్సింహులపేట ఎస్సై సురేష్ సూచించారు.బుధవారం మండల కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకును ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీ కెమెరాల పనితీరు,రికార్డులు, స్ట్రాంగ్ రూము,పరిసరాల భద్రత తీరుపై పలు సూచనలు,సలహాలు చేశారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ విజయరాజు,సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ప్రజల విజ్ఞప్తులను తక్షణమే పరిష్కరించాలి

**- అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే కూనంనేని**
**- చెరువు సమస్యకు పరిష్కారం చూపెడతా**
**- బైపాస్‌రోడ్డు పూర్తైతే ఎర్రగుంటకు మహర్దశ**
**- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**



*పాల్వంచ టౌన్, నవంబర్ 20 - ప్రభాతవార్త:* ప్రజల విజ్ఞప్తులను తక్షణమే పరిష్కరించాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అధికారులను ఆదేశించారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని ఎర్రగుంటను ఎమ్మెల్యే కూనంనేని వివిధ శాఖల అధికారులతో కలిసి సందర్శించారు. స్థానిక ప్రజలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ప్రజలకు కావాల్సిన మౌలిక వసతుల త్రాగు నీరు, అంతర్గత రోడ్లు, డ్రైనేజీ ల నిర్మాణానికి తక్షణమే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. త్వరితగతిన ఆవిష్క ృత సమస్యలను పరిష్కరిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఎర్రకుంట చెరువు సమస్యకు త్వరలోనే పరిస్కారం చూపెడతానీ, అధికారులు సమగ్ర సమాచారం అందించాలని ఆదేశించారు. బైపాస్ రోడ్డు పూర్తయితే ఎర్రగుంటకి మహర్దశ పడుతుందిని, త్వరలోనే పనులు పూర్తి అవుతాయిని తెలిపారు. వరంగల్, ఖమ్మం, హైదరాబాద్ తరహాలో కొత్తగూడెం, పాల్వంచ పట్టణాలను మహానగరాలుగా తీర్చిదిద్దేదుకు, ఆదర్శవంతమైన నియోజకవర్గంగా కొత్తగూడెం నియోజకవర్గాన్ని నిలిపేందుకు కృషి జరుగుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతిగడపకు చేర్చడమే లక్ష్యంగా నిరంతరం శ్రమిస్తున్నామన్నారు. సుదీర్ఘకాలంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిస్కారం చూపేందుకు అడుగులు వేస్తున్నామని, నియోజకవర్గ పరిధిలోని గ్రామాలు, బస్తీల్లో పక్కా రహదారులు, డ్రైనేజి నిర్మాణాలపై ప్రత్యేక ద్రుష్టి సారించినట్లు తెలిపారు. వివిధ పథకాలు, గ్రాంట్ల ద్వారా ఇప్పటికే అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, మరికొన్ని పనులకు సంబంధించి నిధుల మంజూరికోసం ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వివేక్, మున్సిపల్ కమిషనర్ కె సుజాత, మున్సిపల్ డీఈ, ఏఈ వెంకటేశ్వరావు, నాగేశ్వరరావు, ఇరిగేషన్ ఈఈ రాణి, సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు ఉప్పుశెట్టి రాహుల్, గుండాల నాగరాజు, నాయకులు వై వెంకట్రామయ్య, మన్నెం వెంకన్న, బొమ్మెన సత్యనారయణ, ఆదినారాయణ, ౖ లాల్ పాషా, ప్రసాద్, శంకర్, కుమార్ స్థానిక ప్రజలు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.